



19 వ వసంతంలోకి ...

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం
విజయనగరం

ఆదివారం 08-02-2026 పేజీలు : 23


# తవ్వేకొద్దీ... అవినీతి గని

2వ పేజీలో






# బైక్ రేసింగ్ అదిరింది!

2వ పేజీలో

## ప్రజా సేవే లక్ష్యంగా కుటుంబ స్ఫూర్తితో పనిచేయాలి

- రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ కృష్ణతేజ పిలుపు
- విశాఖపట్టణం, అల్లూరి, పోలవరం జిల్లాల అధికారులతో వీఎంఆర్డీఏలో సమీక్ష
- ఉత్తమ పనితీరు కనబరిచిన అధికారులకు, పంచాయతీ కార్యదర్శులకు ప్రశంసా పత్రాలు




6వ పేజీలో

## తూర్పు జోన్ అభివృద్ధికి ప్రత్యేక కార్యచరణ

- జోనల్ సమీక్షలో జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్



3వ పేజీలో

## "శిఖర్ సే సాగర్ తక్" కార్యక్రమం స్ఫూర్తిదాయకం

☆ కార్యక్రమాల్లో స్వచ్ఛత రన్ లు, స్వచ్ఛత వాక్ లను ప్రారంభించిన విశాఖ జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్



3 లో

అభ్యంతరం లేని ఆక్రమణల క్రమబద్ధీకరణ పై

## పూర్తి దృష్టి సారించాలి

■ జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్

విశాఖపట్టణం, ఫిబ్రవరి 07, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెగ్యులరైజేషన్ (క్రమబద్ధీకరణ) ప్రక్రియ లో భాగంగా జిల్లాలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి,త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ ఆదేశించారు.

(తరువాయి 6వ పేజీలో)



# తవ్వేకొద్దీ అవినీతి గని....!

➪ రిటైర్డ్ ప్రభుత్వ అధికారి శ్రీనివాసరావు అక్రమాస్తులపై కొనసాగుతున్న దర్యాప్తు ➪ బ్యాంక్ లకర్లో 60లక్షల పైగా భారీగా బంగారు ఆభరణాలు ➪ రెండు రోజు తనిఖీల్లో భారీ ఎత్తు బయటపడుతున్న అక్రమాస్తులు ➪ అక్రమ ఆస్తుల కేసులో నిందితుడు ను కోర్టులో హాజరు పరిచిన ఏసీబీ ➪ ముద్దాయి 14 రోజుల రిమాండ్ విధించిన ఏసీబీ స్పెషల్ కోర్టు

(క్రైం బ్యూరో : మేజర్ న్యూస్)

ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టినట్లు సమాచారం మేరకు పంచాయతీరాజ్ శాఖ, రిటైర్డ్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ కల్లేపల్లి శ్రీనివాస రావు పై కేసు నమోదు చేసివిశాఖ ఏసీబీ అధికారులు నిర్వహించిన సోదాలలో భారీ ఎత్తున అక్రమాస్తులు బయటపడ్డాయి. విలువైన భవనాలతో పాటు స్థలాలు వాహనాలు అలాగే బంగారు వెండి నగలు కూడా అధికారులు గుర్తించడం జరిగింది. దీనికి తోడు బ్యాంక్ లాకర్లను గుర్తించిన అధికారులు మధ్యవర్తుల అలాగే బ్యాంక్ మేనేజర్ సమక్షంలో లాకర్ ఓపెన్ చేసి అందులో ఉన్న విలువైన బంగారు నగలను గుర్తించారు. లాకర్లో మూడు వడ్డాణాలు, పొడవైన హారాలు అలాగే నెక్లెస్ ల తో సహా మొత్తం 28 బంగారు ఆభరణాలు గుర్తించారు. బంగారు ఆభరణాల స్థూల బరువు 1,737.2 గ్రాములు, నికర బరువు 1,598.342 గ్రాములు. వివిధ సంవత్సరాలలో కొనుగోలు చేసినట్లు తెలిపిన ఈ బంగారు ఆభరణాల విలువను బంగారు అప్రైజర్, బ్యాంక్ మేనేజర్ కలిసి రూ.60,00,013 లుగా నిర్ణయించారు. దర్యాప్తు కొనసాగింపులో భాగంగా పై పేర్కొన్న 28 బంగారు ఆభరణాలను దర్యాప్తు అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈనెల 5 అలాగే 6 తేదీలలో విశాఖపట్నం, సాలూరు, హైదరాబాద్ కలిపి మొత్తం ఐదు ప్రాంతాల్లో, నిందిత అధికారి నివాసం సహా ఏకకాలంలో సోదాలు నిర్వహించిన సంగతి తెలిసిందే. నిందిత అధికారికల్లేపల్లి శ్రీనివాస రావు ను అరెస్టు చేసి 14 రోజుల రిమాండుకు పంపించారు.

### రూ. 30 కోట్లకు పైగా అక్రమాస్తులు..?

విశాఖపట్నంలో భారీ అవినీతికి పాల్పడిన పంచాయతీరాజ్ శాఖ విశ్రాంత సూపరింటెండింగ్ ఇంజనీర్ కల్లేపల్లి శ్రీనివాసరావు నివాసాలపై ఏసీబీ అధికారులు నిర్వహించిన దాడులలో సుమారు 30 కోట్లకు పైగా అక్రమాస్తులు ఉన్నట్లు గుర్తించినట్లు గెలుస్తుంది. 2025 డిసెంబర్ 31న రిటైర్ అయిన శ్రీనివాసరావు, విశాఖ, హైదరాబాద్, సాలూరులలోని నివాసాలపై జరిపిన ఏసీబీ దాడుల్లో రూ.30 కోట్లకు పైగా అక్రమాస్తులు, రూ.61 లక్షల నగదు, 2.5 కేజీల బంగారం, భారీ భూములు బయటపడ్డాయి. విశాఖపట్నం, సాలూరు, హైదరాబాద్‌లలోని 5 ప్రదేశాల్లో ఏసీబీ ఏకకాలంలో సోదాలు నిర్వహించింది. మొదటి రోజు నిర్వహించిన స్వాదాలలో రూ.61.87 లక్షల నగదు, 2.5 కేజీల బంగారం, 20.3 కేజీల వెండి, 18.57 ఎకరాల వ్యవసాయ భూమి, 2 ఫ్లాట్లు, 3 ప్లాట్లు అలాగే వాహనాలను గుర్తించారు. 1990లో అసిస్టెంట్ ఇంజనీర్‌గా చేరిన శ్రీనివాసరావు, 2025 డిసెంబర్ 31న రిటైర్ అయ్యారు. రెండో రోజు నిర్వహించిన సోదాలలో బ్యాంక్ లాకర్ లో ఉన్న విలువైన బంగారు ఆభరణాలను గుర్తించి స్వాధీనం చేసుకోవడం జరిగింది.

### అవినీతి అధికారుల పై సమాచారం ఇవ్వండి..

రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాలలో ఏదైనా అవినీతి జరుగుతున్నట్లయితే, సదరు సమాచారాన్ని ఎవరైనా సంబంధిత జిల్లా ఎ.సి.బి. అధికారులకు కాని లేదా ఎ.సి.బి. టోల్ ఫ్రీ నెంబరు 1064 లేదా ఎ.సి.బి. మొబైల్ నెం.9440440057 కు కాని లేదా ఎ.సి.బి. ఈ-మెయిల్ ఐ.డి. :complaints-acb@ap.gov.in. కు సమాచారం తెలియజేయాలని ఏసీబీ అధికారులు కోరుతున్నారు. ఫిర్యాదులు వచ్చిన తక్షణమే స్పందించి సదరు అధికారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు.

# బైక్ రేసింగ్ అదిరింది..

- జాతీయస్థాయి ఛాంపియన్‌షిప్‌తో స్టేడియం హోరెత్తింది
- 70 మంది రైడర్ల సాహస విన్యాసాలు
- ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో వేగపు మోత
- క్రీడాభిమానుల్లో ఉత్కంఠ
- భద్రతకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు
- సీపీ శంఖబ్రత బాగ్చీ పర్యవేక్షణ
- జబర్దస్ రాంప్రసాద్‌తో సెలబ్రెటీ సందడి..!





(వన్ టౌన్ : మేజర్ న్యూస్)

వేగం,సాహసం, ఉత్కంఠకు వేదికగా విశాఖ నగరం మరో ప్రతిష్ఠాత్మక క్రీడా ఈవెంట్‌కు జాతీయస్థాయి మోటార్‌బైక్ ఛాంపియన్‌షిప్ పోటీలు శనివారం సాయంత్రం నగరంలోని ఇందిరా ప్రియదర్శిని మున్సిపల్ స్టేడియంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. దేశవ్యాప్తంగా పేరొందిన రైడర్ల పాల్గొనడంతో ఈ పోటీలు నగర క్రీడాభిమానుల్లో భారీ ఉత్సాహాన్ని రేపింది. పోటీల్లో పాల్గొనేందుకు దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి ఇప్పటికే 70 మంది రైడర్లు విశాఖ చేరుకున్నారు. శుక్రవారం రాత్రి స్టేడియంలో నిర్వహించిన రైడర్లు ప్రదర్శించిన వేగవంతమైన రైడింగ్, సాహస విన్యాసాలు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి. ప్రతి మలుపు, ప్రతి జంప్ ఉత్కంఠను పంచుతూ స్టేడియాన్ని రేసింగ్ ఉత్సవంగా మార్చింది. ఈ పోటీలు యువతలో మోటార్ స్పోర్ట్స్‌పై ఆసక్తిని మరింత పెంచనున్నాయని క్రీడా వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. ఆధునిక సదుపాయాలతో సిద్ధం చేసిన ట్రాక్‌పై రైడర్లు తమ ప్రతిభను పరీక్షించుకోనున్నారు. భద్రతకు అత్యున్నత ప్రాధాన్యత ఇస్తూ నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. పోటీల నేపథ్యంలో నగర పోలీస్ కమిషనర్ డా. శంఖబ్రత బాగ్చీ, స్టేడియాన్ని సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. పోటీలు ప్రశాంతంగా, సురక్షితంగా జరిగేలా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. స్టేడియం పరిసరాల్లో ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక ప్రణాళికలు అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. పోటీలకు ప్రత్యేక ఆకర్షణగా జబర్దస్ ఫేం రాంప్రసాద్ హాజరై స్టేడియంలో సందడి చేశారు. ఆయన ఉనికి ప్రేక్షకుల్లో మరింత ఉత్సాహాన్ని నింపింది. ఈ జాతీయస్థాయి ఛాంపియన్‌షిప్ పోటీలు షాప్ డైరెక్టర్ రాజా ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్నాయి. క్రీడాభిమానులకు అరుదైన అనుభూతిని అందించేందుకు నిర్వాహకులు విశేషంగా కృషి చేశారు. వేగం, నైపుణ్యం, సాహసం కలసి కనిపించే ఈ మోటార్‌బైక్ ఛాంపియన్‌షిప్ పోటీలు విశాఖ క్రీడా చరిత్రలో మరో మైలురాయిగా నిలవనున్నాయని క్రీడాభిమానులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## గోస్తనీ విద్యాపీట్ లో విద్యార్థులకు పోలీసులు అవగాహన సదస్సు



**పద్మనాభం,ఫిబ్రవరి 07, మేజర్‌న్యూస్:** పద్మనాభం మండలం లో గోస్తనీ స్కూలు నందు విద్యార్థులకు పోలీసు వారు మారకద్రవ్యాలపై అవగాహన సదస్సును నిర్వహించారు. విశాఖ నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి ఆదేశాల మేరకు పద్మనాభం సీఐ సిహెచ్ శ్రీధర్ సూచనమేరకు ఎస్సై సూర్యనారాయణ, క్రైమ్ ఎస్ ఐ వెంకట్రావు పద్మనాభం గోస్థనీ విద్యాపీట్ హై స్కూల్ లో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో విద్యార్థులకు సిగరెట్లు, డ్రగ్స్ ఇతర చెడు వ్యసనాలు కు దూరంగా ఉండాలని, తల్లిదండ్రులు ఉపాధ్యాయులు తెలియజేసిన సన్మార్గంలో నడుచుకుంటూ కుటుంబానికి, పాఠశాలకు, గ్రామానికి, దేశానికి మంచి పేరు తీసుకుని రావాలని అన్నారు. బయట వ్యక్తులు స్కూల్ వద్దకు వచ్చి విద్యార్థులకు చెడు వ్యసనాలు నేర్పిన, మైనర్ బాలబాలికలకు తప్పుతో పట్టించినట్లు అనిపించిన తమకు తెలియజేయాలని లేదంటే 112 కు కాల్ చేయాలని ఎస్ఐ సూర్యనారాయణ తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బందితోపాటు గోస్తని ఉపాధ్యాయలు, బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బెల్ట్ దుకాణాలపై పి.ఎం. పాలెం పోలీసుల దాడులు





**మధురవాడ, ఫిబ్రవరి 07, మేజర్‌న్యూస్:** విశాఖపట్నం నగరంలోని పి.ఎం. పాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసులు నిర్వహించిన కార్డన్ అండ్ సెర్చ్ కార్యక్రమంలో రెండు అక్రమ బెల్ట్ దుకాణాలు పట్టుబడ్డాయి. సేవా నగర్, సాయిరామ్ కాలనీ ప్రాంతాల్లో పి.ఎం. పాలెం పోలీస్ సిబ్బంది శుక్రవారం తనిఖీలు నిర్వహించారు. అనుమతి లేకుండా మద్యం విక్రయిస్తున్న రెండు బెల్ట్ దుకానాలను గుర్తించారు. అక్రమ మద్యం దుకాణాలు నిర్వహిస్తున్న వారిని అదుపులోకి తీసుకున్నారు. ఈ తనిఖీలలో సరైన రికార్డులు లేకుండా ఉన్న నాలుగు వాహనాలను (4) పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అక్రమంగా మద్యం నిల్వ చేసి విక్రయిస్తున్నట్టు నిర్ధారణ కావడంతో సంబంధిత వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారణ నిమిత్తం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కేసు నమోదు చేసి చట్టప్రకారం చర్యలు తీసుకుంటున్నట్లు సీఐ బాలకృష్ణ వెల్లడించారు.

## అంచెలంచెలుగా లైన్స్ క్యాన్సర్ హాస్పిటల్ అభివృద్ధి



**విశాఖఎడ్యుకేషన్, ఫిబ్రవరి 7, మేజర్‌న్యూస్:** అంచెలంచెలుగా విశాఖ లైన్స్ క్యాన్సర్ హాస్పిటల్ అభివృద్ధికి మెడికల్ డైరెక్టర్ డాక్టర్ మోహన్ పాత్రో కృషి అభినందనీయమని ఏయూ పూర్వ రిజిస్ట్రార్, లయన్స్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ మేనేజింగ్ ట్రస్టీ డాక్టర్ వెలగపూడి ఉమామహేశ్వరరావు అన్నారు. కాన్సర్ బాధితులకు అందించే సేవలతోపాటుగా వివిధ వైద్య విభాగాల విస్తరణ ద్వారా లయన్స్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ దినదినా భివృద్ధి దశాబ్దాలు పూర్తి అయిందన్నారు. లయన్స్ హాస్పిటల్ కి హిందూ స్థానా షిప్ట్ యార్డ్ సిఎస్ఆర్ ఫండ్స్ నుంచి రూ. 9.60 లక్షలు హాస్పిటల్ వైద్య పరికరాలు సమకూర్చడం కోసం అందించారన్నారు. ఈ బారీ విరాళం అందించిన సందర్భంగా కమోడూర్ కార్పొరేట్ ప్లానింగ్ డైరెక్టర్ రాకేష్ ప్రసాద్ మాట్లాడుతూ గతంలో ముంబైలో టాటా మెమోరియల్ క్యాన్సర్ హాస్పటల్ కి క్యాన్సర్ బాధితులను చూసిన సంఘటన ఆయన గుర్తుతెచ్చుకుని లైయన్హాస్పిటల్ కి విరాళం అందించామన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ లయన్స్ జిల్లా గవర్నర్ దుర్గాప్రసాద్, డి శ్రీనివాస్, వి.ప్రశాంత్, డాక్టర్ చంద్రశేఖర్ రెడ్డి, డాక్టర్ కళ్యాణ ప్రసాద్, లయన్స్ సభ్యులు చంద్రశేఖర్ మోహనవర్మ, కొనతాల సత్యనారాయణ, శ్రీరామమూర్తి శేషగిరిరావు, విశ్రాంత న్యాయమూర్తి సలాది నరసింహారావు, యన్.ఎస్.ఆర్.కె. ప్రసాద్ హాస్పిటల్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు పతకాలు వేసిన
## అంతర్జాతీయ రిఫరి సూర్యనారాయణ



**విశాఖఎడ్యుకేషన్, ఫిబ్రవరి 7, మేజర్‌న్యూస్:** జూనియర్ సీనియర్ జాతీయ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్ షిప్ మహిళల 53 కిలోల విభాగంలో పతకాలు సాదించిన క్రీడాకారులకు అంతర్జాతీయ రిఫరీ కంచరాన సూర్యనారాయణ। పతకాలు, ప్రశంసా పత్రాలు అందించారు. ఉత్తరప్రదేశ్ లో మోడినగర్ లో ఈ జూనియర్ సీనియర్ జాతీయ వెయిట్ లిఫ్టింగ్ చాంపియన్ షిప్ పోటీలు జరుగుతున్నాయి. జాతీయ వెయిట్ లిఫ్టింగ్ పోటీల్లో 56 కిలోల విభాగంలో ఎ. పృద్ధీ సిల్వర్ మెడల్ సాదించాడు. ఎపి నుంచి పాల్గొన్న పృద్ధీ ని విశాఖ వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్, ఎపివెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ ప్రతినిధులు అభినందించారు.

## పెద్దపులి ని చాకచక్యంతో
## పట్టుకున్న అటవీ శాఖ అధికారులు

### – విశాఖ యానిమల్ రెస్క్యూ సెంటర్ కి తరలింపు



**ఆరిలోవ, ఫిబ్రవరి 7, మేజర్‌న్యూస్:** గత కొన్ని రోజులుగా తూర్పుగోదావరి జిల్లా రాయవరం మండలం కూర్మాపురం పరిసర ప్రాంతాల ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి హల్చల్ చేసిన పెద్దపులిని ఎట్టకేలకు రాష్ట్ర అటవీశాఖ అధికారులు శుక్రవారం ఆ పులికి మత్తుమందు సాయంతో బంధించడంతో తూర్పుగోదావరి జిల్లా ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. బంధించిన పెద్దపులిని ప్రత్యేక బోనులో కట్టుదిట్టమైన భద్రతల నడుమ విశాఖ జూ పార్క్ సమీపంలో ఉన్న అనిమల్ రిస్క్యూ సెంటర్కు శనివారం ఉదయం తరలించారు. జూ క్యూరేటర్ మంగమ్మ, వెటర్నరీ డాక్టర్ భానుప్రసాద్, అటవీశాఖ అధికారులు, పోలీసుల సమక్షంలో పెద్దపులి విశాఖ జూ పార్కు చేరుకుంది. ఫారెస్ట్ చీఫ్ సెక్రటరీ దివాన్ మహాయొద్దేన్ మాట్లాడుతూ.. పెద్దపులిని అదుపులోకి తీసుకురావడానికి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాలు మేరకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తూర్పుగోదావరి జిల్లాలో రాయవరం సమీప ప్రాంతాల ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా చేసిన పెద్దపులిని ప్రత్యేక బృందం పట్టుకున్నారన్నారు. ఈ పెద్దపులి వయస్సు సుమారుగా మూడు నుండి మూడున్నర సంవత్సరాలు ఉంటుందని, ప్రస్తుతం పెద్దపులి ఆరోగ్యం నిలకడగానే ఉందన్నారు. నిపుణులైన వైద్యలు పులి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి 24 గంటలు అబ్జర్వేషన్ లో ఉంచాల్సి ఉంటుంది అన్నారు. అనంతరం అధికారుల ప్రత్యేక కమిటీ ఆదేశాలు మేరకు పెద్దపులిని ఎక్కడ ఉంచాలనేది నిర్ధారిస్తామని తెలిపారు. ఆరోగ్య పరిస్థితిని మెరుగు పరిచేందుకుగాను విశాఖ జూ పార్క్ సమీపంలోని పిఆర్సికి తరలించినట్లు తెలిపారు.

# "శిఖర్ సే సాగర్ తక్" కార్యక్రమం స్ఫూర్తిదాయకం



**విశాఖపట్టణం, ఫిబ్రవరి 07, మేజర్‌న్యూస్:** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ, సులభ్ ఇంటర్నేషనల్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ సంయుక్తంగా రెండు రోజులు కార్యక్రమాలలో భాగంగా మొదటి రోజు నిర్వహిస్తున్న 'శిఖర్ సే సాగర్ తక్' స్వచ్ఛత, అవగాహన కార్యక్రమాలు స్ఫూర్తిదాయకమని విశాఖ జిల్లా కలెక్టర్ ఎంఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో ఆయన సులభ్ ఇంటర్నేషనల్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ప్రెసిడెంట్ కుమార్ దిలీప్, కేంద్ర ప్రభుత్వ మాజీ కార్యదర్శి, ఐఏఎస్ అధికారి పంకజ్ జైన్, ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆర్.పి సింగ్ లతో కలిసి 5, 10 కిలోమీటర్ల స్వచ్ఛత రన్ ను, 3 కిలోమీటర్ల స్వచ్ఛత వాక్ లను బీచ్ రోడ్ లో జోడుగుల్ల పాలెం వద్ద, కైలాసగిరి రోప్ వే వద్ద జెండా ఊపి కలెక్టర్ శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమాలలో భాగంగా ఆర్కే బీచ్ లో నిర్వహించిన ఇసుకతో శిల్పాల (సైకత శిల్పాల) తయారీ, పెయింటింగ్ కాంపిటీషన్ లకు తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు హాజరై వాటిని తిలకించి కాంపిటీషన్లో పాల్గొన్న వారిని అభినందించారు. అనంతరం ఆర్కే బీచ్ లో "శిఖర్ సే సాగర్ తక్" స్వచ్ఛత, అవగాహన కార్యక్రమంలో జీవీఎంసీ అదనపు కమిషనర్లు పి.నల్లనయ్య,డివి రమణమూర్తి, సులభ్ ఇంటర్నేషనల్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ప్రెసిడెంట్ కుమార్ దిలీప్, కేంద్ర ప్రభుత్వ మాజీ కార్యదర్ ఐఏఎస్ అధికారి పంకజ్ జైన్,ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆర్.పి సింగ్, అడిషనల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ కల్నల్ సంజయ్ మహారాజ్ లతో కలిసి ప్రజలందరితో స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం అదనపు కమిషనర్లు మాట్లాడుతూ సులభ్ ఇంటర్నేషనల్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ జీవీఎంసీతో కలిసి సంయుక్తంగా "శిఖర్ సే సాగర్ తక్" స్వచ్ఛత, అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా విశాఖ నగర ప్రజలలో పరిశుభ్రతపై మరింత చైతన్యం కలుగుతుందని, ముఖ్యంగా హిమాలయాల నుండి సముద్రాలు, నదులు, జలాశయాలు వరకు పరిశుభ్రతపై సులాబ్ ఇంటర్నేషనల్ చేపట్టిన స్వచ్ఛత, అవగాహన కార్యక్రమాలు అందరికీ స్ఫూర్తినిస్తున్నాయన్నారు ముఖ్యంగా విశాఖ నగర ప్రజలు సముద్రాలలో వ్యర్ధాలను ప్లాస్టిక్ వ్యర్ధాలను పారవేయకుండా ఈ కార్యక్రమం ఎంతో అవగాహన కల్పిస్తుంది అన్నారు. అనంతరం సులభ్ ఇంటర్నేషనల్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ప్రెసిడెంట్ కుమార్ దిలీప్ మాట్లాడుతూ "శిఖర్ సే సాగర్ తక్" సులాబ్ ఇంటర్నేషనల్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ హిమాలయాలు, సముద్రాల పరిశుభ్రత పట్ల ప్రత్యేక కార్యాచరణ చేపట్టి ప్రజల్లో అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు. అనంతరం ప్రాజెక్టు డైరెక్టర్ ఆర్.పి. సింగ్ మాట్లాడుతూ "శిఖర్ సే సాగర్ తక్" పేరున సులబ్ ఇంటర్నేషనల్ నాలుగు దశలలో కార్యక్రమాలు నిర్వహిస్తుందని, అందులో ముందుగా విశాఖలో స్వచ్ఛత, అవగాహన కార్యక్రమాలు మొదట దశని, ఇప్పటికే ఉత్తరాఖండ్, లక్నో లో దిగ్విజయంగా నిర్వహించి ఇప్పుడు విశాఖ నగరంలో ప్రారంభించామని అందుకు ప్రజలందరూ పరిశుభ్రత పట్ల అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. అనంతరం స్వచ్ఛత వాక్, స్వచ్ఛత రన్, సైకిత శిల్పాల తయారీ, పెయింటింగ్ కాంపిటీషన్లో గెలుపొందిన వారికి ప్రశంసా పత్రాలను, పతకాలను అందించి ప్రశంసలతో అభినందించారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఇ ఎన్ వి నరేష్ కుమార్, జోనల్ కమిషనర్లు, సహాయక వైద్యాధికారులు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# తూర్పు జోన్ అభివృద్ధికి ప్రత్యేక కార్యచరణ

### జోనల్ సమీక్షలో జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్



**విశాఖపట్టణం, ఫిబ్రవరి 07, మేజర్‌న్యూస్:** తూర్పు నియోజకవర్గం అభివృద్ధికి ప్రత్యేక కార్యచరణ చేపట్టడం జరుగుతుందని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ పేర్కొన్నారు. శనివారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరంలో తూర్పు నియోజకవర్గ శాసన సభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబుతో కలసి ఈస్ట్ జోన్ అభివృద్ధి, పలు సమస్యలపై ఈస్ట్ జోన్ కార్పొరేటర్లు, జీవీఎంసీ అదనపు కమిషనర్లు ఎస్ఎస్ వర్మ, పి.నల్లనయ్య, డివి రమణమూర్తి, ప్రధాన ఇంజనీరు సత్యనారాయణ రాజు, ముఖ్య పట్టణ ప్రణాళిక అధికారి ఏ ప్రభాకర్ రావు, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఇ.ఎన్.వి. నరేష్ కుమార్, జోనల్ కమిషనర్ కె.శివప్రసాద్, ఇతర జీవీఎంసీ ఈస్ట్ జోన్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో ముందుగా తూర్పు నియోజకవర్గంలో ఉన్న వార్డులలోని కార్పొరేటర్లు వారి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈస్ట్ జోనకు సంబంధించి ఆయా జోనులు వారీగా కార్పొరేటర్లు వార్డులలో భూగర్భ డ్రైనేజీ కనెక్షన్లు చాలాచోట్ల వేయవలసి ఉందని, తాగునీటి సమస్య అధికంగా ఉందని, కాలువలు క్రాసింగ్ లైన్ల వద్ద తాగునీటి పైప్ లైన్ లు కలుషితం కాకుండా సరిదిద్దాలని, కొండవాలు ప్రాంతాలలో విద్యుత్తు స్తంభాలు, విద్యుత్తు దీపాలు ఏర్పాటు చేయాలని, ఉన్న వీధిలైట్లను పూర్తిస్థాయిలో వెలిగేలా చర్యలు చేపట్టాలని, శ్మశాన వాటికలు, దోభీఖాణాలు, పార్కులు, రోడ్ల విస్తరణ, రోడ్లు, కాలువలు మరమ్మత్తులు, రక్షణ గోడలు, కల్వర్టులు నిర్మించాలని, పారిశుద్ధ్య కార్మికులు, చెత్త తరలించే వాహనాలు కొరత ఉన్నందున కార్మికులు, వాహనాల సంఖ్య పెంచాలని, ప్రధాన కాలువలలోని పూడికలు తొలగించాలని, కొండవాలు ప్రాంతాలలో మెట్ల కు మరమ్మతులు చేపట్టడంతోపాటు, 24ల7 పైప్ లైన్లు వేయాలని, కమ్యూనిటీ హాల్స్, కల్యాణ మండపాలు, పలు వార్డులలో నిర్మించాలని, పలు జంక్షన్లను అభివృద్ధిపరిచి సుందరీకరణ పనులు చేపట్టాలని, పలుచోట్ల మున్సిపల్ స్థలాలను ఆక్రమణకు గురికాకుండా రక్షణ గోడ ఏర్పాటు చేసి వినియోగంలోకి తీసుకువచ్చి వాటిని పార్కులుగా అభివృద్ధి చేయడంతో పాటు అవసరమైన చోట్ల కమర్షియల్ నిర్మాణాలు చేపట్టి జీవీఎంసీ ఆదాయం పెంపుకు కృషి చేయాలన్నారు. ప్రజల రాకపోకలకు ఇబ్బంది లేకుండా ట్రాఫిక్ నియంత్రణ కొరకు పలుచోట్ల ఫ్రీ లెఫ్ట్ లు ఏర్పాటు చేయాలని, చాలాచోట్ల బస్ స్టాపులు ఏర్పాటు చేయాలని, పలు జంక్షన్ల లో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు, ముడసర్లోవ పార్కులో మౌలిక వసతులు కల్పించడంతోపాటు సమీపంలో నున్న చిల్డ్రన్ పార్కును త్వరితగతిన పూర్తి చేయాలని, నివాసిత ప్రాంతాలలో వాణిజ్యపరమైన వ్యాపారాలు జరుగుతున్నాయని వాటిని కమర్షియల్ ట్యాక్స్ పరిధిలోనికి తీసుకువస్తే జీవీఎంసీ ఆదాయం పెరుగుతుందని, విఐపి రోడ్డు లోని స్టాపర్ స్టాప్ ప్రక్కన, భేతనీ స్కూల్ పక్కన ఉన్న జీవీఎంసీ ఖాళీ స్థలాలను పరిరక్షణ కల్పించి వినియోగంలోకి తీసుకురావాలని, కొండవాలు ప్రాంతాలలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కనెక్షన్ లైన్లు ఏర్పాటు చేయాలని, హనుమంతువాక జంక్షన్ హనుమాన్ పార్కు నిర్వహణ పనులు చేపట్టాలని, బి పి ఎస్ పథకం పై ప్రజలకు అవగాహన కల్పించి భవనాలను క్రమబద్ధీకరించి జీవీఎంసీ ఆదాయం పెంపుకు కృషి చేయాలని కార్పొరేటర్లు కోరుకొండ వెంకటరత్న స్వాతి, మద్దిల రామలక్ష్మి, అక్రమాని రోహిణి, కెల్లా సునీత, అప్పారి శ్రీవిద్య, మొల్లి లక్ష్మి, గేదెల లావణ్య, గొలగాని మంగవేణి, నెక్కల్ల లక్ష్మి, పీతల మూర్తి యాదవ్, గుడ్ల విజయసాయి, పల్లా అప్పలకొండ తదితరులు వారి వార్డుల సమస్యలను ఈస్ట్ జోన్ సమీక్షలో శాసనసభ్యునకు, కమిషనర్ కు తెలిపి వినతి పత్రాలను అందించారు. అనంతరం తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు మాట్లాడుతూ జోనల్ స్థాయి సమీక్షలు నిర్వహించడం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ వార్డులను అభివృద్ధి పరచుకోవచ్చని, ఇటువంటి నూతన ఒరవడికి శ్రీకారం చుట్టిన మేయరుకు, కమిషనర్ కు అభినందనలు తెలిపారు. తూర్పు జోన్ లోని వార్డుల అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ చేపట్టి సహకరించాలని, ఈస్ట్ జోన్ లోని కార్పొరేటర్లు తెలిపిన ప్రతి అంశాన్ని పరిగణనలోకి తీసుకొని నిర్మాణంలో ఉన్న పనులు త్వరతగతిన పూర్తి చేయడంతో పాటు, టెండర్ దశలో ఉన్న పనులను కూడా నిర్ణీత సమయానికే ప్రారంభం అయ్యే విధంగా చూడాలని, యూజీడి, తాగునీటి, వీధి దీపాలు, రోడ్లు, కాలువలు, రక్షణ గోడలు మొదలైన పనులు త్వరగా చేపట్టి పూర్తి చేయాలని, అన్ని వార్డుల కార్పొరేటర్లు సూచించిన పనులు, పలు సమస్యలపై అధికారులు, ఇంజనీర్లు స్పందించి వెంటనే ఆయా పనులను పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని జోనల్ కమీషనర్ కె.శివప్రసాద్ కు శాసనసభ్యులు ఆదేశించారు. అనంతరం జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ మహా విశాఖపట్నం నగరపాలక సంస్థను రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులతో పరిపాలన సౌలభ్యం కొరకు పది జోన్లుగా విస్తరించి జనవరి ఒకటి నుండి ఆయా జోన్లలో కార్యకలాపాలు నిర్వహించడం జరుగుతుందని, అలాగే జోన్ల అభివృద్ధిపై ప్రత్యేకమైన కార్యచరణ చేపట్టేందుకు ఒక నూతన కార్యచరణ చేపట్టడం జరిగిందన్నారు. సభ్యులు తెలిపిన ప్రతి విషయాన్ని పరిగణలోనికి తీసుకొని అభివృద్ధికి కృషి చేస్తామని, ప్రస్తుతం చేపడుతున్న పనులను సంబంధిత కాంట్రాక్టర్లు నిర్ణీత సమయానికి పూర్తయ్యేలా చూడాలని ఆయా అధికారులను ఆదేశించారు. వార్డులలో తాగునీటి సమస్య, పారిశుద్ధ్యం, విద్యుత్తు, రోడ్లు, కాలువలు మొదలైన పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తామని కమిషనర్ తెలిపారు. అనంతరం రెవిన్యూ, ప్రజారోగ్యం, ఇంజనీరింగ్, యుసిడి, టౌన్ ప్లానింగ్, హార్టికల్చర్ తదితర విభాగాల అధికారులతో సమీక్ష నిర్వహించి ప్రజలకు అందించవలసిన మౌలిక సదుపాయాలపై, పలు సమస్యల పరిష్కారంపై అన్ని వార్డులలో ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని అధికారులకు, జోనల్ కమీషనర్ కు కమీషనర్ ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో జీవీఎంసీ పర్యవేక్షక ఇంజనీర్లు, కార్య నిర్వాహక ఇంజనీర్లు, ఏసీపీలు, జోనల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## మరిడిమాంబ అమ్మవారి మహోత్సవ పోస్టర్లను ఆవిష్కరించిన ముత్యాల వెంకటేశ్వరరావు (ఎం.వి.ఆర్)



**అనకాపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 7, మేజర్‌న్యూస్:** ఈ నెల 12 వ తేదీన పట్టణంలోని విజయరామరాజుపేట ప్రాంతంలో వేంచేసి యున్న మరిడిమాంబ అమ్మవారి జాతర మహోత్స వానికి విచ్చేయాలని ప్రముఖ వ్యాపార వేత్త ముత్యాల వెంకటేశ్వరావు (ఎం వి ఆర్) ను స్థానిక ఆదిజాంబవ అభ్యుదయ సేవా సంఘం ప్రతినిధులు కోరారు. ఈ మేరకు, శనివారం పట్టణంలోని నరసింగరావుపేట లో నున్న ఎం వి ఆర్ ప్రధాన కార్యాలయంలో వారంతా ఎం వి ఆర్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు జాతర లో నిర్వహించే కార్యక్రమం కోసం ఎం వి ఆర్ కు తెలియజేశారు. ఆ ప్రోగ్రామ్ కు తప్పనిసరిగా రావలెనని ఎం వి ఆర్ ను ఆహ్వానించారు. దీనిలో భాగంగా, జాతర కు సంబందించిన పోస్టర్ ను ఎం వి ఆర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆదిజాంబవ సంఘం కమిటీ సభ్యులు, ప్రోగ్రామ్ కన్వీనర్ల తో పాటు ఎం వి ఆర్ యువసేన సభ్యుడు గైపూరి రాజు మిగిలిన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.అదేవిధంగా, నియోజకవర్గ పరిధి కశింకోటలో గవర సామాజిక వర్గపు సభ్యులు ఈ నెల 14 వ తేదీన నిర్వహించనున్న గౌరీ పరమేశ్వర మహోత్సవానికి విచ్చేయవలసిందిగా ప్రముఖ వ్యాపారవేత్త ముత్యాల వెంకటేశ్వరరావు (ఎం వి ఆర్) ను వేగి వెంకటరావు ఆధ్వర్యంలో ఆ కమిటీ సభ్యులు ఆహ్వానించారు. ఈ మేరకు, శనివారం వాళ్ళందరూ కలిసి ఎంవిఆర్ ను మర్యాద పూర్వకంగా కలిసి, వచ్చే శనివారం నాడు మా ప్రాంతంలో నిర్వహించే గైరమ్మ పండగకి తప్పకుండా విచ్చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌరీ సభ్యులతో పాటు ఎం వి ఆర్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఇకపై పాఠశాల మౌలిక సౌకర్యాలకు విద్యాంజలి యాప్ లో నమోదు చేయాలి

**: ఎంఈఓ బ్రహ్మాజీ**



రావికమతం ఫిబ్రవరి 7 మేజర్ న్యూస్ : ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సౌకర్యాలు ప్రతిపాదనలన్నీ విద్యాంజలి యాప్ లో నమోదు చేయాలని ఎంఈఓ బ్రహ్మాజీ తెలిపారు. మండల కేంద్రం జిల్లా పరిషత్ హై స్కూల్ లో విద్యాశాఖ రూపొందించిన విద్యాంజలి డిజిటల్ యాప్ పై మండలంలో ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రహ్మాజీ మాట్లాడుతూ విద్యాశాఖ రూపొందించిన విద్యాంజలి డిజిటల్ యాప్ లో మూడు విభాగాలు ఉంటాయన్నారు. ఒకటి ఉపాధ్యాయులు, పాఠశాలలకు గిఫ్ట్ ఇవ్వదలచిన వారికోసం, చాలా బాగుంది విద్యార్థులకు బోధించే వారి కోసం ఉండేవిధంగా రూపొందించారని తెలిపారు ఉపాధ్యాయులు పనిచేసే పాఠశాలకు సంబంధించి అవసరమైన సౌకర్యాలపై ఈ అప్ లో నమోదు చేయాలని తెలిపారు. యాప్ లో ఎటువంటి ఫిర్యాదులు చేయడానికి వీలు ఉండదని చెప్పారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ 1 లింగమూర్తి . ఎండిఓ మహేష్ మండల ప్రత్యేక అధికారి సుజాత తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తరవాహినిలో మహాశివరాత్రి ఉత్సవాలకు పకడ్బందీ ఏర్పాట్లు

- రవణాపల్లి రిజర్వాయర్ నుండి తాజా నీటి విడుదల
- అన్నవరం వేద పండితులతో ఘనంగా గంగా హారతి
- అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన

: స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు



**నర్సీపట్నం (బలిఘట్టం), ఫిబ్రవరి 7, మేజర్‌న్యూస్:** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఉత్తరవాహిని వరాహ నది తీరంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ఆదేశించారు. శనివారం ఆయన స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యటించి, అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఉత్సవాల యాక్షన్ ప్లాన్‌ను వివరించారు. భక్తుల పుణ్యస్నానాల కోసం రవణాపల్లి రిజర్వాయర్ నుండి రెండు రోజుల ముందే తాజా నీటిని విడుదల చేయాలని ఇరిగేషన్ శాఖను స్పీకర్ ఆదేశించారు. పాత నీటిని తొలగించి, గేట్లు మూసివేసి తగినంత నీటి నిల్వ ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. నది తీరం వద్ద వైద్యులు, నర్సులతో కూడిన ప్రత్యేక వైద్య శిబిరాన్ని, అత్యవసర సేవల కోసం అంబులెన్స్‌ను అందుబాటులో ఉంచుతున్నామని పేర్కొన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు మరియు ఫైర్ సర్వీస్ శాఖలు పహారా కాస్తాయని స్పీకర్ తెలిపారు. మహిళా భక్తుల కోసం ప్రత్యేక డ్రెస్ ఛేంజింగ్ రూమ్స్, త్రాగునీరు మరియు పార్కింగ్ సౌకర్యాలను మున్సిపల్ అధికారులు ఏర్పాటు చేస్తున్నారు. ప్రధాన రహదారి నుండి తీరం వరకు ఫ్లడ్ లైట్లు ఏర్పాటు చేసి, నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ ఏడాది ఉత్సవాల్లో ప్రత్యేకంగా అన్నవరం దేవస్థానం నుండి ఐదుగురు వేద పండితులను రప్పించి, వారి ఆధ్వర్యంలో ఉత్తరవాహినికి అత్యంత వైభవంగా 'గంగా హారతి' ఇప్పించనున్నట్లు స్పీకర్ వెల్లడించారు. శివరాత్రి జాగరణ అనంతరం శనివారం తెల్లవారుజామున భక్తుల కోసం అన్నపూర్ణ అక్షయపాత్ర మరియు స్థానిక స్వచ్ఛంద సంస్థల సహకారంతో ఉచిత అల్పాహారం, అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గవిరెడ్డి వెంకటరమణ, దుర్గా మల్లేశ్వరి ఆలయ చైర్మన్ నాగేంద్ర రాజు, రవణాపల్లి నీటి సంఘం చైర్మన్ రుత్తల రాజేశ్వరరావు, ఆర్డీవో వి.వి. రమణ, తహశీల్దార్ రామారావు, మున్సిపల్ కమిషనర్ సురేంద్ర, పోలీస్, ఇరిగేషన్ మరియు ఎలక్ట్రికల్ శాఖల ఉన్నతాధికారులతో పాటు స్థానిక నాయకులు పాల్గొన్నారు. పవిత్రమైన ఈ శివరాత్రి వేడుకలను భక్తులందరూ క్రమశిక్షణతో విజయవంతం చేయాలని స్పీకర్ ము పిలుపునిచ్చారు.

## అనకాపల్లి జిల్లాకు జేసీ ఏరి ? కుంటుపడిన పరిపాలన !

- పేరుకుపోతున్న ఫైళ్లు ... పట్టించుకోని యంత్రాంగం - కాంద్రేగుల వెంకటరమణ డిమాండ్ : సీఎంకు ఎక్స్ వేదికగా ఫిర్యాదు

**అనకాపల్లి ప్రతినిధి , ఫిబ్రవరి 7, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లాలో గడచిన ఆరు నెలలుగా పూర్తి స్థాయి జాయింట్ కలెక్టర్ (జేసీ) లేకపోవడంతో జిల్లా పరిపాలన పూర్తిగా కుంటుపడిందని, తక్షణమే ప్రభుత్వం స్పందించి నియమించాలని ఆర్టీఐ, వినియోగదారుల రక్షణ చట్టాల ప్రభావితులు, ఉద్యమకర్త కాంద్రేగుల వెంకటరమణ డిమాండ్ చేశారు. ఈ మేరకు తాజా పరిస్థితులను వివరిస్తూ ఆయన ముఖ్యమంత్రి కార్యాలయానికి శనివారం 'ఎక్స్' వేదికగా పంపిన వినతిపత్రాన్ని ఆయన మీడియాకు వివరించారు. జిల్లాలో కీలకమైన జేసీ పోస్టు ఖాళీగా ఉండటంతో వివిధ పనుల కోసం కార్యాలయంకు వచ్చే ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వెంకటరమణ ఆవేదన వ్యక్తం చేశారు. గత కొద్దికాలంగా 'అనకాపల్లి ఉత్సవ్ ' వంటి వరుస ప్రభుత్వ, ప్రైవేటు ఈవెంట్లతో జిల్లా కలెక్టర్ సహా అధికార యంత్రాంగం బిజీగా ఉండటంతో, సామాన్యుల ఫైళ్లు పెండింగ్‌లో పడిపోతున్నాయని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సాధారణ పరిపాలన (ఎస్-ఎ) డిపార్ట్‌మెంట్ ఉత్తర్వు (జీవో ఆర్‌టీ నెం. 63 తేది : 12-1-2026)ను అనుసరించి కొత్త జేసీ నియామకం జరిగినప్పటికీ, ఆయన బాధ్యతలు చేపట్టకపోవడం వెనుక ఉన్న మతలబు ఏమిటని ఆయన ప్రశ్నించారు.



### - చతికలపడ్డ కీలక విభాగాలు

జేసీ లేకపోవడం వల్ల జిల్లాలో భూ వివాదాల పరిష్కారం, రెవెన్యూ కోర్టుల నిర్వహణ, భూ రికార్డుల కంప్యూటరీకరణ అటకెక్కాయన్నారు. ప్రభుత్వ ప్రాజెక్టులు, రోడ్లు, పరిశ్రమల కోసం సేకరించిన భూములకు సంబంధించిన పరిహారం చెల్లింపుల్లో జాప్యం జరుగుతోందన్నారు. కొత్త రేషన్ కార్డుల జారీ, భూముల రీ సర్వే, ఏపీఐఐసీ భూసేకరణ, సబ్సిడీ బియ్యం పంపిణీ, రైతుల నుంచి ధాన్యం సేకరణ ప్రక్రియ సమన్వయం లోపించిందన్నారు. పింఛన్లు, గృహ నిర్మాణ పథకాల పురోగతిపై క్షేత్రస్థాయి పర్యవేక్షణ కరువైందన్నారు. గ్రామ/వార్డు సచివాలయాల పనితీరు, ఆకస్మిక తనిఖీలు లేకపోవడంతో ఉద్యోగులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు.

### - ఎమ్మెల్యేలు చొరవ చూపాలి

జిల్లా సమగ్ర అభివృద్ధి, ప్రజల అవసరాల దృష్ట్యా యుద్ధప్రాతిపదికన జాయింట్ కలెక్టర్ నియామకం కోసం జిల్లాలోని ఎమ్మెల్యేలు తక్షణమే స్పందించి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కాంద్రేగుల వెంకటరమణ విజ్ఞప్తి చేశారు.

## వాలీబాల్ కోర్టు నిర్మాణంకు 2.9 లక్షలు మంజూరు

**మాకవరపాలెం, ఫిబ్రవరి 7, మేజర్‌న్యూస్:** స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వాలీబాల్ కోర్టు నిర్మాణం కు 2.9 లక్షలు నిదులు స్పీకర్ అయ్యన్నపాత్రుడు మంజూరు చేశారు. ఈ మేరకు శనివారం కళాశాలలో భూమి పూజ నిర్వహించారు . కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పాత్రులు, ఎంపీడీఓ సాయి సుధా, మండల స్పెషల్ ఆఫీసర్ ఎగ్జిక్యూట్ ఇంజనీర్, పంచాయతీ సెక్రెటరీ ప్రసాద్ , ప్రిన్సిపాల్, గ్రామ పెద్దలు రుత్తల నాని, అల్లంపల్లి రమణ ,బోలెం సత్యనారాయణ పాల్గొన్నారు.






# సుందరపేట రైతుల ఆ(భూ)వేదన

**– మా భూములను తీసుకునే హక్కు ఎవరిచ్చారు – ప్లకార్డులతో మహిళలు, యువత నిరసనలు**



**భోగాపురం, ఫిబ్రవరి 8, మేజర్ న్యూస్ :** భూముల మీదే ఆధారపడి బ్రతుకుతున్న మమ్మల్ని అవే భూములు విడిచిపెట్టేలా అధికారులు అడ్డదారుల్లో వచ్చి మమ్మల్ని భయభ్రాంతులను చేయడం ఎంతవరకు సమంజసం అని భోగాపురం పంచాయతీ మధుర గ్రామమైన సుందరపేట రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం ఆయా గ్రామ సమీపంలో ఉన్న పంట పొలాల్లో గ్రామ పెద్దలు మహిళలు యువత ప్లకార్డులను పట్టుకుని నిరసనలు తెలిపారు. తాతలు ఇచ్చిన వారసత్వ సంపదను ఇలా ఆవిరి చేయడానికి భూ బకాసురులు రావడం కరెక్ట్ కాదని, ఐటీ పార్కులు హబ్ లు వంటి కంపెనీలకు మా భూములు దారాదత్తం చేసేందుకు ఎవరు సిద్ధంగా లేరని మండిపడ్డారు. భూములు జోలికి వస్తే ఉద్యమాలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ప్రతినిధి పడాల భాను ప్రకాష్, కొమ్మూరు సుబోషణరావు, పడాల శ్రీనివాసరావు, సుందర హరీష్, పల్లంట్ల జగదీష్, సుందర వెంకటరావు తదితర రైతులు పాల్గొన్నారు.

# విద్యాంజలి 2.0తో ప్రభుత్వ పాఠశాలల బలోపేతం!

**– ఎంఈఓలు చంద్ర శేఖర్, ధర్మ శ్రీనులు**



**మెరకముడిదాం ఫిబ్రవరి 7 మేజర్ న్యూస్ :** మెరకముడిదాం మండల విద్యాశాఖ అధికారుల పిలుపు చంద్ర శేఖర్, ధర్మ శ్రీనులు పిలుపు మేరకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో శనివారం మండల స్థాయి 'విద్యాంజలి 2.0' శిక్షణ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన మరియు విద్యా ప్రమాణాల పెంపులో భాగంగా సమాజ భాగస్వామ్యాన్ని పెంచడమే లక్ష్యంగా ఈ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖ అధికారులు ఎం .చంద్రశేఖర రావు –1 మరియు టి .ధర్మ శ్రీను –2 లు హాజరై పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు విద్యాంజలి పోర్టల్ వినియోగంపై దిశా, నిర్దేశం చేశారు. ఈ సందర్భముగా ఎంఈఓ లు మాట్లాడుతూ, ప్రతి ప్రభుత్వ పాఠశాల విద్యాంజలి 2.శీ పోర్టల్ లో తప్పని సరిగా రిజిస్టర్ అయ్యి తమకు కావలసిన వసతులు లేదా విద్యాపరమైన అవసరాలను విద్యాంజలి పోర్టల్‌లో నమోదు చేయాలని సూచించారు. స్వచ్ఛంద సేవకులు, పూర్వ విద్యార్థులు మరియు దాతలను సమన్వయం చేసుకుంటూ పాఠశాలలను అభివృద్ధి పథంలో నడిపించాలని కోరారు. రిసోర్స్ పెర్సన్ బి.సూర్యనారాయణ క్లస్టర్ హెచ్ఎం మరియు యస్. బాలకృష్ణలు విద్యాంజలి రిజిస్ట్రేషన్ ప్రక్రియ మరియు వాలంటీర్ల నిర్వహణపై సాంకేతిక అంశాలను వివరించారు. స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు యస్. తిరుపతి రావు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మెరకముడిదాం వారు ఈ శిక్షణ కార్యక్రమానికి కావాల్సిన ఏర్పాట్లను పర్యవేక్షించారు.

ఈ కార్యక్రమంలో మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత మరియు ఉన్నత పాఠశాలల, కస్తూర్బా గాంధీ పాఠశాల ప్రిన్సిపాల్ గౌస్య బ్యాగం మెరకముడిదాం, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ డి వి యస్ అరుణ గర్భాం, సిఆర్ఎంటిలు, ఎంఆర్సి సిబ్బంది పాల్గొన్నారు. సమాజ భాగస్వామ్యంతోనే ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మారుతాయని ఈ సందర్భంగా అధికారులు స్పష్టం చేశారు.

# నేరహిత సమాజం కోసం సమాజంలో చైతన్యవంతులు చేయాలి



**అవగాహన సదస్సులో ఎస్ఐ నారాయణరావు**

**గుర్ల, ఫిబ్రవరి7 (మేజర్ న్యూస్) :** శాంతిభద్రతలు, సైబర్ భద్రత సామాజిక స్పృహపై మండలంలో ఉన్న ఉపాధ్యాయులకు ప్రత్యేక అవగాహన సదస్సు స్థానిక జూనియర్ కళాశాలలో ఎస్ఐ నారాయణరావు ఆధ్వర్యంలో శనివారం జరిగింది. ఎంఈఓ భాను ప్రకాష్ అధ్యక్షతన జరిగిన ఈ అవగాహన సదస్సులో ఎస్.ఐ మాట్లాడుతూ విద్యార్థులలో గుడ్ టచ్ బాడ్ టచ్ పైన ఎప్పటికప్పుడు అవగాహన పెంచాలన్నారు. ఫోక్స చట్టం ఇవిటీజింగ్ అశీసలపైన పిల్లల్లో చైతన్యం తీసుకురావాలన్నారు అనుమానిత వ్యక్తులు కనిపిస్తే వెంటనే డయల్ 100కు ఫిర్యాదు చేయాలన్నారు. అపరిచిత వ్యక్తులు పంపే లింకులను క్లిక్ చేయవద్దని, బ్యాంక్ వివరాలు మరియు ఓటిపిలను అనుమానితులకి చెప్పకూడదని హెచ్చరించారు.ఆన్‌లైన్ మోసానికి గురైతే వెంటనే 1930 నంబర్‌కు కాల్ చేయాలని వెంటనే పోలీసు వారికి తెలియజేయాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, గంజాయి వంటి వ్యసనాల వల్ల జీవితాలు నాశనమవుతాయని వాటిపై అవగాహన పెంచే బాధ్యత మనందరిపై ఉందనీ వ్యక్తం చేశారు. గ్రామంలో ఎవరైనా గంజాయి విక్రయించినా లేదా వినియోగించినా కఠిన చర్యలు తీసుకుంటామని పాఠశాల కమిటీ లకు పై అంశాలపై అవెంజర్స్ తీసుకురావాలని కోరారు.పోలీసు యంత్రాంగం ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని ఈ సందర్భంగా ఎస్ ఐ భరోసా ఇచ్చారు.

## సీసీ రహదారి పనులు పరిశీలన



**నెల్లిమర్ల, ఫిబ్రవరి 7, మేజర్ న్యూస్ :** మండలంలోని పెదతరిమి గ్రామంలో నాయకులు జయరాం ఆధ్వర్యంలో నిర్మాణం చేపడుతున్న సీసీ రహదారి పనులను జనసేన నాయకులు శనివారం పరిశీలించారు. నాయకులు అంబళ్ల అప్పలనాయుడు, యడ్ల గోవిందరావు, కరుమజ్జి గోవింద, ఎఎంసి డైరెక్టర్ కోరాడ రమేష్ పనులు పరిశీలించి నాణ్యతగా చేపట్టాలని సూచించారు. ఎమ్మెల్యే లోకం నాగ మాధవి నిధులుతో గ్రామాలలో సీసీ రహదారులు, సీసీ డ్రైయినేజీలు నిర్మాణాలు చేపడుతున్నట్లు చెప్పారు. కూటమి ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధిసాధ్యమని చెప్పారు.

## అవార్డు గ్రహీతకు కర్రోతు శుభాకాంక్షలు



**భోగాపురం, ఫిబ్రవరి 8, మేజర్ న్యూస్ :** ప్రతిష్టాత్మక అవార్డు గ్రహీత రాష్ట్ర ఎంఎస్ఎంఈ మంత్రివర్యులు కొండపల్లి శ్రీనివాస్ కు అంతర్జాతీయ పురస్కారం ప్రెసిడెంట్ వాలంటీర్స్ అవార్డ్ రావడం ఎంతైనా అభినందనీయమని భోగాపురం అత్యధిక మండల పార్టీ అధ్యక్షులు, మాజీ ఏఎంసీ చైర్మన్ కర్రోతు సత్యనారాయణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి నివాసంలో శనివారం కలిసి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత పార్లమెంట్ కమిటీ కార్య నిర్వాహక కార్యదర్శి కర్రోతు రాజు పాల్గొన్నారు.

## సంత మోనటరింగ్ కమిటీ సమావేశం



**దత్తిరాజేరు (మేజర్ న్యూస్) :** మండలంలో పెదమానాపురం సంతలో శనివారం పంచాయతీ అధికారి మనోరమ అధ్యక్షతన మానిటరింగ్ కమిటీ సంత నిర్వాహకులతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సంతలో మౌలిక సదుపాయాలను పరిశీలించడం జరిగిందని, తదుపరి వార్షిక నివేదిక అనుగుణంగా గ్రామపంచాయతీకి పన్ను చెల్లించాలని ఈవోపీఆర్ డి ఆదేశించారు. అక్రమ పశురవాణా చేపట్ట రాదని, అలాగే వేసవిలో త్రాగు నీరు అందజేయాలని, మొక్కలు నాటాలని తాసిల్దార్ హరి కిరణ్ సూచించారు. సంతలో సీసీ కెమెరాలు, లైట్లు వెంటనే ఏర్పాటు చేయాలని, ఎస్సై జయంతి ఆదేశించారు. లైసెన్స్ మంజూరుకు సిఫార్ చేయాలని సంత యాజమాన్యం కోరగా తదుపరి సిఫారసులు మేరకు తదుపరి గ్రామ పంచాయతీ చర్యలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుందరమ్మ. పశువైద్యాధికారి అవినాష్, ఏఎంసి సెక్రటరీ జి చంద్రమౌళి, పంచాయతీ కార్యదర్శి సత్యవతి, సంత నిర్వాహకులు రౌతు విజయలక్ష్మి, రామునాయుడు గోవింద, శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.




# బాలల హక్కులపై చట్టసభల్లో సుదీర్ఘ చర్చలు జరపాలి

– శాసన సభ మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం



**ఆమదాలవలస, ఫిబ్రవరి 7, మేజర్‌న్యూస్:** బాలల హక్కులపై చట్టసభల్లో సుదీర్ఘ చర్చలు జరపాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. ఆమదాలవలసలోని కార్యాలయంలో శనివారం చైల్డ్ రైట్స్ అవేర్నెస్ ఫోరం రాష్ట్ర కమిటీ రూపొందించిన 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను తమ్మినేని సీతారాం చేతులు మీదుగా ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బాలల సంరక్షణ దేశానికి కీలకమన్న విషయాలను యావత్ సమాజంతో పాటు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టిలో ఉంచుకోవాలన్నారు. ప్రస్తుతం సమాజంలో ఏ కోణంలో పరిశీలించినా పిల్లల హక్కుల ఉల్లంఘనలు జరుగుతూనే ఉన్నాయని అన్నారు. అలాగే వావి వరుసలు మర్చిపోయి స్వంత కుటుంబ సభ్యులే లైంగిక వేధింపులు, దాడులు జరుపుతుండడం సభ్యసమాజం తలదించుకునేలా చేస్తోందని అన్నారు. బాలల హక్కుల సంఘాల్లో కీలకంగా పోరాటాలు చేసేవారిని చట్ట సభల్లో నామినేటెడ్ పద్ధతిలో సభ్యులుగా ఎంపిక చేసేందుకు దేశంలోని అన్ని రాజకీయ పార్టీలు ప్రాధాన్యత కల్పించాలని,అలాంటప్పుడే పిల్లలల వాణిని గట్టిగా విన్పించవచ్చని అన్నారు. పెద్దలకు ఎటువంటి హక్కులు కల్పించబ డ్డాయో పిల్లలకు అవే మాదిరి సమాంతర హక్కులున్నాయన్నారు. ఇవి పూర్తిగా అమలు జరగాలంటే కేంద్ర ,రాష్ట్రాల చట్టసభల్లో పూర్తి సమయం కేటాయించేందుకు చర్యలు ముమ్మరం చేయాలని అన్నారు. అలాగే చట్టబద్ధ కేంద్ర,రాష్ట్ర బాలల హక్కుల కమిషన్లపై రాజకీయ నీడలు,ఒత్తిడులు లేనప్పుడే వారి సంపూర్ణ హక్కులు కాపాడవచ్చని అన్నారు. చైల్డ్ రైట్స్ అవేర్నెస్ ఫోరం రూపొందించిన వార్షిక క్యాలెండర్ వినూత్నంగా ఉందని అన్నారు.చైల్డ్ రైట్స్ అవేర్నెస్ ఫోరం వ్యవస్థాపక అధ్యక్షురాలు గొండు ధనలక్ష్మి మాట్లాడుతూ తమ ఫోరం పిల్లల హక్కుల పరిరక్షణ లో భాగంగా ముందస్తు అనుమతుల్లో భాగంగా ఇప్పటికే వివిధ ప్రభుత్వ శాఖలకు దరఖాస్తులు చేశామన్నారు. అలాగే ఫోరం సేవలను త్వరితగతిన రాష్ట్ర వ్యాప్తం చేసేందుకు అడుగులు వేస్తున్నట్లు చెప్పారు.చైల్డ్ రైట్స్ అవేర్నెస్ ఫోరం రాష్ట్ర కన్వీనర్ గొండు సీతారాం మాట్లాడుతూ పిల్లలు వారి మనసుల్లో దాగి ఉన్న అనేక సమస్యలను ఎవరికీ చెప్పుకోలేరన్నారు. అటువంటి వారిని దగ్గరయ్యేందుకు ప్రణాళికాయుత, చట్టబద్ధ అడుగులుతో ముందడుగు వేస్తామని, పిల్లలకు ఉపయుక్తంగా ఉండే ఈ వార్షిక క్యాలెండర్ ను వివిధ జిల్లాల్లో ఆవిష్కరణకు చేసి విద్యార్థులకు చేరువ చేస్తామని అన్నారు.

# "నేత్రదానం" వెలుగుల దానం

– రెడ్ క్రాస్ చైర్మన్ జగన్మోహనరావు



**శ్రీకాకుళం, ఫిబ్రవరి 7, మేజర్‌న్యూస్:** "నేత్రదానం" వెలుగుల దానమని, రెడ్ క్రాస్ చైర్మన్ పి. జగన్మోహనరావు అన్నారు. శనివారం ఒక ప్రకటనలో మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లా నానుబాల లలితా రాణి 72 సంవత్సరాలు తనువుచాలించారని, వారి నేత్రాలను దానం చేయాలని కుటుంబ సభ్యులు నిర్ణయించుకోవటం మహోత్తర ఆలోచనని, కుటుంబ సభ్యులు (కొడుకు–భవాని ప్రసాద్, ఎ. వెంకటరమణ,డోలా. వలసయ్య)కు ప్రత్యేక ధన్యవాదాలన్నారు.నేత్ర సేకరణలో భాగముగా మగటపల్లి కళ్యాణ్ నేత్ర సేకరణ కేంద్రం ఐ టెక్నీషియన్ పూతి.సుజాత, పి.చిన్ని కృష్ణ ల ద్వారా ఆమె కార్నియాలు సేకరించి విశాఖపట్నంలోని ఎల్.వి.ప్రసాద్ నేత్ర సేకరణ కేంద్రానికి అందజేశారన్నారు.సహకరించిన కుటుంబ సబ్యులకు పేరు పేరునా కృతజ్ఞతలని, చైర్మన్ జగన్ మోహన రావు, కార్యదర్శి బి.మల్లేశ్వరరావు, కోశాధికారి కె.దుర్గా శ్రీనివాస్, ఇతర సభ్యులు అభినందించారు. ప్రస్తుత కాలంలో నేత్రదానం పై అవగాహన, చైతన్యం ప్రజల్లో పెరుగుతుందని, ఈ విధంగా నేత్రదానం ద్వారా మరొకరికి ఈ ప్రపంచాన్ని చూసే అవకాశం కలుగుతుందని, అంధత్వ రహిత సమాజ స్థాపనకు యువత,ప్రజలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. నేత్ర దానం చేయాలనుకునే వారు 78426 99321 నంబరుకు సంప్రదించాలన్నారు.

# తిరుమల లడ్డూ కల్తీ మహాపాపం

- క్షమాపణ చెప్పే వరకు వైకాపా నేతలకు దర్శన నిషేధం విధించాలి
- సిట్, ల్యాబ్ రిపోర్టులు స్పష్టం చేసినా తప్పు ఒప్పుకోని జగన్ అండ్ కో
- ఆమదాలవలస జనసేన పార్టీ ఇంచార్జ్ పేడాడ రామ్మోహన్



**ఆమదాలవలస, ఫిబ్రవరి 7, మేజర్‌న్యూస్:** పవిత్రపుణ్యక్షేత్రం, కలియుగ వైకుంఠం తిరుమలలో శ్రీ వేంకటేశ్వరస్వామి లడ్డూ ప్రసాదంలో కల్తీకి పాల్పడిన మహాపాపులు వైకాపా నేతలు తమ తప్పు ఒప్పుకుని క్షమాపణ చెప్పే వరకు స్వామి వారి దర్శన నిషేదాన్ని విధించాలని జనసేన పార్టీ ఆముదాలవలస నియోజకవర్గ ఇన్‌ఛార్జి పేడాడ రామ్మోహన్ కోరారు. బహిరంగ క్షమాపణ కోరకుండా వారు దర్శనాలకు వస్తే తాను ఆమరణ నిరాహార దీక్షకు కూడా సిద్ధమని హెచ్చరించారు. లడ్డూ కల్తీ విషయంలో వైకాపా నేతల తీరుకు నిరసనగా పేడాడ రామ్మోహన్ ఆధ్వర్యంలో శనివారం ఆమదాలవలసలో ప్రాయశ్చిత దీక్షను నిర్వహించారు. ఈ దీక్షా శిబిరాన్ని సందర్శించిన ఆమదాలవలస ఎమ్మెల్యే, పియూసి చైర్మన్ కూన రవికుమార్ దీక్షకు సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా కూన రవికుమార్ మాట్లాడుతూ హిందువుల మనోభావాలను దెబ్బతీసేవిధంగా గత ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి పాలన సాగిందన్నారు. శ్రీవారి లడ్డూ ప్రసాదంలో కల్తీ జరిగిందని సిట్, ల్యాబ్ రిపోర్టులు స్పష్టంగా చెబుతున్నప్పటికీ, జగన్ అండ్ కో తప్పును ఒప్పుకోక ఎదురుదాడికి దిగుతుందన్నారు. దేవుడి సొమ్మును దోచుకునేందుకు నిబంధనలు మార్చి ఇష్టారాజ్యంగా నిబందనలు సడలించి నెయ్యి సరఫరాకు ఒప్పందం చేసుకున్నారని ఆరోపించారు. నివేదికల ఆధారంగా చూస్తే అసలు పాలే వాడకుండా నెయ్యి ఎలా వస్తుందని ప్రశ్నించారు. వారు చేసిన తప్పులు, పాపాలను ప్రజలు క్షమించినా ఆ కలియుగదైవం క్షమించడని, తగిన శిక్ష అనుభవిస్తారని హెచ్చరించారు. ఇప్పటికైనా వారు తమ తప్పును ఒప్పుకుని అలిపిరి వద్ద చెంపదెబ్బలు వేసుకుని బహిరంగ క్షమాపణ కోరాలని హితవు పలికారు. ఈ సందర్భంగా పేడాడ రామ్మోహన్ మాట్లాడుతూ హిందువులంటే కిట్టని నాటి ముఖ్యమంత్రి జగన్ హిందుమనోభావాలను దెబ్బతీయాలన్న లక్ష్యంతోనే తిరుమల ప్రసాదంలో కల్తీకి పాల్పడ్డారని మండిపడ్డారు. విదేశాల నుంచి వచ్చే కాసులకు కక్కుర్తి పడి మహాపచారానికి పాల్పడ్డారని, 2022లోనే ఈ విషయంలో వెలుగులోకి వచ్చినా కనీసం చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేసారు. సిట్ వంటి అత్యున్నత సంస్థ ఇచ్చిన నివేదికను సైతం పట్టించుకోకుండా, తాము తప్పు చేయలేదని వితండవాదన చేయడం సిగ్గుచేటన్నారు. లడ్డూ కల్తీకి పాల్పడిన వారందరికీ వేంకటేశ్వరస్వామి దర్శనాలకు అవకాశం లేకుండా బహిష్కరణ విధించేందుకు దేశ ప్రధాని నరేంద్రమోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చర్యలు తీసుకోవాలని కోరారు. సనాతన ధర్మ పరిరక్షణకు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కట్టుబడి ఉన్నారని, ఆయన బాటలోనే జనసైనికులు కృషి చేస్తారని స్పష్టం చేసారు. లడ్డూవిషయంలో జరిగిన మహాపాపాన్ని హిందువులంతా వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. తిరుమల వేంకటేశ్వరస్వామికి, భక్తులకు బహిరంగ క్షమాపణ చెప్తే గాని వైకాపా నేతలకు తిరుమలకు రాకూడదని, క్షమాపణ కోరకుండా వారు తిరుమల వస్తే తాను ఆమరణ నిరాహార దీక్షకు సిద్ధంగా ఉన్నానని రామ్మోహన్ స్పష్టం చేసారు.

# అక్షర ఆంధ్రతో విద్యాభివృద్ధి సాధ్యం – ఎమ్మెల్యే బగ్గు...



**పోలాకి, ఫిబ్రవరి 7, మేజర్‌న్యూస్:** అక్షరాలతోనే సమాజ భవిష్యత్తును మార్చవచ్చని ఎమ్మెల్యే బగ్గు రమణ మూర్తి అన్నారు. అక్షర ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా పోలాకి మండలం, కత్తిరివానిపేట ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపడాలంటే విద్యార్థులకు నాణ్యమైన విద్యా సామగ్రి అందుబాటులో ఉండాలని తెలిపారు.రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు పోటీ ప్రపంచంలో ముందుకు రావాలంటే ఇలాంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని ఎమ్మెల్యే తెలిపారు. అక్షర ఆంధ్ర ద్వారా పిల్లల్లో చదువుపై ఆసక్తి పెరిగి, వారి ఆలోచనా విధానం మరింత విస్తృతమవుతుందని అన్నారు.విద్య అనేది వ్యక్తి జీవితానికే కాకుండా సమాజ అభివృద్ధికి కూడా పునాది అని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి జ్ఞానం, నైపుణ్యాలతో బలంగా ఎదగాలనే లక్ష్యంతో ప్రభుత్వం విద్యారంగానికి ప్రాధాన్యం ఇస్తోందని వివరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన, మండల పార్టీ అధ్యక్షులు మిరియాపల్లి వెంకటప్పలనాయుడు, పోలాకి పిఏసిఎస్ ఛైర్మన్ భైరి భాస్కరరావు, కాయ రవి, ధర్మాన అమ్మనాయుడు, ఎంపీడీవో, కూటమి నాయకులు,కార్యకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ప్రతినిధులకు పట్టించుకోరా..!

- అధికారిక కార్యక్రమాల్లో మా భాగస్వామ్యం ఎక్కడ..
- మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో సభ్యుల ఆవేదన..



**నరసన్నపేట, ఫిబ్రవరి 7, మేజర్‌న్యూస్:** స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు అధికారిక కార్యక్రమాల్లో ప్రభుత్వ అధికారులు కనీస ప్రాతినిధ్యం లేని పాలన సాగుతుందని పలువురు ప్రజాప్రతినిధులు మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ సాంప్రదాయానికి తెర లేపారని సర్పంచ్ లు, ఎంపిటిసి లు అధికారులపై ధ్వజమెత్తారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి ఆరంగి మురళిధర్ అద్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా హాజరైన సర్పంచ్ లు, ఎంపిటిసి లు అధికారులు గ్రామాలలో అనుసరిస్తున్న విదానాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు.యారబాడు సర్పంచ్ యాబాజి రమేష్ మాట్లాడుతూ పశువైద్య అధికారులు పశు సంవర్ధక శాఖ ద్వారా పాడి పశువుల కు ఏమి అందించినా కనీసం సర్పంచ్ లకు గాని, కనీసము పాడి రైతులు కు తెలియచేయడం లేదని కూటమి నాయకులు చెప్పిన వారికే ఇస్తున్నారని అధికారులను నిలదీశారు. గ్రామాల్లో పారిశుధ్య పనులు నిర్వహణకు ఆరోగ్య శాఖ ద్వారా వచ్చిన నిధులను వాడకపోవడం వలన తిరిగి వెనుకకు వెళ్ళిపోతున్నాయని ఇది వైద్య అధికారులు నిర్లక్ష్యం వల్లే జరుగుతుందని దేవాది సర్పంచ్ మంతిన రాము సభ దృష్టికి తీసుకువచ్చారు. ప్రభుత్వ పథకాలు పంపిణీలో సర్పంచ్ లకు, ఎంపిటిసి లు కు భాగస్వామ్యం చేయడం లేదని సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇలా పాలిస్తే భవిష్యత్తులో మూల్యం చెల్లించాల్సి ఉంటుందని హెచ్చరించారు. జగనన్న కోలనీ వాసులకు శ్మశాన వాటిక లేదని, వాటికి స్థలం కేటాయించాలని జమ్ము,తామరాపల్లి సర్పంచ్ లు తహశీల్దార్ సత్యనారాయణ ను కోరారు. వ్యవసాయ శాఖ ద్వారా పంపిణీ జరుగుతున్న ఎరువులు పంపిణీలో పలు గందరగోళాలు చోటు చేసుకుంటున్నయని, అధికార పక్షానికి అనుకూలంగా ఏవో వ్యవహరిస్తున్నారని, కొంతమందికి ప్రత్యేకంగా ఎరువులు అందజేసేందుకు వ్యవసాయ అధికారి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని, రబీ సీజన్లో వేసిన పంటలు కు యూరియా సరఫరా చేయాలని వ్యవసాయ అధికారులును కోరారు.అనంతరం 2026–27 ఏడాదికి బడ్జెట్ తీర్మానం ఆమోదం తెలిపారు.ఈ కార్యక్రమంలో జడ్పీటిసి చింతు అన్నపూర్ణ, రామారావు, వైస్ ఎంపిపిలు పాగోటి రాజారావు,చింతల వెంకట సత్యనారాయణ, ఎంపిడిఓ వెంకటేశ్వర ప్రసాద్, తహశీల్దార్ సత్యనారాయణ, ఏఓ విజయానంద, అధికారులు ప్రజాప్రతినిధులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## గ్రీన్ అంబాసిడర్స్‌కి సేఫ్టీ కిట్లు



**సీతానగరం ఫిబ్రవరి 7 మేజర్ న్యూస్ :** మండలం చినబోగిల పంచాయతీ లో గ్రీన్ అంబాసిడర్స్‌కి సేఫ్టీ కిట్ లను గ్రామ పంచాయతీ సర్పంచ్ కురమాన రాధ, శ్రీనువాసరావు సెక్రటరీ గజపతి ఆధ్వర్యంలో మండల డిప్యూటీ ఎంపీడీవో కేకే వర్మ చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన గ్రీన్ అంబాసిడర్లతో మాట్లాడుతూ వీడు విధులు నిర్వహించేటప్పుడు వ్యక్తిగత జాగ్రత్తల కొరకు ప్రెసిడెంట్ ముందుకొచ్చి సేఫ్టీ కిట్లను కొనడం హర్షించదగ్గ విషయమని మీరు విధులు నిర్వహించేటప్పుడు ఈ కిట్లను ధరించుకొని నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బందితోపాటు గ్రామ నాయకులు, పెద్దలు పాల్గొన్నారు.

# రైతులు సంఘాలుగా ఏర్పడాలి

- వ్యవసాయంలో అధిక ఆదాయం వచ్చే గ్రామాలుగా తీర్చిదిద్దాలి - రైతుల శ్రేయస్సు కోసం ప్రభుత్వం అహర్నిశలు కృషి
- విత్తనం నుంచి విక్రయం వరకు ఆర్థికంగా చేయూత - లాభసాటి పంటల దిశగా ఆలోచనలు చేయాలి
- జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎన్.ప్రభాకరరెడ్డి - రైతులు ఆర్థికంగా ఎదగాలన్నదే ప్రభుత్వ ధ్యేయం - ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి







**గరుగుబిల్లి,ఫిబ్రవరి 7, మేజర్ న్యూస్ :** రైతులు సంఘాలుగా ఏర్పడాలని, మరింత ఆదాయం పెరిగేలా, అధిక ఆదాయం వచ్చే దిశగా రైతులు గ్రామాలను, జిల్లాను తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎన్.ప్రభాకర రెడ్డి ఆకాంక్షించారు. రైతుల శ్రేయస్సు కోసం ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని, విత్తనం నుంచి విక్రయం వరకు ఆర్థికంగా చేయూతనిస్తుందని పేర్కొన్నారు.వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో శనివారం కురుపాం మండలం రస్తకుంటుభాయి గ్రామం లోని కృషి విజ్ఞాన కేంద్రంలో జరిగిన 'కిసాన్ మేళా' కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులంద రూ ఒకచోట చేరి, వ్యవసాయ రంగంలో మరింత అభివృద్ధిపై చర్చించుకునే వేదిక కిసాన్ మేళా అని గుర్తుచేశారు.ఇతర గ్రామాలతో పాటు జిల్లా, రాష్ట్రం, దేశంలో వ్యవసాయ రంగంలో జరిగే మార్పులు, సాధించిన విజయాలపై తెలుసుకునేందుకు ఈవేదిక ఉప యోగపడుతుందని చెప్పారు. రైతుల శ్రేయస్సు కోసం ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందన్నారు. రైతు బజార్లు, వరి, మొక్కజొన్న పంటలకు మద్దతు ధర, జీడి మామిడిని కొనుగోలు చేయ డానికి వాల్యూయాడెడ్ ఫ్యాక్టరీని పెట్టడా నికి ప్రభుత్వం చర్యలు తీసుకుం టుందని వెల్లడించారు.అలాగే ఎరువులు, క్రిమిసంహారక మందు ల్ని ప్రభుత్వమే రైతు సేవా కేంద్రాల ద్వారా మీగ్రామంలోనే అందించేలా ఏర్పాటు చేసిందని తెలిపారు. వ్యవసాయంలో సహాయం చేయడా నికి ఆర్ ఎస్ కెలలో ఒక అగ్రికల్చర్ అసిస్టెంట్‌ని ప్రభుత్వం నియమించ డం జరిగిందని, విత్తనాలను సబ్సిడీ మీద ఇస్తోందని చెప్పారు.మందుల పిచికారీ కొరకు డ్రోన్లను తీసుకొచ్చిం దని, తద్వారా రోజుల్లో జరిగే పనిని కేవలం గంటల వ్యవధిలో చేస్తుందని అన్నారు. రైతుల సంక్షేమము కోసం ఆధునిక వ్యవసాయ యంత్ర పరిక రాలు, టిల్లర్స్ ఇస్తున్నారని, ఐటీ డిఏ ద్వారా అనేక పరికరాలు గతంలో ఇచ్చామని, ఇలా ప్రభు త్వం నుంచి అడుగడుగునా సహాయం ఉందని కలెక్టర్ గుర్తుచేశారు. అయినప్పటికీ రైతుగా మీ బాధ్యత పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి, ప్రభుత్వం అందించే సహాయాల న్నింటినీ పొందాలని సూచించారు. మహిళా సంఘాలు ఆర్థికంగా ఏ విధంగా వృద్ధి చెందాయో, అదేమా దిరిగా రైతులందరూ కూడా ఒక సంఘంగా ఏర్పడి, రైతులు నిర్ణయించిన ధరకు విక్రయించు కోవచ్చన్నారు.అంతేగాని రైతుల కష్టాన్ని మధ్యలో దళారీ లాభం పొందకూడదని సూచించారు. భూసారానికి తగిన పంటలు,అధిక దిగుబడులు, రాబడి వచ్చే లాభ సాటి పంటలపై రైతులు దృష్టి సారించాలని అన్నారు.అంతకు ముందు కృషి విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను విప్ తో కలిసి పరిశీలించి, శాస్త్రవేత్తలతో చర్చించారు. వ్యవసాయ శాఖ రూపొందించిన బ్రోచర్లను కలెక్టర్ అతిథులు, అధికారులతో కలిసి ఈ సందర్భంగా ఆవిష్కరించారు.కురు పాం నియోజకవర్గం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి మాట్లాడుతూ నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చు కుని ప్రకృతి వ్యవసాయం దిశగా రైతులు అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. రైతులు ఆర్థికంగా ఎదగాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని కిసాన్ మేళా కార్యక్రమంలో చెప్పారు.శాస్త్రవేత్తలు సూచించిన పంటలను సాగు చేయడం ద్వారా తక్కువ పెట్టుబడితో అధిక దిగు బడి, మెరుగైన రాబడి సాధించవ చ్చని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేస్తు న్నాయని, రైతులందరూ వీటిని అందిపుచ్చుకొని ఆర్థికంగా ఎదగా లని కోరారు.వ్యవసాయ యంత్ర పరికరాల పంపిణీ వంటి కార్యక్రమా ల్లో ముందుగా స్థానిక ప్రజా ప్రతిని ధులకు సమాచారం అందించాలని అధికారులను ఆదేశించారు.రైతుల కోసం అన్నదాత సుఖీభవ-పిఎం కిసాన్ వంటి పథకాలతో పాటు విత్తనం నుంచి పంట విక్రయాల వరకు ప్రభుత్వం రైతులను ఆర్థికం గా ఆదుకుంటున్న సంగతిని ఆమె గుర్తుచేశారు.ఈకార్యక్రమంలో పాలకొండ సబ్ కలెక్టర్ పవార్ స్వప్నిల్ జగన్నాథ్, ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఆర్.రాజ్యలక్ష్మి, ఏఎంసీ ఛైర్మన్ కె.కళావతి, చింతపల్లి ఏడీఆర్ డాక్టర్ అప్పలస్వామి, జిల్లా వ్యవ సాయ అధికారి ఆర్ అన్నపూర్ణ, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డా. ఎస్.మన్మధరావు, డీఈ శివన్నారాయణ, గరుగుబిల్లి మండల వ్యవసాయ శాఖ అధికారి తుమ్మనపల్లి జ్యోత్స్న, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు, ఇతర ప్రజా ప్రతినిధులు మరియు పెద్ద సంఖ్య లో రైతులు పాల్గొన్నారు.

## తోటపల్లి కాలువల ఆధునికీకరణ పనులు చేపట్టాలి



**పాలకొండ, మేజర్ న్యూస్ :** తోటపల్లి పాత కుడి, ఎడమ కాలువల ఆధునికీకరణ పనులను తక్షణమే చేపట్టాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మరియు సాధన సమితి నాయకులు రాష్ట్ర ప్రభుత్వ విప్ తోయిక జగదీశ్వరికి వినతిపత్రం అందజేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి బుడితి అప్పలనాయుడు మాట్లాడుతూ 1908లో నిర్మించిన ఈ కాలువలు ప్రస్తుతం శిథిలావస్థకు చేరుకున్నాయని, గత ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల ఆధునికీకరణ పనులు కేవలం 23 శాతానికే పరిమితమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. కాలువలు దెబ్బతినడంతో సుమారు 40 వేల ఎకరాల ఆయకట్టు రైతులు సాగునీరు అందక వర్షాధారంపైనే ఆధారపడుతున్నారని వివరించారు. రావాడ రిజర్వాయర్ పరిధిలోని చివరి భూములకు నీరందించేలా రెండో స్లూయిస్ ఏర్పాటు చేయాలని కోరారు. దీనిపై విప్ జగదీశ్వరి సానుకూలంగా స్పందిస్తూ, అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ముఖ్యమంత్రి దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం లో బిజెపి నాయుకులు గార రవణమ్మ వున్నారు.

## వనం గుడి ఆవరణలో వేసిన పాక తొలగింపు

ఆలయ కార్య నిర్వహణ అధికారి బి.శ్రీనివాస్ వెల్లడి

సూర్య ఎఫెక్ట్



**మక్కువ, ఫిబ్రవరి 7, (మేజర్ న్యూస్) :** ఉత్తరాంధ్రల ఇలవేల్పు, శంబర శ్రీ పోలమాంబ అమ్మ వారి వనం గుడి ఆవరణలో ప్రైవేటు వ్యాపారి అనధికారంగా గుడిసె వేయడం జరిగింది. ఈ నేపథ్యంలో శనివారం సూర్య దినపత్రికలో వెలువడిన వనం గుడి ప్రాంగణంలో ప్రైవేట్ వ్యాపారి గుడిసె ఏర్పాటు అన్న కథనం ప్రచురించిన సంగతి తెలిసిందే.! ఇందుకు స్పందించిన ఆలయ కార్యనిర్వహణ అధికారి తక్షణమే సదరు గుడిసె తొలగించాలని సిబ్బందికి ఆదేశించామన్నారు. తమ ఆదేశాల మేరకు సిబ్బంది శనివారం పాకను తొలగించారని ఆయన స్పష్టం చేశారు.

## ప్రజా సమస్యలు పరిష్కారానికే ప్రజా దర్బార్

### ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర



**పార్వతీపురం, ఫిబ్రవరి 7, మేజర్ న్యూస్ :** ప్రజలు విన్నవించే ప్రతి సమస్యను పరిష్కరించడానికి ఈ ప్రజా దర్బార్ను నిర్వహించడం జరుగుతుందని పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్రను కోరారు.శనివారం ఎమ్మెల్యే టిడిపి పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదర్బార్లో ప్రజలు ఎమ్మెల్యేకు పలు సమస్యలపై వినతి పత్రాలు అందించారు. అలాగే పార్వతీపురం నియోజకవర్గంలో గల సీతానగరం, బలిజిపేట, పార్వతీపురం మండలం, పట్టణానికి సంబంధించిన పలువురు ఇల్లు, పెన్షన్లు, రేషన్ కార్డులు, రోడ్లు, విద్యుత్ సమస్యలు, ఉద్యోగాలు, తల్లికి వందనం, భూసమస్యలు కాలువలు పలు సమస్యలపై వినతలు అందించారు. తక్షణ పరిష్కారానికి ఈ



వినతులను పరిశీలించి సంబంధిత అధికారులను ఎమ్మెల్యే సూచించారు. అలాగే పార్వతీపురం మండలం గిరిజన గ్రామాలకు రోడ్లు మంజూరు చేసినందుకు ఆ ప్రాంత గిరిజన ప్రజలు ఎమ్మెల్యే విజయ్ చంద్రకు ధన్యవాదాలు తెలియజేశారు.

ప్రభుత్వం నుంచి ప్రైవేట్ డిగ్రీ కళాశాలలకు పెండింగ్ స్కాలర్‌షిప్‌లపై

## ఎమ్మెల్యే బేబినాయనకి వినతిపత్రం



**బొబ్బిలి, ఫిబ్రవరి 07: మేజర్ న్యూస్ :** 2023-2024 నుంచి ప్రైవేటు డిగ్రీ కళాశాలలకు పెండింగులో ఉన్న స్కాలర్షిప్పులు మరియు ప్రస్తుత ప్రభుత్వం ఏర్పడిన తరువాత పెండింగులో ఉన్న స్కాలర్షిప్పులను విడుదల చేసేవిధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేటు డిగ్రీ కళాశాలల యాజమాన్యాలు ప్రజా ప్రతినిధులకు వినతిపత్రాలు అందజేయడం జరుగుతుంది. అందులో భాగంగా శనివారం గౌరవ శాసనసభ్యులు ఆర్. వీ.ఎస్.కె.కె.రంగారావు (బేబీ నాయన) ని బొబ్బిలి ప్రైవేటు కళాశాలల యాజమాన్య ప్రతినిధులు కలిసి వినతిపత్రం అందజేశారు.గౌరవ ఎమ్మెల్యే బేబినాయన మాట్లాడుతూ రానున్న అసెంబ్లీ సమావేశాలలో ఈ అంశాన్ని సంబంధిత మంత్రి, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల యాజమాన్య ప్రతినిధులు కృష్ణ మూర్తి, రెడ్డి మోహనరావు, రౌతు వాసుదేవరావు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి సాయం



**నెల్లిమర్ల, ఫిబ్రవరి 7, మేజర్ న్యూస్ :** మండలంలోని ఒమ్మి గ్రామంలో గ్యాస్ సిలిండర్ పేలి లెంక కసవయ్య ఇళ్లు ధ్వంసమైంది. బాధితులకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా అందించిన నెలకు సరిపడు బియ్యం, కిరాణ సరకులు, దుప్పటి తహశీల్దార్ శ్రీకాంత్ శనివారం అందజేశారు. తహశీల్దార్ శ్రీకాంత్ మాట్లాడుతూ ఇంకా ప్రభుత్వపరంగా రావాల్సిన సాయం కూడా అందిస్తామని చెప్పారు. కార్యక్రమంలో మాజీ ఎఎంసి చైర్మెన్ అంబళ్ల శ్రీరాములు నాయుడు, రెడ్ క్రాస్ సొసైటీ సంస్థ ప్రతినిధులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## మిమ్స్‌లో ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం



**నెల్లిమర్ల, ఫిబ్రవరి 7, మేజర్ న్యూస్ :** నెల్లిమర్ల మిమ్స్ వైద్య కళాశాలలో పాథాలజీ విభాగం ఆధ్వర్యంలో శనివారం ఘనంగా 'ప్రపంచ క్యాన్సర్ దినోత్సవాన్ని' నిర్వహించారు. క్యాన్సర్ పై అవగాహన పెంచడం, ముందస్తు గుర్తింపు లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఎంబీబీఎస్ రెండవ సంవత్సరం విద్యార్థులకు వ్యాసరచన, పోస్టర్ ప్రజెంటేషన్, క్యాన్సర్ అపోహలపై అవగాహన కల్పించేలా పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ సృజనాత్మకతను చాటుకున్నారు. పాథాలజీ విభాగంతో పాటు గైనకాలజీ , జనరల్ సర్జరీ, రేడియాలజీ విభాగాలు సమన్వయంతో ఉచిత స్క్రీనింగ్ శిబిరాన్ని నిర్వహించాయి. ఇందులో భాగంగా గైనకాలజీ విభాగం వైద్య సిబ్బంది గర్భాశయ క్యాన్సర్ గుర్తింపు కోసం 'పాప్ స్మెర్' పరీక్షలు నిర్వహించారు. ఈ ఎన్ టి వైద్య సిబ్బంది నోటి, గొంతు క్యాన్సర్ కోసం 'లారింగోస్కోపీ' పరీక్షలు నిర్వహించారు. రేడియాలజీ, సర్జరీ విభాగం వైద్య సిబ్బంది రొమ్ము క్యాన్సర్ నిర్ధారణకు సంబంధించిన 'మమ్మోగ్రఫీ' క్లినికల్ పరీక్షలును ఉచితంగా నిర్వహించారు. కార్యక్రమంలో విశాఖపట్నం ఒమేగా ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్, ప్రముఖ రేడియేషన్, మెడికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ బెల్లాల రవిశంకర్ 'క్యాన్సర్' మీరు తెలుసుకోవాల్సిన విషయాలు' అనే అంశంపై ప్రత్యేక ప్రసంగం చేశారు. క్యాన్సర్ ప్రారంభదశలో గుర్తించడం ద్వారా ప్రాణాపాయం నుంచి ఎలా తప్పించుకోవచ్చో ఆయన వివరించారు. కార్యక్రమంలో మిమ్స్ యాజమాన్య ప్రతినిధులు, వివిధ విభాగాల అధిపతులు, వైద్యులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజా వ్యతిరేక ప్రభుత్వాన్ని సాగనంపేవరకు పోరాడుదాం



**గుర్ల, ఫిబ్రవరి7 మేజర్ న్యూస్ :** ప్రభుత్వ వైఫల్యాలు ను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందని మండల ఉపాధ్యక్షుడు తోట తిరుపతిరావు సూచించారు.మండలం లోని జమ్ము పేట గ్రామంలో వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీలు ఏర్పాటుపై శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ప్రజల్ని నట్టేట్లో ముంచిదందన్నారు. హామీలు అమలు చేయలేక డైవర్షన్ పాలిటిక్స్ చేస్తూ కాలయాపన చేస్తుందన్నారు. జగన్ ప్రభుత్వాని అనవసరంగా వదులుకుని తప్పు చేశామని ప్రజలు పశ్చాత్తాపం పడుతున్నారన్నారు. ఏ ఎన్నికలు జరిగినా వైసీపీకి అధికారం కట్టబెట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు.ఈ విషయాల్ని మరింత బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలన్నారు. గ్రామ కమిటీ కార్యవర్గ సభ్యులను ఈ సందర్భంగా ఆయన అభినందించారు. ఇకనుండి గ్రామ కమిటీలు నిరంతరం ప్రజల్లో ఉంటూ వైసిపి సిద్ధాంతాలు,లక్ష్యాలను ప్రజలకి చేరవేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కురినినెల్లి వరలక్ష్మి, పార్టీ గ్రామ సమన్వయ కర్త, సదానదపురం సర్పంచ్ రెడ్డి నారాయణప్పలనాయుడు పాల్గొన్నారు.

## యునైటెడ్ ఫ్యామిలీ, అక్షర ఆంధ్ర సర్వేలను ఎంపీడీఓ అకస్మిక తనిఖీ



**బాడంగి, ఫిబ్రవరి 7, (మేజర్ న్యూస్) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న యునైటెడ్ ఫ్యామిలీ సర్వే మరియు అక్షర ఆంధ్ర సర్వేల అమలును బాడంగి మండల పరిధిలో ఎంపీడీఓ ఎస్. రామకృష్ణ శనివారం అకస్మికంగా తనిఖీ చేశారు.మండలంలోని బాడంగి మరియు డొంకినవలస గ్రామ సచివాలయాల్లో క్షేత్రస్థాయిలో జరుగుతున్న సర్వే ప్రక్రియను ఆయన పరిశీలించారు.

ఈ సందర్భంగా ఎంపీడీఓ స్వయంగా ఇంటింటికి వెళ్లి ప్రజలతో మాట్లాడి, సర్వే వివరాల సేకరణ తీరును పరిశీలించారు. సర్వేలను కచ్చితత్వంతో, పూర్తిస్థాయి మరియు సరైన సమాచారంతో నిర్వహించాలని సచివాలయ సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రతి విభాగంలోనూ సమన్వయంతో పని చేసి, బాడంగి మండలాన్ని జిల్లాలో అగ్రస్థానంలో నిలిపేలా కృషి చేయాలని సూచించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో బాడంగి, డొంకినవలస గ్రామ సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## మామిడి సస్యరక్షణ చర్యలపై రైతులకు అవగాహన



**గుర్ల, ఫిబ్రవరి7, మేజర్ న్యూస్ :** మామిడి సస్యరక్షణ పై రైతులకు అవగాహనకలిగి ఉండాలని చీపురుపల్లి ఉద్యాన శాఖ అధికారి యం.అనూష తెలిపారు. చోడవరం గ్రామంలో మామిడి పంటపై రైతులకు శిక్షణా కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్య క్రమంలో మామిడి పంట యాజమాన్యంలో భాగంగా ఎరువులు మరియు సస్యరక్షణ చర్యలలో రైతులు చేపట్టవలిసిన చర్యలను, మామిడిలో ఫ్రూట్ కవర్ల వినియోగం వల్ల కలిగే లాభాలను డా. కె.రాధారాణి, ఉద్యాన శాస్త్రవేత్త, మామిడి పరిశోధన స్థానం, నూజివీడు తెలియజేశారు.అనంతరం వారు మామిడిసాగు మీద ప్రస్తుతం ఆచరణలో ఉన్న పద్ధతులపై ముఖాముఖి చర్చ జరిపి రైతులు సందేహాలు నివృత్తి చేసారు.ఉద్యాన అధికారి ఉద్యాన శాఖ ద్వారా ప్రభుత్వం రాయితీపై అందిస్తున్న పథకాలను తెలియజేశారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్, ఉద్యాన సహాయకులు రామకృష్ణ, శంకరరావు, తదితర సిబ్బంది, రైతు సోదరులు పాల్గొన్నారు.

## సీడ్ క్యాపిటల్ లబ్ధిదారులు ఆర్థికంగా ఎదగాలి : ఏపిడి కె.సావిత్రి



**బాడంగి, ఫిబ్రవరి7, మేజర్ న్యూస్ :** సీడ్ క్యాపిటల్ పథకం ద్వారా రుణాలు పొందిన లబ్ధిదారులు స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా ఎదగాలని వెలుగు ప్రాజెక్టు ఏపిడీ కె.సావిత్రి పిలుపునిచ్చారు. ఈమేరకు శనివారం బాడంగి వెలుగు మండల సమాఖ్య కార్యాలయంలో సీడ్ క్యాపిటల్ లబ్ధిదారులకు ఏపీఎం ఏ.రత్న కుమార్ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏపిడీ కె.సావిత్రి మాట్లాడుతూ సీడ్ క్యాపిటల్ రుణాలు పొందిన మహిళలు ఆహార ఉత్పత్తుల తయారీ ద్వారా ఆదాయం పొందాలని సూచించారు. అవసరమైతే యంత్రాలను కూడా వినియోగించుకోవాలని, ఇందుకోసం పి ఎం ఎఫ్ ఎం ఈ పథకం ద్వారా 35 శాతం సబ్సిడీతో రుణాలు పొందే అవకాశం ఉందని తెలిపారు.గ్రామాలకు మాత్రమే పరిమితం కాకుండా, తయారు చేసిన ఉత్పత్తులను మార్కెటింగ్ ద్వారా పట్టణాల్లో కూడా విక్రయించి వ్యాపారాలను మరింత విస్తరించుకోవాలని సూచించారు. ప్రతి మహిళ పారిశ్రామికవేత్తగా ఎదగాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు లింకేజి డీపీఎం జె.లక్ష్మనాయుడు, ఏపీఎం రత్న కుమార్, సీసీలు, వీవోలు, సీడ్ క్యాపిటల్ రుణాలు పొందిన లబ్ధిదారులు పాల్గొన్నారు.

## కోడూరులో పలు కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే బేబి నాయన



**బాడంగి, ఫిబ్రవరి 7 (మేజర్ న్యూస్) :** బాడంగి మండలంలోని కోడూరు గ్రామంలో ఎమ్మెల్యే బేబీ నాయన శనివారం పర్యటించి పలు కుటుంబాలను పరామర్శించారు. ఇటీవల అనారోగ్యంతో మరణించిన కూరాకుల అలివేలు, రెడ్డి సత్యవతి కుటుంబాలను ఆయన సాంత్వన పరచారు. ఈ సందర్భంగా ఆయా కుటుంబ సభ్యులను ఓదార్చిన ఎమ్మెల్యే, మృతుల ఫోటోలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. అదేవిధంగా, ఇటీవల శస్త్రచికిత్స చేయించుకుని కోలుకుంటున్న రెడ్డి మోహన్రావును కూడా ఎమ్మెల్యే బేబీ నాయన పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా పూర్తిగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు టిడిపి మండల అధ్యక్షులు తెంటురవిబాబు, పిఏ సిఎస్ చైర్మన్లు బొంతు త్రినాధ నాయుడు ఎల్ సత్యం గ్రామ ఎంపీటీసీ ప్రతినిధి మరిపి రమేష్, వార్డు మెంబర్ ఇప్పిలి రమేష్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి చౌడువాడ పంచాయతీ సొంతం











**పూసపాటిరేగ, ఫిబ్రవరి 7, మేజర్ న్యూస్ :** ఒకప్పుడు ఆ పంచాయతీ నిర్లక్ష్యానికి గురయ్యేది. మండలంలోనే మారుమూల పంచాయతీగా ముద్రపడిన ఆ పంచాయతీకి కనీస సౌకర్యాలైన తాగునీరు గాని, రహదారుల సౌకర్యం గాని ఉండేవి కావు. అటువంటి ఆ పంచాయతీలో ఇప్పుడు మౌలిక సదుపాయాల తో కూడిన వసతులు దర్శనం ఇవ్వడంతో ఆ పంచాయతీ అభివృద్ధిలో మేటిగా మారింది. ఆ పంచాయతీయే మండలంలోని చౌడువాడ పంచాయతీగా చెప్పవచ్చును. చింతపల్లి సాగర తీరానికి మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న మారుమూల పంచాయతీగా ముద్రపడిన చౌడువాడ గత పాలకుల నిర్లక్ష్యం వలన నిరాదరణకు గురైంది. ఆ పంచాయతీ లో సరైన రోడ్డు మార్గం గానీ, పంచాయితీకి చెందినవారు గుక్కుడి నీరు కోసం కూడా ఇబ్బందులు పడే పరిస్థితిలో ఉండేవి. చౌడువాడ పంచాయతీ కేంద్రంగా ఉన్న మధుర గ్రామాలైన కొణతాల పాలెం, కోనాయిపాలెం, రోలు చొప్పుడి, రీసిపేట, కృష్ణాపురం గ్రామాలు ఉన్నాయి. అయితే ఈ పంచాయతీలో విలువైన వనరులైన పర్వతాలు, పక్కన ఉన్న నది ప్రవాహం ఉన్నప్పటికీ అప్పటి నాయకులకు అనుమతులు లేని గ్రావెల్ తవ్వకాలు, నైటీ ప్రవాహకు నుంచి ఇసుక తరలింపు వంటి అఘాత్యాలు జరుగుతుండగా తప్ప అభివృద్ధి వైపు ఏమాత్రం శ్రద్ధ చూపలేకపోయారు. అయితే పంచాయితీ సారథ్యం వహిస్తున్న గ్రామ పెద్దలైన మంగం నాగబాబు, మాజీ సర్పంచ్ కొయ్య ఎల్లన్న రెడ్డి అతని సతీమణి అయిన ప్రస్తుత సర్పంచ్ కొయ్య సన్యాసమ్మ , రామస్వామి సహకారంతో పంచాయితీ అభివృద్ధికి శ్రీకారం చుట్టారు. ఒకప్పుడు చౌడువాడలో సరైన పంచాయతీ కార్యాలయం కూడా ఉండేది కాదు. దీన్ని దృష్టిలో ఉంచుకొని గ్రామ సచివాలయం మంజూరు కావడంతో 40 లక్షల వ్యయంతో మండలంలోని మొదట నిర్మించి అందుబాటులోకి తెచ్చారు. అదేవిధంగా రైతులకు ఏ చిన్న అవసరం వచ్చినా 14 కిలోమీటర్ల దూరంలో ఉన్న మండల కేంద్రమైన పూసపాటిరేగకు రైతుల పరిగెత్తే వారు. అదేవిధంగా విత్తనాలు కావలసిన, ఎరువులో అవసరమైన మండల కేంద్రానికి వెళ్లడం రైతులకు ఇబ్బందులతో కూడిన కష్టంగా విసుగెత్తు పోయేవారు. పరిస్థితి గమనించిన గ్రామ పెద్దలు నాగబాబు తన సహచర నాయకులతో మాట్లాడి వ్యవసాయ ఉత్పత్తుల కేంద్రం ఏర్పాటు చేయాలని తీర్మానించుకున్నారు. ఈయనతో మంజూరైన వ్యవసాయ ఉత్పత్తుల కేంద్రం నిధులు రూ.24.80 లక్షల మంజూరు కావడంతో స్థిర వేగంగా భవంతుని నిర్మించి ఈ కేంద్రం రైతులకు ఉపయోగపడేలా అందుబాటులోకి తీసుకువచ్చారు. ఫలితంగా వ్యవసాయ, ఉద్యానవన అధికార సిబ్బంది అందుబాటులో ఉంటూ రైతులకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తూ వస్తున్నారు. వీటితోపాటు నియోజకవర్గంలోనే ఎక్కడ ఏర్పాటు చేయని పాలసీతలైకరణ కేంద్రం కు కూడా రూ.15.74 లక్షలు నిధులు మంజూరు కావడంతో ఆ కేంద్రాన్ని కూడా నిర్మించి రైతులకు అందుబాటులోకి తీసుకురావడం ద్వారా పాల ఉత్పత్తులకు పాలసీతలీకరణ కేంద్రం గా మారింది. గతంలో ఈ మారుమూల పంచాయతీ అయిన చౌడువాడకు ఎటువంటి ఆరోగ్య సమస్యల తలెత్తిన, అదేవిధంగా గర్భిణీలు ఆసుపత్రికి వెళ్లాలన్నా ఎన్నో ఇబ్బందులు తలుతేవి ఒకప్పుడు రహదారి సమస్య కూడా ఉండే ఈ ప్రాంతం నేడు పక్కా తో ఆరు రోడ్లు గాను, అనుసంధాన సిసి రోడ్లు కూడా మారిపోవడంతో ఈ పంచాయతీలో ఉన్న గ్రామాలన్నీ సిమెంట్ రహదారులుగా దర్శనం ఇవ్వడమే కాకుండా రాకపోకల కూడా ఇబ్బందులు లేని పరిస్థితి ఏర్పడింది. ఈ పంచాయతీలో ఉన్న రీసిపేట గ్రామానికి ఒకప్పుడు కాలిబాట రహదారి కూడా ఉండేది కాదు అటువంటి గ్రామానికి సిసి రహదారిని నిర్మించడంతోపాటు రాకపోకలకు అంతరాయం లేకుండా రాచబాటుగా మారిపోవడం ఆ ప్రాంత వాసులు కూడా సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా చౌడువాడ నుంచి కోనాయిపాలెం గ్రామంతో పాటు కొణతాలపాలెం గ్రామానికి కూడా పక్కా రోడ్డు మార్గాలు ఉండడమే కాకుండా పలు సిసి రహదారులు కూడా నిర్మించడంతో రహదారుల మార్గం మరింత సులభతరంగా మారింది. అదేవిధంగా కొనాయిపాలెం గ్రామం నుంచి కూడా చింతపల్లికి గ్రామ పెద్దలైన నాగబాబు ఆర్థిక సహకారంతో మరో రోడ్డు నిర్మాణం కూడా చేపట్టేందుకు పునాదులు వేయడంతో చౌడువాడ, చింతపల్లి పంచాయతీల మధ్య మరింత అంతరం తగ్గి రహదారు మార్గాలు మరింత దగ్గరగా రూపాంతరం చెందాయి. ఇదే పంచాయతీకి గతంలో ఆరోగ్య ఉపకేంద్రం భవనం కూడా లేకపోవడంతో ఆరోగ్య సిబ్బంది ఎవరు ఈ మారుమూల పంచాయతీలో నివాసం ఉండేందుకు, విధులను నిర్వర్తించేందుకు ముందుకు వచ్చేవారు కాదు. పరిస్థితిని గమనించిన సర్పంచ్ సన్యాసమ్మ గ్రామ పెద్దలు కలిసి పంచాయతీకి మంజూరైన భారత నిర్మాణ సేవా కేంద్రం (ఆరోగ్య కేంద్రం) భవనానికి నిధులు మంజూరు కావడంతో ఆ భగవంతుని కూడా నాగబాబు ఆధ్వర్యంలో రామస్వామి భవంతి నిర్మాణానికి శ్రీకారం చుట్టడమే కాకుండా బవంత్ నిర్మాణాన్ని కూడా సర్వ వేగంగా చేపట్టి అందుబాటులోకి తీసుకువచ్చారు. ఇలా చేపట్టడం ద్వారా ఆరోగ్య సిబ్బంది ఆరోగ్యం ఉప కేంద్రంలో ఉంటూ సేవలను అందించడమే కాకుండా గర్భిణీలకు కూడా మెరుగైన సేవలు అందుతున్నాయి అన్న ఆశాభావాన్ని ఆ ప్రాంత వాసులు వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా ఒకప్పుడు తాగు నీకు కూడా ఇబ్బంది పడే ఈ పంచాయతీ లో ఉన్న కొణతాలపాలెం పక్కన ఉన్న గడ్డ వాగులో చలమల నీరు పట్టుకునేవారు, అంతేకాకుండా వర్షాల సమయంలో వర్షపు నీరును కూడా తాగి అనేక రోగాల భారీ నా పడేవారు. ఇప్పుడు జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటి కోలాయిలను ఏర్పాటు చేయడమే కాకుండా ప్రతి గ్రామంలోనూ ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక బోర్లను కూడా ఏర్పాటు చేస్తూ తాగునీటి ఇబ్బందులను లేకుండా చేయడం ద్వారా ప్రజలు స్వచ్ఛ జలాలను తాగుతూ ఆరోగ్య సంజీవనిగా భావిస్తూ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రజలు తమకు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ పంచాయతీని అభివృద్ధి పదంలో నడిపించిన విషయాన్ని సర్పంచ్ సత్యవతితో పాటు గ్రామ పెద్దలైన నాగబాబు, రామస్వామి మంగమ్మ హర్షత్రేకాలను వ్యక్తం చేస్తున్నారు.

## దళితుల సమస్యలు పరిష్కరించి న్యాయం చెయ్యండి



**చీపురుపల్లి ఫిబ్రవరి 7 (మేజర్ న్యూస్) :** దళితులకు జరుగుతున్న అన్యాయాలపై రాష్ట్ర ఎస్సీ కమిషన్ దృష్టి సారించి పరిష్కరించాలని దళిత సంఘాల నాయకులు రాష్ట్ర షెడ్యూల్ కులాల కమిషన్ సభ్యుడు రావాడ సీతారాంని కోరారు. మండల పరిషత్తు కార్యాలయంలో శనివారం ఆయనికి వినత పత్రాలు అందజేశారు. చీపురుపల్లి నియోజకవర్గ పరిధిలోని దళితులకు అనేక చోట్ల కుల వివక్షత పేరుతో జరుగుతున్న దాడులను కనీసం అధికారులు పట్టించుకోవడంలేదని పలువురు ఫిర్యాదు చేశారు. నియోజకవర్గ ప్రధాన కేంద్రంలో సోషల్ వెల్ఫేర్ కు సంబంధించి 16 సెంట్లు భూమిని ఆక్రమించుకొని అన్యక్రాంతంగా అనుభవిస్తున్నారని దీనిపైన పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోవడం లేదంటూ దళిత సంఘాల నాయకులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. అంతేకాకుండా దళిత నిరుద్యోగులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లేకుండా కష్టాలు ఎదుర్కొంటున్నప్పటికీ ఎటువంటి అవకాశాలు కల్పించలేదంటూ పలువురు ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. చీపురుపల్లి పట్టణంలోని అంబేద్కర్ భవనం కొరకు కేటాయించిన స్థలాన్ని సైతం కొంతమంది కబ్జాదారులు వశపరచుకోవడానికి విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారంటూ ఫిర్యాదులో పేర్కొన్నారు. జిల్లా సామాజిక న్యాయ ఉద్యమ వేదిక కన్వీనర్ గంటాన అప్పారావు, దళిత సంఘాల ప్రతినిధి మిరియాల కృష్ణారావు సారాధ్యంలో పలువురు దళితులు కమిషన్ సభ్యులు దృష్టికి సమస్యలను తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రేగాన రామారావు, జనసేన నాయకులు విసినగిరి శ్రీనివాసరావు, ఎంపీడీవో ఐ సురేష్, తహసిల్దార్ డి ధర్మరాజు, ఏవో ప్రవీణ్ కుమార్, పాల్గొన్నారు.

## మేమున్నామని.. నీకేం కాదని..ధైర్యం చెప్పి..!

### బాల్యమిత్రుడికి తోటి స్నేహితులు అపన్నహస్తం
### ఏభైవేల రూపాయలు ఆర్థికసాయం
### పరిమళించిన మానవత్వంపై సర్వత్రా ప్రశంసలు



**మెరకముడిదాం ఫిబ్రవరి 7 (మేజర్ న్యూస్) :** ఉరుకుల పరుగుల నేటి సమాజంలో ఎవరికి ఎవరూ ఏమీకాని ఈ రోజుల్లో కష్టాల్లో ఉన్న బాల్యమిత్రుడికి తామున్నామని ఏభై వేల రూపాయలు అపన్నహస్తం అందించి పరిమళించిన మానవత్వానికి ప్రతీకగా నిలిచారు చింతలూరి. మురళీ మోహన్ తాలుక బాల్య స్నేహితులు. తాడ్డి. సన్యాసినాయుడు మాజీ ఎంపీపీ, టివివి దుర్గాప్రసాద్, తాడ్డి రమేష్, నాజాన మహేష్, గణపతి శర్మ, రెడ్డి. రామానాయుడు, ముప్పిడి. హరి, సారంపాటి. రామారావు, నాగరాజు, శెట్టి. షణ్ము కేశవరావు, కుడుముల. రామకృష్ణ కె. జనార్ధన్, శెట్టి. రాము వి. నాగరాజు, పిన్నింటి. సన్యాసినాయుడు లు. కుల, మత, ప్రాంతీయ విభేదాలు లేకుండా ఆపదలో ఉన్నవారికి నిస్వార్ధంగా సహాయం చేస్తూ, కష్టాల్లో ఉన్నవారికి దారి చూపే ఉన్నతమైన వ్యక్తిత్వముతో ఇతరులకు మేలు చేయడం ద్వారా తన ఉనికికి అర్థం కల్పించారు. బాల్య మిత్రునికి తాము చేస్తున్న ఆర్షిక సహాయం నకు ఎటువంటి ప్రతిఫలం ఆశించకుండా ఆపదలో ఉన్న మురళీ మోహన్ అయిన తమ స్నేహితున్ని ఆదుకొని మానవత్వాన్ని చాటుకున్న గర్భాం ఉన్నత పాఠశాల 1992 సంవత్సరం 10వ తరగతి చదువుకున్న విద్యార్థులును అభినందించాలి. వివరాల్లోకి వెళ్తే మెరకముడిదాం మండలం బుదరాయవలస గ్రామానికి చెందిన చింతలూరి. మురళీమోహన్ ఇదే మండలంలోని గర్భాశీ హైస్కూలు 1992 బ్యాచ్ పూర్వవిద్యార్థి. ఈయన ఇటీవల గత జనవరి 15 న గర్భాశీ జంక్షన్లో రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. తీవ్రంగా గాయపడిన మురళీమోహన్ ను కుటుంబ సభ్యులు విశాఖలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చేర్పించగా, కొన్నాళ్లపాటు మృత్యువుతో పోరాడి అదృష్టవశాత్తూ ప్రాణాపాయం నుంచి బైటపడి కొద్దిరోజుల క్రితమే క్షేమంగా ఇంటికి చేరుకున్నారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సమయంలో అక్కడకువెళ్లి పరామర్శించి ధైర్యం చెప్పి, ఆ తర్వాత కూడా పరిస్థితిని ఎప్పటికప్పుడు వాకబు చేస్తూ వస్తున్న పూర్వ విద్యార్థులు ఇటీవల డిశ్చార్జ్ అయిన మురళీమోహన్ ఇంటికి వెళ్లి , శనివారం మాజీ ఎంపీపీ తాడ్డి సన్యాసినాయుడు, టీవీవీ దుర్గాప్రసాద్, తాడ్డి రమేష్, నాజాన. మహేష్, ఎ.గణపతి శర్మ, రెడ్డి. రామూనాయుడు, ముప్పిడి. హరి, సారంపాటి. రామారావు, వి. నాగరాజు తదితర తోటి పూర్వ విద్యార్థులు, స్నేహితులు కలిసి మరోసారి పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వీరంతా కలసి పోగు చేసిన ఏభైవేల రూపాయలును మురళీమోహన్‌కు అందజేసి స్నేహానికి నిర్వచనంగా నిలిచారు. బాల్యమిత్రులు, స్నేహితుల ఔదార్యానికి మురళీమోహన్ మురిసి పోయారు. వారికి వినమ్రంగా కృతజ్ఞతలు తెలిపారు. కష్టకాలంలో స్నేహితుడికి అండగా నిలిచిన వీరందరినీ స్థానికులు వేనోళ్ల ప్రశంసిస్తున్నారు. అయినవారిని, ఆప్తులను సైతం పట్టించుకోని నేటి స్వార్ధపూరిత ప్రపంచంలో స్నేహితునికి అపన్నహస్తం అందించి ఆదర్శంగా నిలిచారని కొనియాడుతున్నారు.

## గ్రంధాలయాలకు పూర్వవైభవం కోసం కృషి చేయాలి



**విజయనగరం టౌన్, ఫిబ్రవరి 9, మేజర్ న్యూస్ :** విజయనగరం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా నియమితులైన డొంకాడ బాలకృష్ణను ఆంధ్ర ప్రదేశ్ గ్రంథాలయ సంఘం విజయనగరం జిల్లా శాఖ అధ్యక్షులు సముద్రాల గురు ప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనతో మాట్లాడుతూ గురజాడ పేరుతో గల జిల్లా కేంద్ర గ్రంథాలయానికి పూర్వ వైభవం తేవాలని, జిల్లా వ్యాప్తంగా గ్రంథాలయాలలో విద్యార్థులు చదువుకు నేందుకు మంచి పుస్తకాలతో పాటు మరింత మెరుగైన సేవలు అందించా లని కోరారు. ఈ సందర్భంగా చైర్మన్‌ను సత్కరించారు.

## నగరపంచాయతీలో తాగునీటి పైప్ లైన్ మరమ్మతుకు చర్యలు



**నెల్లిమర్ల, ఫిబ్రవరి 7 (మేజర్ న్యూస్) :** నెల్లిమర్ల నగరపంచాయతీ 5, 6, 7, 8, 9,10 వార్డులకు తాగునీటి సరఫరా చేసే పైప్‌లైన్ దెబ్బతినడంతో, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా వెంటనే చర్యలు చేపట్టారు. ఎమ్మెల్యే లోకం నాగ మాధవి ఆదేశాల మేరకు నగరపంచాయతీ జనసేన యువజన విభాగం అధ్యక్షులు అప్పికొండ రవికుమార్ సంఘటన స్థలానికి చేరుకుని, ఏఈ, మున్సిపల్ సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ మరమ్మత్తు పనులను వేగవంతం చేస్తున్నారు. వేసవి కాలం సమీపిస్తున్నందున తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రజలకు నిరంతర నీటి సరఫరా అందేలా అధికారులతో పర్యవేక్షణ కొనసాగుతోంది. పైప్‌లైన్ మరమ్మత్తు పనులు త్వరితగతిన పూర్తి చేసి, నీటి సరఫరా సజావుగా కొనసాగించేలా చర్యలు తీసుకుంటున్నారు. అప్పికొండ రవికుమార్ మాట్లాడుతూ, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తక్షణ చర్యలు తీసుకోవడం తమ బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. ఎమ్మెల్యే లోకం నాగ మాధవి నాయకత్వంలో ప్రజా సమస్యల పరిష్కారమవుతున్నాయని చెప్పారు.

## పార్టీ బలోపేతమే లక్ష్యం

### మంత్రి లోకేష్‌ను కలిసిన కొప్పుల వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ అప్పలనాయుడు



**బాడంగి, ఫిబ్రవరి 7, మేజర్ న్యూస్ :** మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో రాష్ట్ర మంత్రి నారా లోకేష్‌ను రాష్ట్ర కొప్పుల వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ కొల్లి అప్పలనాయుడు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా విజయనగరం జిల్లాలో తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేయడానికి చేపట్టాల్సిన కార్యాచరణపై విస్తృతంగా చర్చించారు. ప్రత్యేకంగా బూత్ స్థాయిలో పార్టీ నిర్మాణాన్ని పటిష్టం చేయడం, కార్యకర్తల భాగస్వామ్యాన్ని పెంపొందించడం, ప్రజల్లో పార్టీ కార్యక్రమాలను సమర్థవంతంగా తీసుకెళ్లే విధానాలపై మంత్రి లోకేష్‌తో అభిప్రాయాలు పంచుకున్నారు. గ్రామ స్థాయిలో పార్టీని మరింత బలంగా నిలబెట్టేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సవివరంగా చర్చ జరిగింది. ఈ సందర్భంగా విజయనగరం జిల్లాలో అమలవుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలు తీరుతెన్నులు, వాటి ద్వారా ప్రజలకు కలుగుతున్న ప్రయోజనాలపై మంత్రి లోకేష్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేలా పార్టీ నేతలు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పార్టీ కార్యకర్తల యోగక్షేమాలు, వారి సమస్యలు, భవిష్యత్ కార్యాచరణపై కూడా చర్చ జరగ్గా, జిల్లాలో పార్టీని ప్రజలకు మరింత దగ్గర చేయడంలో కార్యకర్తల పాత్ర కీలకమని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు. పార్టీ బలోపేతమే లక్ష్యంగా జిల్లాలో కార్యాచరణను మరింత చురుగ్గా నిర్వహించేందుకు తగిన సూచనలు, మార్గదర్శకాలను మంత్రి లోకేష్ ఈ సందర్భంగా అందించారు అని కొల్లి అప్పలనాయుడు సూర్య ప్రతినిధికి చరవాణి ద్వారా తెలిపారు.

## గ్రామ సచివాలయంలో యూనిఫైడ్ సర్వేలను పరిశీలించిన ఎంపిడిఓ రవికుమార్



**బొబ్బిలి, ఫిబ్రవరి 07: మేజర్ న్యూస్ :** బొబ్బిలి మండలంలో కోమటిపల్లి, కలవరాయి గ్రామంలో యూనిఫాడ్ సర్వే లను ఎంపిడిఓ పి రవికుమార్, డిప్యూటీ ఎంపిడిఓ అల్లు భాస్కర రావు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వేలను సకాలంలో పూర్తి చేయాలని తెలిపారు. సర్వేలపై అలసత్వం వహిస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# ఎల్.కోట మండల సర్వ సభ్య సమావేశంలో పలు సమస్యలపై చర్చ



**లక్క వరపు కోట ఫిబ్రవరి 7 (మేజర్ న్యూస్) :** అక్కవరపుకోట మండల సర్వసభ్య సమావేశం శనివారం ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వాడి వేడిగా జరిగింది ఇంచార్జి ఎంపీడీవో దొర గత సమావేశం జరిగింది మండల ప్రగతిని సభకు తెలియజేయగా ఈ సమావేశంలో పాల్గొన్న అధికారులను ఎంపీటీసీ సభ్యులు సర్పంచులు తమ గ్రామ సమస్యలపై ప్రశ్నలు అడిగారు ముఖ్యంగా చందులూరు ఎంపీటీసీ ఎడ్ల కిషోర్ గ్రామంలో రైతులకు సాగునీరు అందించే కాలువపై ఆక్రమణ జరిగి రిటైనింగ్ వాళ్ళు అడ్డంగా కట్టుబడి జరిగిందని ఇరిగేషన్ ఏఈని ప్రశ్నించగా ఆయన సరైన సమాధానం చెప్పకపోవడంతో సభలో గందరగోళం నెలకొంది దీనిపై సభాధ్యక్షులు ఎంపీపీ కల్పించుకొని మాట్లాడి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించడం జరిగింది అలాగే రేగ ఎంపీటీసీ గణపతి తమ గ్రామం గుండా వెళ్లే ఆర్ అండ్ బి రోడ్డు తుప్పలతో చెట్ల కొమ్మలతో రాకపోకలకు ఇబ్బందిగా ఉన్నదని వెంటనే ఈ సమస్యను పరిష్కరించాలని అలాగే బడి బస్సు ఒకటే తమ గ్రామాలకు వచ్చి వెళ్తుందని ప్రయాణికులు నిమిత్తం ఆ బస్సు ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు అలాగే ఉపాధి హామీ పనులు ప్రారంభం నిమిత్తం ఉపాధి హామీ ఏపీ విజయలక్ష్మి తామరపెల్లి సర్పంచ్ పలు ప్రశ్నలు ఆమె సమస్య పరిష్కారానికి గ్రామానికి గ్రామానికి వచ్చి ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతాను అని తెలిపారు అలాగే ఆర్టీసీ బస్సులు స్టాపులు వద్ద కాకుండా ముందుకి వెనక్కి ఆపుతూ ప్రయాణికులకు ఇబ్బంది కలిగిస్తున్నారని బస్సులను వేగంగా నడుపుతూ వాహనదారులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఈ విషయం ఆర్ టీ సి డ్రైవర్ ల ద్రుష్టి కి అధికారులు తీసుకొని వెళ్ళాలి అని అన్నారు ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు పెట్టినా ఆ బస్సు ఎక్కించుకొని వెళ్లే లా బస్ ఉద్యోగులు ప్రవర్తించడం లేదని ఎంపీపీ గేదెల అన్నారు పెండింగ్ బిల్లులు కొత్త పనుల పైన ప్రతి పాదనలు తదితర విషయాలు పైన సభలో చర్చ జరిగింది వైస్ ఎంపీపీ అవాల శ్యామల మాట్లాడుతూ ప్రతి మూడు నెలలకు ఒక సారి ఈ సమావేశం జరుగుతుంది అని అయినా అవే సమస్యల పరిష్కారం కాకుండా సభ ద్రుష్టి కి రావడం ద్వారా ఆయా అధికారులు పని తీరు తెలుస్తుంది అని ఇలా సమస్యలు పెండింగ్ లో ఉండి పోతే ఈ సభ పెట్టి ఏమి లాభం అని ఆవేదన వ్యక్తం చేశారు. సర్పంచ్‌లకు ఇదే చివరి సభ కావడం తో ఎలక్షన్‌లు జరిగి అందరికి మంచి జరగాలి అని ఎంపీపీ కోరుకుంటున్నట్లు తెలిపారు సభలో సభ్యులు ఆయా గ్రామాల తరుపున మాత్రమే సమస్యలు ప్రస్తావన చేస్తారు తప్పితే వ్యక్తి గతం గా అధికారుల పై ఎటువంటి కక్ష ఉండదు అన్నారు అందరు కలిసి కట్టుగా పని చేస్తేనే ప్రజల సమస్యలకు పరిష్కారం దొరుకుతుంది అన్నారు ఈ కార్యక్రమం మార్కెట్ కమిటీ చైర్మన్ సిఎచ్ మల్లు నాయుడు వైస్ ఎంపీపీ అవాల శ్యామల శ్రీను రాజు ఆయా గ్రామాల సర్పంచ్‌లు ఎంపీటీసిలు అన్ని శాఖల మండల అధికారులు పాల్గొన్నారు.

## అన్నింటా ఫస్ట్.. ఆ కార్యదర్శే బెస్ట్.!

### – పంచాయతీ రాజ్ కమీషనర్ కృష్ణ తేజ ప్రశంసలు.!



**మెరకముడిదాం ఫిబ్రవరి 7 (మేజర్ న్యూస్) :** మెరకముడిదాం మండలం భీమవరం గ్రామ పంచాయతీ కార్యదర్శి జె.మురళీ కృష్ణ రాష్ట్ర పంచాయతీ రాజ్ కమీషనర్ వి.ఆర్ కృష్ణ తేజ మైలవరపు ఐఏయస్ వారిచే ప్రశంసలు అందుకున్నారు. శుక్రవారం విజయనగరం యస్.కన్వెన్షన్ సెంటర్లో జరిగిన కార్య క్రమంలో రాష్ట్ర పంచాయితీ రాజ్ కమిషనర్ కృష్ణ తేజ భీమవరం కార్యదర్శిగా ఉన్న జె.మురళీ కృష్ణకు ప్రశంసా పత్రం అందజేశారు. ఇంటి పన్నులు శత శాతం పూర్తి చేసేందుకు గానూ, పన్నేతర వసూళ్లు శత శాతం పూర్తి చేసుకుని జిల్లాలోనే మొదటి స్థానం లో నిలిచినందుకు ఈ ప్రశంసలు అందుకున్నట్లు మురళీ కృష్ణ శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. పారిశుధ్యం నిర్వహణ పై ప్రజల నుంచి తీసుకున్న ప్రజాభిప్రాయ సేకరణ ఐవిఆర్‌యస్ కాల్స్‌లో కూడా నూటికి నూరు శాతం పాజిటివ్‌గా వచ్చినందుకు కూడా ప్రసంసించడం జరిగిందన్నారు.

సాక్షాత్తు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనర్ కృష్ణ తేజతో ప్రశంసలు అందుకున్న భీమవరం కార్యదర్శి, అభివృద్ధి అధికారి మురళీకృష్ణను మండల అభివృద్ధి అధికారి గొర్లె భాస్కర రావు అభినందిస్తూ మిగిలిన పిడిఓలు కూడా ఇదే విధంగా పనిచేస్తూ మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని కోరారు. అన్ని సర్వేలు లో కూడా మొదటి స్థానంలో ఉండేవిధంగా కార్య దర్శులు అందరూ పని చేయాలని అన్నారు. జిల్లా సమావేంలో మెరకముడిదాం మండలశీ, భీమవరంలో పని చేస్తున్న కార్యదర్శి ప్రశంసలు పొందడం అభినందనీయమని, చాలా సంతోషంగా ఉందని మండల పరిషత్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సుధాకర్ పట్నాయిక్ అన్నారు. మండల పరిషత్ కార్యాలయం సిబ్బంది, పంచాయతీ అభివృద్ధి అధికారులు మురళీకృష్ణను అభినందించారు.

## నేడు భోగాపురంలో.. భూసమీకరణ వ్యతిరేక పోరాట వేదిక



**భోగాపురం, ఫిబ్రవరి 8, మేజర్ న్యూస్ :** భోగాపురంలో అన్నదాతల ఆక్రందనలను జిల్లా రాష్ట్ర సరిహద్దులే కాకుండా దేశవ్యాప్త పోరాటాల్లో ఒకటిగా ఉండాలని.. మా భూములను కాపాడుకోవడానికి అందరి మద్దతు అవసరం అంటూ భూ సమీకరణ వ్యతిరేక పోరాట వేదిక కార్యక్రమాన్ని నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేపట్టనున్నారు. సమైక్యగళం విప్పుతూ భూముల మీద బ్రతికే మాకు వాటిని కాపాడుకోవడం కోసం ఎంతటి త్యాగానికైనా సిద్ధపడతామన్నది ఈ వేదిక ముఖ్య ఉద్దేశం. ఇప్పటికే విమానాశ్రయానికి వేల ఎకరాలను తీసుకున్న ప్రభుత్వం మళ్లీ మిగిలిన భూములు తీసుకునేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలను తప్పుపడుతూ ఈ వేదిక నిరంతరం ఉంటుందంటూ రైతులు పేర్కొంటున్నారు. దీనికి అన్ని వర్గాల నుంచి పూర్తిస్థాయి మద్దతు తీసుకుంటూ కార్యక్రమాన్ని చేపడుతున్నామని రైతులు చెబుతున్నారు.

## దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలి : సీఐటీయు నాయకుడు బలసా శ్రీను



**రామభద్రపురం, ఫిబ్రవరి 7(మేజర్ న్యూస్) :** కేంద్రప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక, కార్మిక విధానాలకు నిరసనగా ఈ నెల 12న జరగనున్న దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని జిల్లా సీఐటీయు నాయకుడు బలసా శ్రీనివాసరావు కోరారు. మండల పరిధిలోని ముచ్చర్లవలస అంగన్వాడీ కేంద్రం వద్ద శనివారం పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పోరేట్ వ్యవస్థలకు తొత్తులుగా మారుతున్న బీజేపీ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాల్సిన ఆవశ్యకత ఉందని అన్నారు. కేంద్రంలో ఉన్న నరేంద్రమోడీ అధికారంలోకి వచ్చిననాటి నుంచి కార్మికులకు ఇబ్బందులకు గురిచేసే లేబర్ కోడ్స్ను తెచ్చారని అన్నారు. అలాగే ఉపాధిహామి పథకాన్ని నీరుగార్చి వేతనదారులకు ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. కొత్త చట్టం పేరుతో గ్రామీణ ఉపాధిహామి పథకంలో గతంలో 90 శాతం నిధులు కేంద్రం ఇస్తే 10 శాతం రాష్ట్రాలు భరించాయని, ఇప్పుడు ఈ కొత్త చట్టంలో 60 శాతం మాత్రమే కేం ద్రం విడుదల చేస్తుందని, మిగతా 40 శాతం రాష్ట్రాలు భరించేలా చట్టం చేస్తున్నారని అన్నారు. మహాత్మాగాంధీ పేరును కూడా ఈ ప్రభుత్వం తీసివేయడం అన్యాయమని అన్నారు.

## అంతర్జాతీయ వేదికలపై ప్రకృతి వ్యవసాయ ప్రతినిధిగా ఎంపికైన జిల్లా మహిళ

### – అభినందించిన జిల్లా కలెక్టర్



**పార్వతీపురం, ఫిబ్రవరి 7 (మేజర్ న్యూస్) :** అంతర్జాతీయ వేదికలపై ప్రకృతి వ్యవసాయ ప్రతినిధిగా ఎంపికైన మన్యం జిల్లా దురుబిలి గ్రామానికి చెందిన ఆరిక నరసమ్మను జిల్లా కలెక్టర్ డా.ఎన్. ప్రభాకర రెడ్డి శనివారం అభినందించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రస్తుతం 611 మంది రైతు శాస్త్రవేత్త విద్యార్థులు మరియు 350 మంది మెంటర్లు పాల్గొననుండగా, అందులో జిల్లా వాసి పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. ప్రకృతి వ్యవసాయ రైతులు జర్మనీ కేంద్రంగా యూరప్‌లోని ఏడు దేశాల్లో 30 రోజుల అధ్యయన పర్యటనకు ఎంపికయ్యారు. ఈ పర్యటనను ఫౌండేషన్ ఆన్ ఫ్యూచర్ ఫార్మింగ్, బెర్లిన్ నిర్వహిస్తోంది. ఈ పర్యటనలో వారు 2000 చదరపు మీటర్ల గ్లోబల్ ఫీల్డ్ మోడల్, సేంద్రీయ వ్యవసాయ క్షేత్రాలు, పరిశోధనా సంస్థలు, విధాన నిర్ణయకర్తలతో పరస్పర చర్చల్లో పాల్గొననున్నారు.

## ఆసుపత్రి రహదారి పున రుద్ధరించండి



**పాలకొండ, మేజర్ న్యూస్ :** స్థానిక ఏరియా ఆసుపత్రి దక్షిణ దిక్కున దాదాపు 50 సంవత్సరాల నుండి ఉన్నటువంటి రహదారిని మూసి వేయ కుండా పునరుద్ధరణ కొనసాగించాలని కోరుతూ నీలమ్మ నగర్, ఆంజనేయ నగర్, టీచర్స్ కాలనీ వాసులు శనివారం ఆసుపత్రిలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆసుపత్రిలో కరోనా సమయంతో అర్ధాంతరంగా మూసిపేసినటువంటి దక్షిణ దిక్కున గత 50 సంవత్సరాలుగా ఉన్న రోడ్డును మూసివేయడం వలన నిత్యం ఆసుపత్రికి వచ్చేటటు వంటి రోగులు, పాదచారులు, మహిళలు నానావస్థలు గురవుతూ నిత్యం దోరకలు నుండి ప్రయాణం కొనసాగించే పరిస్థితి ఉంది. అలాగే అత్యవసర సేవ అయిన 108" ఆసుపత్రికి రావడానికి చెరువు గట్టు పైనుండి దాదాపు 12. కి.మీ. పై బడి అదనపు ప్రయాణం వలన అత్యవసర పరిస్థితు లలో ఉన్న రోగులుకు సకాలంలో వైద్యం అందక చాలా ఇబ్బందులుకు గురవుతున్నారు. ఇప్పుడు హాస్పిటల్ శాశ్వత ప్రాతిపదికన నిర్మాణం చేపడుతున్న ప్రహరీ గోడ దక్షిణ దిక్కున గల రహదారిని కొనసాగించి ప్రజలకు, పాదచారులకు, రోగులకు ముఖ్యంగా 108 వాహనంనకు మేలు చేకూరే విధంగా తగు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమం లో 4వ వార్డు కౌన్సిలర్ కోరికాన గంగు నాయుడు, ముంజెటి ఈశ్వరరావు, మారడాన సంపత్ కుమార్, విజయభాస్కర్, వావిలాపల్లి గోవిందరావు, తమ్మినాయుడు, సింహాచలం, శ్రీరామమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## సరదా చదువులు 446వ వీడియో ఆవిష్కరణ



**పాలకొండ, మేజర్ న్యూస్ :** విద్యార్థుల మేధో వికాసానికి ఉపాధ్యాయులు మారడాన సంపత్ కుమార్ రూపొందించిన 'సరదా చదువులు' కార్యక్రమం ఎంతగానో దోహద పడు తోందని వక్తలు కొనియాడారు. శనివారం మండల విద్యాశాఖధికారి-2 ఆనందరావు 446వ వీడియోను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్లు రత్నాకరరావు, భాస్కరరావు, ఈశ్వరరావు, మురళి, రవిప్రసాద్, సుధారాణి, రామారావు, నాగమణి, సి.ఎమ్.ఆర్.టిలు పాల్గొన్నారు. కన్వీనర్ మరడాన సంపత్ కుమార్ ఆధ్వర్యంలో రూపొందుతున్న ఈ వీడియోలు విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని, మరిన్ని వినూత్న వీడియోలు తీసుకురావాలని కోరుతూ బృందాన్ని అభినందించారు.

# ఆర్ అండ్ బి ఆక్వైరీ చేసిన స్థలంలలో ప్రధాన రహదారి విస్తరణ పనులు చేపట్టాల్సిందే..!

– 1974లో రోడ్లు భవనాల శాఖ105 అడుగులు కొనుగోలు చేసింది – ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమణదారుల వద్ద విడిచిపెట్టి, రహదారి వెడల్పు కుదించడం ఎందుకు.? – ఆర్ అండ్ బి శాఖ పనులు , ఐటీడీకి ఏలా అప్పగిస్తారు.? – మండల సర్వసభ్య సమావేశంలో జడ్పిటిసి మావుడి శ్రీనివాసరావు అధికారులపై ధ్వజం – ఆర్ అండ్ బి శాఖ ఆక్వైరీ చేసిన పూర్తి స్థలాన్ని అప్పగిస్తేనే పనులు చేపడతాం.. – ఐటీడీఏ జెఈ సత్యన్నారాయణ సభలో వెల్లడి – దీనిపై తీర్మానం చేసి కలెక్టర్, ఆర్అండ్బి ఎస్ఈకి పంపాలని జడ్పిటిసి సూచన





**మక్కువ, ఫిబ్రవరి 7, (మేజర్ న్యూస్) :** రోడ్లు భవనాల శాఖ 1974లో రైతుల నుండి రోడ్డు అవసరాల నిమిత్తం ఆక్వైరీ చేసిన 105 అడుగుల విస్తీర్ణంలో ప్రస్తుతం చేపడుతున్న మక్కువ ప్రధాన రహదారి విస్తీర్ణ పనులు చేపట్టాల్సిందేనని మక్కువ మండల జడ్పిటిసి , వైసిపి కార్యదర్శి మావుడి శ్రీనివాసరావు అధికారులను డిమాండ్ చేశారు. శనివారం మండల అధ్యక్షురాలు మ్రి పారమ్మ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం మండల పరిషత్ కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశంలో భాగంగా మక్కువ తాహాసిల్దార్ కె భరత్ కుమార్ మాట్లాడుతూ.. ప్రధాన రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్న నేపథ్యంలో ఆక్రమణదారులకు నోటీసులు జారీ చేయడం జరుగుతుందని సభలో తెలియపరిచారు. ఇందుకు స్పందించిన మక్కువ జడ్పిటిసి, వైఎస్ఆర్సిపి కార్యదర్శి మావుడి శ్రీనివాసరావు మాట్లాడుతూ... ఆక్రమంలో ఉన్న మొత్తం ప్రభుత్వ భూమిని సేకరించి రోడ్డు విస్తీర్ణ పనులకు ఉపయోగించాల్సిందేనని డిమాండ్ చేశారు. శనివారం నాడే మంజూరైన 2.65 కోట్ల రూపాయల ఐటీడీఏ నిధులతో రోడ్డు విస్తరణ పనులకు మంత్రి గుమ్మడి సంధ్యారాణి శంకుస్థాపన చేసిన కొద్దిసేపట్లోనే.. మక్కువ మండల సర్వసభ్య సమావేశంలో ప్రధాన రహదారి విస్తరణపై రగడ జరగడం ప్రత్యేకత సంతరించుకుంది. రోడ్లు భవనాలకు చెందిన పనులను ఐటిడిఏ ఏలా చేపడుతుందని.? ఇందుకు సంబంధించిన ఆదేశాలు ఏమైనా ఉన్నాయా అంటూ సమావేశానికి హాజరైన ఐటీడీఏ జెఈ సత్యనారాయణ ను జడ్పిటిసి సభ్యులు ప్రశ్నించారు.? ప్రధాన రహదారి పనులకు సంబంధించి ఏ విధమైన బిడ్ ప్రారంభించకుండా శంకుస్థాపనలు ఏలా చేస్తారు. మంత్రిని మీరు తప్పు దోవ పట్టించడం సమంజసం కాదని ఐటిడిఏ, జెఈని ఆయన నిలదీశారు. బిడ్ ఓపెన్ కాని విషయం వాస్తవమేనని జెఈ సభలు అంగీకరించారు. మక్కువ ప్రధాన రహదారి పనుల అభివృద్ధికి గతంలోనే తాము నిధులు మంజూరు చేయించడం జరిగింది. పనులు జరగలేదు. ప్రస్తుతం జరుగుతున్న ప్రధాన రహదారి విస్తరణ పనులకు తాము వ్యతిరేకం కాదు. అభివృద్ధి జరగడం తాము స్వాగతిస్తున్నాము. ప్రధాన రహదారి విస్తరణ అభివృద్ధి చేయడానికి తామంతా సహకరిస్తాం. కానీ ప్రభుత్వ కొనుగోలు చేసిన స్థలాన్ని ఆక్రమణదారుల వద్ద నుండి స్వాధీనం చేసుకోకుండా విస్తరణ పనులు చేపట్ట ఎంతవరకు భావ్యమని ఆయన తన మనోగతాన్ని అధికారులకు తెలియపరిచారు. అయితే రహదారి అభివృద్ధికి సంబంధించి టెండర్ ప్రక్రియ పూర్తయిన బిడ్ ఓపెన్ చేశారా.? టెండర్ ప్రక్రియ నిర్వహించారా.? పనులు చేపడుతున్న కాంట్రాక్టర్ ఎవరు.? ఎంత మేరకు పనులు చేపడతారు.? ఆర్ అండ్ బి పరిధిలో ఉన్న రహదారి పనులు, ఐటిడిఏ చేపట్టవచ్చునా.? అని అక్కడే ఉన్న ఐటీడీఏ జెఈ పైని ప్రశ్నించారు.? ఆర్ అండ్ బి కొననుగోళ్లు చేసిన పూర్తి విస్తరణ మేరకు ప్రధాన రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని ఈ సందర్భంగా జడ్పిటిసి డిమాండ్ చేశారు. ఈ క్రమంలో నా భవనం కూడా ఉంది. అందులో కొంతమేరకు తాను కోల్పోవాల్సి వస్తుంది. అయినప్పటికీ ఆర్ అండ్ బి స్థలం ఉన్నంత మేరకు విస్తరణ పనులు చేపట్టాలని ఈ సందర్భంగా ఈ డిమాండ్ చేశారు. ఆర్ అండ్ బి తమకు పూర్తి విస్తీర్ణం మేరకు ఆక్రమణ స్థలాన్ని అప్పగిస్తేనే.? రోడ్డు పనులు చేపడతామని ఐటీడీఏ, ఏఈ సత్యనారాయణ సభలో స్పష్టం చేశారు. ప్రభుత్వ స్థలం ఎంత మేరకు ఆక్రమణ జరిగిందన్న దానిపై సమగ్రంగా రెవిన్యూ , ఆర్ అండ్ బి సర్వే నిర్వహించాలని ఈ సందర్భంగా జడ్పిటిసి సభ్యులు మావుడి శ్రీనువాసరావు కోరారు. ఈ సర్వసభ్య సమావేశానికి అన్ని శాఖల అధికారులతో పాటు మండలంలో గల సర్పంచులు ఎంపీటీసీలు హాజరైనారు.

## ప్రాజెక్టుల నిధుల సాధనకై జరుగు ధర్నాను జయప్రదం చేయండి : ఏపీ రైతు సంఘం

**సీతానగరం ఫిబ్రవరి 7 మేజర్ న్యూస్ :** మండలంలో జిల్లాలో ఉన్న ప్రాజెక్టుల నిధులు సాధనకై ఈనెల 9న కలెక్టరేట్ వద్ద జరుగు ధర్నాను జయప్రదం చేయాలని ప్రజా సంఘాలు ఆధ్వర్యంలో గోడ పత్రికలను విడుదల చేశారు, అనంతరం బుడ్డిపేట, లక్ష్మీపురం, చెల్లం నాయుడు వలస,బూర్జ,కృష్ణారాయిపురం,కామందర వలస, నిడగల్లు,పాపమ్మ వలస, ఇప్పలవలస, మరిపి వలస. జోగంపేట,గుచ్చిమి గ్రామాల్లో ప్రసారం జరిగింది. ఈ సందర్భంగాసీఐటీయూ నాయుకులు రెడ్డి వేణు మాట్లాడుతూ 1978లో శంకుస్థాపన చేసిన జంజావతి, 2003లో శంకుస్థాపన చేసిన తోటపల్లి, అదే ఏడాది శంకుస్థాపన చేసిన పెద్ద గడ్డ, మరియు జంపర్ కోట హడారుగడ్డ వనకాబడి గడ్డ మినీ రిజర్వాయర్లు కూడా నేటికీ పూర్తి చేయలేదు. తోటపల్లి ఎడమ కాలు ఆధునీకరణకు ఒట్టిగెడ్డ,వెంగళరాయ పెదంకలాం, గుమ్మడి గెడ్డ డైవర్షన్ స్కీం కాలువలు మరమ్మతులు కూడా దిక్కు లేకుండా ఉంది పెద్దగడ్డ ఎడమ కాలువ నిర్మాణం పూసే లేదు పాడైన వరహాల గడ్డ వంటి శెట్టి డాములు మరమ్మత్తు చేయట్లేదు 20 ఏళ్లు అయినా తోటపల్లి పెద్ద గడ్డ నిర్వాసితుల పునరావాసం పూర్తి చేయలేదు, కావున



జిల్లాలో ఉన్న నీటి వనరులు ప్రాజెక్టులు పూర్తి కావాలంటే బడ్జెట్లో మన్యం జిల్లాకు ఒక వెయ్యి కోట్లు నిధులు కేటాయింపులు చేయాలని తెలిపారు, కావున ఈ సమస్యలు పరిష్కారానికి ఈ నెల 9న కలెక్టరేట్ వద్ద జరుగు ధర్నాలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోప్రజా సంఘాల నాయుకులు రెడ్డి ఈశ్వరరావు,గవర వెంకటరమణ,రాయిపల్లి సింహాచలం, పోతయ్య పాల్గొన్నారు,

## రాహుల్ గాంధీ నాయకత్వాన్ని బలపరుద్దాం : ప్రతి పల్లెలో కాంగ్రెస్ జెండా ఎగరేద్దాం

**పార్వతీపురం, ఫిబ్రవరి 7, మేజర్ న్యూస్ :** పార్వతీపురం మన్యం జిల్లా పార్వతీపురం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో పిలుపునిచ్చిన పార్వతీపురం నియోజకవర్గం ఇంచార్జ్ బత్తిన మోహన్ పార్వతీపురం నియోజకవర్గస్థాయి కార్యకర్తల సమావేశంలో పార్వతీపురం, సీతానగరం, బలిజ పేట మండల అధ్యక్షులతో కాంగ్రెస్ కార్యకర్తల సమా వేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రతి గ్రామంలో నిర్వహిస్తున్న బచావో



సంగ్రహ్ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు.మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేసే విధానాన్ని కార్యకర్తలకు వివరించారు అలాగే ఎంజి నరేగా కార్యక్రమాన్ని కొనసాగించడానికి ప్రతి ఒక్కరూ పోరాటం చేయాలని త్వరలో పిసిసి అధ్యక్షులు వైయస్ షర్మిల రెడ్డి పార్వతీపురం మన్యం జిల్లాలో పర్యటన చేయనున్నట్లు తెలిపారు పర్యటన వివరాలు త్వరలోనే తెలియచేస్తామని కార్యకర్తలు అందరూ సంసిద్ధం కావాలని కోరారు మండల స్థాయి గ్రామస్థాయి కమిటీలను బలోపేతం చేసి కాంగ్రెస్ పార్టీ జెండాను ప్రతి పల్లెకు తీసుకువెళ్లాలని తెలిపారు ఈ కార్యక్రమంలో పార్వతీపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తీళ్ల గౌరీ శంకరరావు, సీతానగరం మండల పార్టీ అధ్యక్షులు జాగాన భాస్కరరావు, బలిజిపేట కాంగ్రెస్ పార్టీ నాయకులు చప్ప నారాయణరావు, బత్తిన శంకరరావు, పార్వతీపురం మన్యం జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చొక్కాపు వెంకటరమణ పట్ల సింగు రవికుమార్, పాలక రంజిత్ కుమార్ బొమ్మాలి మోహనరావు, బోను శంకరరావు, పాడి నారాయణరావు, పుచ్చల ప్రసాదు అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏకీకృత కుటుంబ సర్వే వేగవంతం చేయాలి : ఎంపీడీవో జి.పైడితల్లి వెల్లడి



**గరుగుబిల్లి, ఫిబ్రవరి 7, మేజర్ న్యూస్ :** ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను పార దర్శకంగా చేపట్టి అందించేందుకు గ్రామ పంచాయతీల్లో ప్రస్తుతం చేపడు తున్న యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే (ఏకీకృత కుటుంబ సర్వే)ను నిర్దే శించిన సమయం లోగా పూర్తి చేయాల్సి ఉందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లి అన్నారు.మండల పరిధిలోని పెద్దూరు గ్రామంలో గ్రామ పంచా యతీ కార్యదర్శి బంటు అప్పారావు ఆధ్వర్యంలో చేపడుతున్న యూని ఫైడ్ ఫ్యామిలీ సర్వేను శనివారం మండల పరిషత్తు అభివృద్ధి అధికారి జి పైడితల్లి పరిశీలిం చారు.ఈసందర్భంగా గ్రామంలో చేపడుతున్న ఏకీకృత కుటుంబ సర్వేకు సంబంధించి గ్రామ పంచా యతీ కార్యదర్శి బంటు అప్పారావు కు సూచనలు సలహాలను అందజే శారు.అనంతరం ఎంపీడీవో జి పైడితల్లి మాట్లాడుతూ ఏకీకృత కుటుంబ సర్వే ద్వారా ప్రతి ఇంటి నుంచి 38 కీలక అంశాలను సేకరిం చడం జరుగుతుందని పేర్కొన్నారు. ఆధార్ లేదా ఐరిష్ ప్రమాణీకరణతో మొబైల్ యాప్ లో చేపట్టడం జరుగుతుందని ఎంపీడీవో పైడితల్లి వివరించారు.

ఈసర్వేలో గృహ యజమాని వివరాలతో పాటు ఇంటి మ్యాపింగ్ చేయవలసి ఉందని సూచించారు.అదే విధంగా కుటుంబ సభ్యులకు వయస్సు విద్యార్హతలు ఉపాధి స్థితి వార్షిక కుటుంబ ఆదాయము భూమి వివరాలను సర్వేలో నమోదు చేయాల్సి ఉంద న్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందాలన్న ఉద్దేశంతో ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామ పంచాయతీల్లో ఏకీకృత కుటుంబ సర్వేను చేపట్టడం జరుగుతుందన్నారు.ఈపరిశీలనలో గ్రామపంచాయతీ కార్యదర్శి బంటు అప్పారావు,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంటి పన్ను బకాయి వసూళ్ళు త్వరితగతిన పూర్తి చేయాలి

**– ఎంపీడీవో జి.పైడితల్లి వెల్లడి – గ్రామ పంచాయతీ కార్యదర్శి బంటు అప్పారావు**

**– పెద్దూరులో ఇంటి పన్ను వసూళ్లను పరిశీలించిన ఎంపీడీవో**



**గరుగుబిల్లి, ఫిబ్రవరి 7, మేజర్ న్యూస్ :** గ్రామ పంచాయతీల్లో ఇంటి పన్ను బకాయి వసూళ్లను గ్రామ పంచాయతీ కార్యదర్శులు ఉన్నతాధికారుల నిర్దేశించిన సమయంలోగా పూర్తి చేయాల్సి ఉందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి.పైడితల్లి తెలిపారు. మండల పరిధిలోని పెద్దూరు గ్రామం లో శనివారం గ్రామపంచాయతీ కార్యదర్శి బంటు అప్పారావు ఆధ్వ ర్యంలో ఇంటి పన్ను బకాయిలు వసూళ్లకు సంబంధించి ఎంపీడీవో జి పైడితల్లి తగు సూచనలు సలహాల ను అందజేశారు.అనంతరం ఎంపీ డీవో పైడితల్లి మాట్లాడుతూ గ్రామ పంచాయతీల పరిధిలో ఇంటి పన్ను బకాయిలు వసూళ్లకు సంబంధించి గ్రామ పంచాయతీ కార్యదర్శులకు లక్ష్యాలను నిర్దేశించడం జరిగింద న్నారు.గ్రామ పంచాయతీల వారీగా ఉన్నతాధికారులు నిర్దేశించిన లక్ష్యా లను అధిగమించాలని కార్యదర్శు లకు సూచించారు.గ్రామ పంచాయ తీలు వారిగా వసూలు చేసిన ఇంటి పన్ను బకాయిలను ఆన్ లైన్ లో వసూలు చేయాల్సి ఉందని ఎంపీ డీవో పైడితల్లి పేర్కొన్నారు.ఇంటి పన్ను బకాయలు వసూళ్లకు సంబం ధించి ఉన్నతాధికారులు నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించని సంబం ధిత గ్రామపంచాయతీ కార్యదర్శు లపై తగు చర్యలు తప్పవని తెలి పారు.

## మన్యం కళావేదికపై 'కథా సమ్మేళనం' మరియు 'థింసా' నృత్య పోటీలు

**– ఫిబ్రవరి 13న "కథా సమ్మేళనం" – ఫిబ్రవరి 28న "థింసా నృత్య పోటీలు" – జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర రెడ్డి వెల్లడి**



**పార్వతీపురం, ఫిబ్రవరి 7 : మేజర్ న్యూస్ :** మన్యం కళావేదికపై ఈ నెలలో రెండు ప్రధాన సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డా. ఎన్.ప్రభాకర రెడ్డి వెల్లడించారు. గిరిజన సంస్కృతిని, కళలను ప్రోత్సహించే ఉద్దేశంతో ఈ కార్యక్రమాలను రూపొందించడం జరిగిందని అన్నారు. మన్యం సంస్కృతి, అభ్యుదయ భావాలు, నైతిక విలువలను ప్రతిబింబించేలా లఘు కథల పోటీ కథా సమ్మేళనం ఈ నెల 13వ తేదీన సాయంత్రం 4:00 గంటలకు మన్యం కళావేదికపై ఉంటుందన్నారు. ఆసక్తి గల రచయితలు తమ కథలను 2 పేజీలకు మించకుండా రాయాలన్నారు. ఈ కార్యక్రమాల్లో పాల్గొనదలచిన వారు తమ వివరాలను మరియు కథలను ఈ నెల 10వ తేదీలోపు నోడల్ ఆఫీసర్ శ్రీ రాజు ఫోన్/వాట్సాప్ నంబర్ : 99499 64997కు పంపాలని చెప్పారు. వచ్చిన కథలలో ఉత్తమమైన వాటిని సమ్మేళనానికి ఎంపిక చేస్తామని తెలిపారు. అలాగే ఈ నెల 28వ తేదీన మధ్యాహ్నం 2:00 గంటల నుంచి థింసా నృత్య పోటీలు మన్యం కళావేదికపై జరగనున్నాయని అన్నారు. ఈ పోటీలు కేవలం గ్రామ స్థాయి బృందాలకు మాత్రమే నిర్వహించబడతాయని అన్నారు. కావున ప్రతీ గ్రామం నుంచి థింసా బృందాలు తమ వివరాలను నోడల్ ఆఫీసర్ శ్రీ రాజు ఫోన్/వాట్సాప్ నంబర్ : 99499 64997కు పంపి నమోదు చేసుకోవడంతో పాటు తమ సందేహాలను నివృత్తి చేసుకోవచ్చని చెప్పారు. ఈ పోటీల్లో పాఠశాల బృందాలకు, విద్యార్థులకు అవకాశం లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. కావున ఈ రెండు పోటీల్లో ఆసక్తి గల గిరిజన కళాకారులు, రచయితలు పాల్గొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

## ఎమ్మెల్యే విజయ్ చంద్ర సమక్షంలో టిడిపిలో చేరిన 50 వైసీపీ కుటుంబాలు





**పార్వతీపురం, ఫిబ్రవరి 7, మేజర్ న్యూస్ :** పార్వతీపురం మండలం బాలగుడబ గ్రామానికి చెందిన యాభై వైసిపి కుటుంబాలు ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర సమక్షంలో టిడిపిలో చేరాయి. టిడిపి సీనియర్ నాయకుడు పాదాల నాయుడు, సొండి జయరాజు, సొండి నవీన్ ఆధ్వర్యంలో టిడిపిలో చేరిన వారికి ఎమ్మెల్యే విజయ్ చంద్ర పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దళితులకు సమాన హక్కులు కల్పించిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ, నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు మాత్రమేనని స్పష్టం చేశారు. మొదటినుండి దళితుల పట్ల తెలుగుదేశం పార్టీకి మక్కువ ఎక్కువని పేర్కొన్నారు అలాగే నియోజకవర్గంలో ఎవరికి ఏ అవసరం వచ్చినా తాను అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తా

**– ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వై.గౌరీశ్వరరావు**



**పాచిపెంట, ఫిబ్రవరి 7, మేజర్ న్యూస్ :** పాచిపెంట మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా నూతనంగా ఎన్నుకోబడిన వై గౌరీశ్వరరావు జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను తమ వంతు కృషిచేసి పరిష్కరిస్తానని తెలిపారు. స్థానిక మండల పరిషత్తు కార్యాలయం వద్ద శనివారం మండల ప్రెస్ క్లబ్ కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. ఈ ప్రెస్ క్లబ్ కార్యవర్గానికి అధ్యక్షులుగా యజ్జిపరుపు గౌరీశ్వరరావు, కార్యదర్శిగా పాచిపెంట ఉమామహేశ్వరరావు లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. స్థానిక సీనియర్ పాత్రికేయులు దండి ఏడుకొండలరావు, నల్లి గోవిందరావు చేతుల మీదుగా ఈ ఎన్నిక జరిగింది. ఉపాధ్యక్షులుగా జి సుగుణాకర్ రావు, గొట్టాపు తిరుపతిరావు లను ఎన్నుకోవడంతోపాటు ట్రెజరర్‌గా చిట్టూరి రమణమూర్తి, ఉప కార్య దర్శిగా లావేటి ఈశ్వరరావు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యవర్గ సభ్యులు యస్ ఆర్ఎ టి పి ప్రసాద్ రాజు,ఆరంగి రమేష్, శేఖర్,సంతోష్ పలువురు ఎన్నిక పట్ల హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు నూతన అధ్యక్షులు గౌరీశ్వరరావు మాట్లాడుతూ పాత్రికేయ మిత్రుల హక్కుల కోసం తన వంతు కృషి చేస్తానన్నారు. కార్యవర్గ సభ్యులంతా అన్ని విధాల సహాయ సహకారాలు అందించాలని కోరారు.

**చౌపాల్ అనే హస్తకళాకారుల అవగాహనా కార్యక్రమాన్ని**

## హస్త కళాకారులూ వినియోగించుకోవాలి

**పాలకొండ సబ్ కలెక్టర్ స్వప్నిల్ జగన్నాద్ పవార్.**



**పాలకొండ (మేజర్ న్యూస్) :** స్థానిక సిఎల్ నాయుడు కల్యాణ మండపంలో శుక్రవారం చౌపాల్ అనే హస్తకళాకారుల అవగాహనా కార్యక్రమాన్ని పాలకొండ సబ్ కలెక్టర్ స్వప్నిల్ పవార్ జగన్నాద్ మరియు కేంద్ర జౌళి మంత్రిత్వ శాఖ హస్త కళలు విభాగం అసిస్టెంట్ డైరెక్టర్ అపర్ణ లక్ష్మి ప్రారంభించారు. ఈ కార్యక్రమం డెవలప్మెంటు కమిషనరు హస్తకళలు, కేంద్ర జౌళి మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం వారి హస్త కల సేవ కేంద్రం విజయవాడ వారిచే నిర్వహించటం జరిగింది. ఈ సంద ర్భంగా సబ్ కలెక్టర్ స్వప్నిల్ జగన్నాద్ పవార్ మాట్లాడుతూ మహిళలు ఇటు వంటి కార్యక్రమాల ద్వారా హస్తకళల పై అవగాహనా పెంచుకోవా లని, ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న డిపార్ట్మెంట్స్ కు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో 230 మంది మహళలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో మెప్మా పిడి కృష్ణారావు, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు మేనేజర్ సంతోష్ కుమార్, 3వ వార్డు కౌన్సిలర్ శ్రీనివాసరావు,న్యూ హోప్ ఫౌండేషన్ చైర్మన్ బేన్ హుర్, అనిల్ కుమార్ పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థులు కుట్టు యంత్రం పంపిణీ



**పాలకొండ, మేజర్ న్యూస్ :** పాలకొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1994వ సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న విద్యార్థులు బాల్య మిత్రులు హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో పూర్వ విద్యార్థి రఘుమండల రామ శంకరరావు ఆర్థిక సహకారంతో వారి ప్రతినిధులుగా శ్రీధర్ రమణ కరుణ్ కుమార్ చేతుల మీదుగా ప్రధానోపాధ్యాయులు దాసరి నాగభూషణం గారికి కుట్టు యంత్రాన్ని అందజేశారు.వృత్తివిద్య అభివృద్ధి కోసం సంస్కృత పండితులు బౌరోతు శంకరరావు మధ్యవర్తిగా వ్యవహరించారు. రమేష్ కుమార్ నారాయణరావు బాబు లావు ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు విద్యార్థులు పూర్వ విద్యార్థులను అభినందించారు.

# లేబర్ కోడ్స్ రద్దు చేయాలి



**పాలకొండ, మేజర్ న్యూస్ :** పాలకొండ మండలం విద్యాశాఖ అధికారి పద్రి కృష్ణ మూర్తికి ఫిబ్రవరి 12 దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా పాలకొండ మండలంలో ప్రభుత్వ పాఠశాలలో శానిటేషన్ వర్కర్స్, స్కూల్ ఆయమ్ములు పాల్గొంటారని సమ్మె నోటీస్ అందజేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పాఠశాలల శానిటేషన్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) నాయకులు సిఐటియు జిల్లా అధ్యక్షులు దావాలా రమణారావు మాట్లాడుతూ కార్మికులకు కనీస వేతనం లేక గుర్తింపు కార్డు లేక పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనం లేవు స్కూల్లో ఆయమ్మలు స్కూలు శుభ్రంగా ఉంచుతూ బాత్రూం శుభ్రం చేస్తూ పిల్లలు ఆలనా పాలన చేస్తున్నారు ఇచ్చినటువంటి జీతం చాలడం లేదు పైగా కేంద్ర ప్రభుత్వం ఈ లేబర్ కోడ్ తీసుకొచ్చి కార్మికులను కట్టు బానిసలుగా చేయడం మంచిది కాదు కావున ఫిబ్రవరి 12న దేశవ్యాప్తంగా జరుగుతున్న సమ్మెలో స్లీపర్లు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు వినత పత్రం ఇచ్చిన వారిలో సిఐటియు మండల కార్యదర్శి కాదా రాము, బి.చిన్నమ్మడు, నారాయణమ్మ సరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయితీ పరిధిలో యునైటెడ్ ఫ్యామిలీ సర్వేలను ఎంపీడీఓ అకస్మిక తనిఖీ



**మెంటాడ, ఫిబ్రవరి 7, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న యునైటెడ్ ఫ్యామిలీ సర్వే మరియు అక్షర ఆంధ్ర సర్వేల అమలును మెంటాడ మండల పరిధిలో జయతిలో ఎంపీడీఓ జూ.సుదర్శన్ శనివారం అకస్మికంగా తనిఖీ చేశారు. మండలం లోని మెంటాడ, జయతి,ఇప్పలవలస, కొండ లింగాలవలస ,పిట్టాడ గ్రామ సచివాలయాల్లో క్షేత్రస్థాయిలో జరుగుతున్న సర్వే ప్రక్రియను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ స్వయంగా ఇంటింటికి వెళ్లి ప్రజలతో మాట్లాడి, సర్వే వివరాల సేకరణ తీరును పరిశీలించారు. సర్వేలను కచ్చితత్వంతో, పూర్తిస్థాయి మరియు సరైన సమాచారంతో నిర్వహించాలని సచివాలయ సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రతి విభాగం లోనూ సమన్వయంతో కృషి చేయాలని సూచించారు. పంచాయతీ కార్యదర్శి అప్పలనాయుడు ఏఎన్ఎం కృష్ణవేణి, గ్రామ సచివాలయ సిబ్బంది హెల్పర్ అసిస్టెంట్ సురేష్, ఎహెచ్ఎ మహేష్ సిబ్బంది పాల్గొన్నారు.

## విజయనగరం మాజీ సైనికుల ఇళ్ల స్థలాలు, ఆసుపత్రి భూమి విషయంలో కలెక్టర్‌కు విజ్ఞప్తి



**విజయనగరం టౌన్, ఫిబ్రవరి 7, మేజర్ న్యూస్ :** జిల్లాలోని మాజీ సైనికులకు కేటాయించిన ఇళ్ల స్థలాలను నిషేధ జాబితా (నో ఇష్యూ లిస్ట్) నుంచి తొలగించాలని, అలాగే ఆసుపత్రికి ఇచ్చిన 64 సెంట్ల భూమిని సైనిక సంక్షేమానికి అందజేయాలని జిల్లా కలెక్టర్ కార్యాలయానికి విజ్ఞప్తి పత్రం సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వాలు సైనిక సంక్షేమానికి అండగా ఉంటామని చెప్పినా, ఈ సమస్యలు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్నాయని, సైనిక బోర్డు మీటింగుల్లో పరిష్కారం చేస్తామని హామీలు ఇస్తున్నా అమలు జరుగకపోవడాన్ని ఆక్షేపించారు. మాజీ సైనికుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని కోరారు. సైనిక సంక్షేమ కార్యాలయం వద్ద ఉన్న 'అమ్మ జవాన్' స్తూపం వద్ద సమ్మె నిర్వహించి తమ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విజయనగరం జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘ పెద్దలు దేవర ఈశ్వర రావు, బారుకుల వెంకటరావు, ఆదారి సత్యనారాయణ, జి.మనోహర్ రెడ్డి, సత్యనారాయణ, సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే త్వరిత గతిన పూర్తి చేయాలి

**– డిప్యూటీ ఎంపీడీవో ఎల్ గోపాలరావు వెల్లడి – గ్రామ పంచాయతీ కార్యదర్శి రంభ శశిభూషణరావు**



**గరుగుబిల్లి, ఫిబ్రవరి 7 (మేజర్ న్యూస్) :** ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను పారదర్శకంగా చేపట్టి అందించేందుకు గ్రామ పంచాయతీల్లో ప్రస్తుతం చేపడు తున్న యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేను త్వరితగతిన పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాల్సి ఉందని పూర్తి చేయాల్సి ఉందని మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం డిప్యూటీ ఎంపీడీవో ఎల్ గోపాలరావు అన్నారు.మండల పరిధిలోని రావివలస గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి రంభ శశిభూషణరావు ఆధ్వర్యంలో చేపడుతున్న యూని ఫైడ్ ఫ్యామిలీ సర్వేను శనివారం మండల పరి షత్తు అభివృద్ధి కార్యాలయం డిప్యూటీ ఎంపీడీవో పరిశీలిం చారు.ఈసందర్భంగా గ్రామంలో చేపడుతున్న ఏకీకృత కుటుంబ సర్వేకు సంబంధించి గ్రామ పంచా యతీ కార్యదర్శి రంభ శశిభూషణ రావుకు తగు సూచనలు సలహాల ను అందజేశారు.అనంతరం డిప్యూటీ ఎంపీడీవో గోపాలరావు మాట్లాడు తూ ఏకీకృత కుటుంబ సర్వే ద్వారా ప్రతి ఇంటి నుంచి 38 కీలక అంశా లను సేకరించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఆధార్ లేదా ఐరిష్ ప్రమాణీకరణతో మొబైల్ యాప్ లో చేపట్టడం జరుగుతుందని వివరిం చారు.ఈసర్వేలో గృహ యజమాని వివరాలతో పాటు ఇంటి మ్యాపింగ్ చేయవలసి ఉందని సూచించారు.

అదే విధంగా కుటుంబ సభ్యులకు వయస్సు విద్యార్హతలు ఉపాధి స్థితి వార్షిక కుటుంబ ఆదాయము, భూమి వివరాలను సర్వేలో నమో దు చేయాల్సి ఉందన్నారు.అర్హు లైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందాలన్న ఉద్దేశంతో ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామ పంచాయతీల్లో ఏకీకృత కుటుంబ సర్వేను చేపట్టడం జరుగుతుందన్నారు. ఈపరిశీలనలో గ్రామ పంచాయతీ కార్యదర్శి రంభ శశిభూషణరావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలి



**గరుగుబిల్లి ,ఫిబ్రవరి 7, మేజర్ న్యూస్ :** ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన విబిజి రాంజీ పథకం ఉపాధి కూలీలకు, గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు పెను శాపం గా మారుతుందని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బి వి.రమణ విమర్శించారు. ఈమేరకు శనివారం మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేసి అనంతరం ఎంపీడీవో కార్యాలయం సిబ్బందికి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంతవరకు ఉపాధి హామీ పథకానికి 90 శాతం నిధులను కేంద్ర ప్రభుత్వం కేటాయించేదని ఇప్పుడు ఈపథ కానికి 40 శాతం నిధులను రాష్ట్ర ప్రభుత్వాలు 60 శాతం నిధులను కేంద్ర ప్రభుత్వం ఖర్చు చేయను న్నట్లు ప్రకటించారని, అందులోనూ రాష్ట్ర ప్రభుత్వం 40% ఖర్చు చేసిన తర్వాతే కేంద్ర ప్రభుత్వ 60 శాతం నిధులను విడుదల చేసేందుకు నిబంధన విధించారని తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వాల ఆర్థిక పరిస్థితి అనుకూలంగా లేని నేపథ్యంలో ఈ పథకానికి రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు ఖర్చు చేసే పరిస్థితి లేదని దీనివల్ల కేంద్ర ప్రభుత్వం నిధులు కూడా రాష్ట్రానికి వచ్చే పరిస్థితి ఉండదని ఇంత దుర్మార్గమైన మోసపూరితమైన ఈ చట్టం పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వంలో భాగస్వామ్యంగా ఉన్న తెలుగు దేశం, జనసేన, బీజేపీ పార్టీలు ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు.ప్రజలను ఉద్ధరిస్తామని నమ్మ బలికి గెలిచిన ఎన్డీఏ ప్రభుత్వం ప్రజలను మోసగించిందని ఈ మోసంలో తెలుగుదేశం, జనసేన, బిజెపి లకు పాత్ర ఉన్నదని విమర్శిం చారు.ఇప్పటికైనా గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు అత్యంత ఉపయోగంగా ఈపథకాన్ని పాత పద్ధతిలో మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి పథకాన్ని యధావిధిగా కొనసాగిం చాలని, నూతన విబీజీ రామ్ జి పథకాన్నీ రద్దు చేయాలని డిమాండ్ చేశారు లేనియెడల ప్రజలందరిలో ప్రచారం నిర్వహించి పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.ఈకార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు కరణం రవీంద్ర, ఆర్ సూర్యనారాయణ, రామా రావు, వెంకటీ తదితరులు పాల్గొన్నారు.

# "ఊరు బడిని కాపాడుకుందాం" పోస్టర్ ఆవిష్కరణ



సీతానగరం ఫిబ్రవరి 7 మేజర్ న్యూస్: ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు ప్రభుత్వ బడిలో చేర్చుకుందాం- ఊరుబడిని కాపాడుకుందాం అనే నినాదంతో ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని యుటిఎఫ్ సీతానగరం మండల శాఖ పిలుపునిచ్చింది. ఈరోజు సీతానగరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో యుటిఎఫ్ మండల శాఖ ప్రతినిధులు, ఉపాధ్యాయులు కలిసి పోస్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించిన యుటిఎఫ్ మండల శాఖ ప్రధాన కార్యదర్శి బొత్స ప్రసాదరావు ప్రభుత్వ పాఠశాలల మనుగడ ఉపాధ్యాయుల బాధ్యతని దీనికి ప్రతి ఒక్కరూ కృషిచేసి బడి ఈడి పిల్లలందరిని ప్రభుత్వ పాఠశాలల లో చేర్పించే కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో పాల్గొన్న యుటిఎఫ్ జిల్లా కౌన్సిల్ సభ్యులు పల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ బడి ఈడు పిల్లలను పాఠశాలల్లో చేర్పించి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసే బాధ్యత బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ మండల శాఖ సహాధ్యక్షులు బి. ఆదినారాయణ మండల శాఖ ట్రెజరర్ డివి రమణ మరియు జిల్లా కౌన్సిల్ సభ్యులు టి.అప్పలనాయుడు మండల కౌన్సిల్ సభ్యులు ఏ.శంకరరావు, ఎన్.త్రినాథ్, కె.మురళి, జె. సింహాచలం మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వీర భద్ర స్వామి ఆలయంలో మహా శివ రాత్రికి ప్రత్యేక పూజలు శ్రీ హరి శర్మ



లక్క వరపు కోట ఫిబ్రవరి 7 మేజర్ న్యూస్ )లక్క వరపు కోట మండల కేంద్రం లో గల శ్రీ భద్ర కాళీ సమేత వీరబద్ర స్వామి ఆలయం లో మహా శివ రాత్రి సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది అని ఆలయ ప్రధాన పూజారి వేద పండితులు అక్కా జోస్యుల శ్రీ హరి శర్మ తెలిపారు 26 ఏళ్ళుగా ఆలయంలో మహా శివ రాత్రి ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుంది అని ఈ ఏడాది 27 వ ఉత్సావాలు ఘనంగా నిర్వహిస్తాము అని ఈ సందర్భంగా మూడు రోజులు ప్రత్యేక పూజది కార్యక్రమాలు జరుగుతాయి అన్నారు.

13 వ తేది శుక్రవారం శరవణభవ సమేత సంపత్ వినాయకకునికి ప్రత్యేక అర్చన శ్రీ సూక్త హోమం 108 మారేడు దళములు తో అర్చన 14 వ తేది శనివారం సుదర్శన హోమం అలాగే లలితా సహస్ర నామ పారాయణం 15 వ తేది ఆదివారం మహా శివ రాత్రి సందర్భంగా సామూహిక రుద్రాభిషేకాలు అన్నాభి శేకం( 50 కేజీ ల అన్నం తో అభిషేకం ) మధ్యాహ్నం దాతల సహకారంతో అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించడం జరుగు తుంది సాయంత్రం దీపార్చాన గ్రామం ప్రదక్షిణ హరే రామ సంకీర్తన ల తో అలాగే రాత్రి 10 గంటలనుంచి నక్షత్ర లింగములకు 108 కళశములతోఅభిషేకం నిర్వహించడం జరుగుతుంది అని శ్రీ హరి శర్మ తెలిపారు మహా శివునికి ప్రీతి పాత్ర మైన ఈ కార్యక్రమం లో పాల్గొని మహా శివుని కృప కి పాత్రులు కావాలి అని భక్తులకు పిలుపు ఇచ్చారు.

## సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులకు ప్రేరణ తరగతులు

**– ముఖ్యఅతిథిగా డిడి రామనాథం**



**నర్సీపట్నం, ఫిబ్రవరి 7, మేజర్‌న్యూస్:** జిల్లా కలెక్టర్ గారి ఆదేశముల మేరకు సాంఘిక సంక్షేమ శాఖ ఉపసంచాలకులు ఆధ్వర్యంలో నర్సీపట్నం సహాయ సాంఘిక సంక్షేమ శాఖ పరిధిలో గల ప్రత్యేక వసతి గృహంలోని పదవ తరగతి విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగిందని నర్సీపట్నం ఏ ఎస్ డబ్ల్యూ ఓ బాబురావు తెలిపారు. నర్సీపట్నం సాంఘిక సంక్షేమ శాఖ బాలికలు వసతి గృహమునందు ప్రేరణ తరగతి నిర్వహించటం జరిగినది. ఈ కార్యక్రమనకు ముఖ్యఅతిథిగా సాంఘిక సంక్షేమ శాఖ ఉపసంచాలకులు రామనాథం మరియు మండల విద్యాశాఖ అధికారి తలుపులు సహాయ సాంఘిక సంక్షేమ అధికారి బాబురావు మరియు సంబంధిత సంక్షేమ అధికారులు నాలుగో తరగతి సిబ్బంది పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రతి సబ్జెక్టు నందు ప్రత్యేక నైపుణ్యము గల ఉపాధ్యాయుల చేత విద్యార్థులకు ప్రేరణ తరగతులు నిర్వహించి విద్యార్థిని విద్యార్థులను పదవ తరగతి పరీక్షలకు సన్నద్ధులుగా తయారు చేయడం జరిగినది అని తెలిపారు.

## భీలా లేని లోటు తెలుగుదేశం పార్టీకి తీరని లోటు

**– మల్ల సురేంద్ర**



**మునగపాక, ఫిబ్రవరి 7, మేజర్‌న్యూస్:** మండలం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బస్ ఆక్సిడెంట్ లో మృతి చెందిన బీల లక్ష్మణ్ రావు వారి కుటుంబ సభ్యులను మునగపాక లో వారి ఇంటి వద్ద ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ళా సురేంద్ర పరామర్శించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ బిల లక్ష్మణరావు మరణం తెలుగుదేశం పార్టీకి తీరని లోటు అని తెలుగుదేశం పార్టీ మీకు ఎప్పుడు అండగా ఉంటుందని,తెలియజేశారు. లక్ష్మణరావు భార్య బిల స్రవంతి శ్రీకాళహస్తి దేవస్థానం డైరెక్టర్ గా తెలుగుదేశం పార్టీ నియమించింది అని, మీ కుటుంబానికి తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని మల్ల సురేంద్ర తెలిపారు ఈ కార్యక్రమంలో అనకాపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మల్ల భాస్కరరావు,ఏపి ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ డొక్కా నాగభూషణం,మునగపాక మండలం టీడీపీ అధ్యక్షులు పెంటకోట విజయ్, ఉప సర్పంచ్ బోడెడ అప్పలనాయుడు,అడారి జానకి,,అడారి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్ 2 విజేతను అభినందించిన మంత్రి అచ్చెన్నాయుడు



**కోటబొమ్మాళి, ఫిబ్రవరి 7, మేజర్‌న్యూస్:** కోటబొమ్మాళి మండలం, పట్టుపురం పంచాయితీ, కొండపేటకు చెందిన కె. రమేష్ ఇటీవల జరిగిన ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ( ఏపీపీఎస్సీ) గ్రూప్ 2 పరీక్షలో విజయం సాధించి, ఏఎస్ఓ (అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్) గా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా నిమ్మాడ క్యాంప్ కార్యాలయంలో, రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుని రమేష్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి రమేష్‌ను అభినందించి, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# దివ్యాంగ బాలలను ప్రోత్సహిస్తేనే అద్భుతమైన ప్రతిభ వెలుగులోకి

**– డీఈఓ గిడ్డి అప్పారావు నాయుడు**



**అనకాపల్లి, ఫిబ్రవరి 7, మేజర్‌న్యూస్:** దివ్యాంగ బాలబాలికలను సరైన విధంగా ప్రోత్సహిస్తే వారు తమలోని అద్భుతమైన ప్రతిభను ప్రదర్శిస్తారని జిల్లా విద్యాశాఖాధికారి, అదనపు పథక సమన్వయకర్త, (సమగ్ర శిక్ష) గిడ్డి అప్పారావు నాయుడు తెలిపారు. స్థానిక ఎస్.ఆర్.శంకరన్ సమావేశపు మందిరం, గుండాల జంక్షన్, అనకాపల్లిలో జిల్లా విద్యాశాఖ, సమగ్ర శిక్ష -- సహిత విద్య విభాగం ఆధ్వర్యంలో దివ్యాంగ బాలబాలికలకు జిల్లాస్థాయి ఆర్ట్, కల్చరల్ పోటీలు శనివారం ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ దివ్యాంగులైనా వారిలో ప్రత్యేకమైన సామర్థ్యాలు, ఆసక్తులు ఉంటాయని, వాటిని గుర్తించి సరైన దిశలో ప్రోత్సహిస్తే వారు అన్ని రంగాల్లో ప్రతిభ చూపగలరని అన్నారు. ఇటీవల అనకాపల్లి జిల్లాలో నిర్వహించిన వివిధ కార్యక్రమాలలో విజయం సాధించిన దివ్యాంగ బాలబాలికలు పారా స్పోర్ట్స్, స్పెషల్ ఒలింపిక్స్ భారత్ పోటీల్లో మెడల్స్ సాధించి రాష్ట్ర, జాతీయ స్థాయిలకు ఎంపిక కావడం ఎంతో ఆనందదాయకమని పేర్కొన్నారు. ఈ విజయాలకు తోడ్పడిన తల్లిదండ్రులు, ప్రత్యేక ఉపాధ్యాయులు, రిసోర్స్ ఉపాధ్యాయులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. వివిధ మండలాల నుండి వచ్చిన దివ్యాంగ బాలబాలికలకు డ్రాయింగ్, డాన్స్, క్రాఫ్ట్, సింగింగ్, స్కిట్స్, ఫ్యాన్సీ డ్రెస్ తదితర విభాగాల్లో పోటీలు నిర్వహించి, విజేతలకు ప్రశంసా పత్రాలు, మెమెంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహిత విద్య సమన్వయకర్త బి. రామకృష్ణంనాయుడు, మండల విద్యాశాఖాధికారి కోటేశ్వరరావు, వివిధ మండలాల నుండి వచ్చిన దివ్యాంగ బాలబాలికలు, వారి తల్లిదండ్రులు, ప్రత్యేక ఉపాధ్యాయులు, రిసోర్స్ ఉపాధ్యాయులు కలిపి మొత్తం 427 మంది పాల్గొన్నారు. దివ్యాంగ బాలబాలికల ప్రతిభా ప్రదర్శనలు చూసిన ప్రేక్షకులు ఆనందం, ఆశ్చర్యం వ్యక్తం చేయగా, ముఖ్యంగా తల్లిదండ్రులు తమ పిల్లల ప్రతిభను చూసి హర్షం వ్యక్తం చేశారు.

# స్పీకర్ అయ్యన్న కృషితో నర్సీపట్నం ఆర్అండ్‌బి రహదారులకు మహర్దశ

**– నియోజకవర్గ రహదారుల అభివృద్ధికి రూ. 22 కోట్లు మంజూరు : స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడులి**



**నర్సీపట్నం, ఫిబ్రవరి 7, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు కృషివలన నర్సీపట్నం నియోజకవర్గం ఆర్ అండ్ బి రహదారులకు మహర్దశ పట్టింది. శనివారం స్పీకర్ క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నియోజకవర్గ అభివృద్ధిపై స్పీకర్ అయ్యన్న మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా రహదారుల బలోపేతానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, అందులో భాగంగా నర్సీపట్నం నియోజకవర్గానికి భారీగా నిధులు మంజూరయ్యాయని ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ, రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ చొరవతో రాష్ట్రవ్యాప్తంగా 26 జిల్లాల్లోని 1,392 రహదారులను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. నాబార్డ్ మరియు ఎస్ ఏ ఎస్ సి ఐ పథకాల కింద ఈ పనులు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. నర్సీపట్నం నియోజకవర్గంపై ప్రత్యేక అభిమానంతో ఒకే జీవో (జీవో. 64) ద్వారా 29 రహదారుల కోసం రూ. 22 కోట్లు కేటాయించినందుకు మంత్రి పవన్ కళ్యాణ్ కు నియోజకవర్గ ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని స్పీకర్ తెలిపారు. మండలాల వారీగా మంజూరైన నిధుల వివరాలను స్పీకర్ తెలిపారు.. మాకవరపాలెం మండలంలో 6 రహదారుల కోసం రూ. 4.21 కోట్లు, గొలుగొండ మండలంలో అత్యధికంగా 12 రహదారుల కోసం రూ. 6.30 కోట్లు మంజూరయ్యాయని తెలిపారు. అలాగే నర్సీపట్నం మండలంలో 4 రహదారులకు రూ. 3.37 కోట్లు, నాథవరం మండలంలో 7 రహదారుల అభివృద్ధికి రూ. 8.12 కోట్లు కేటాయించినట్లు ఆయన వివరించారు. మొత్తంగా నియోజకవర్గ పరిధిలో 29 రహదారులు ఈ నిధులతో కొత్త రూపు సంతరించుకోనున్నాయని చెప్పారు. ఈ పనులకు సంబంధించి మరో 15 రోజుల్లో టెండర్ల ప్రక్రియ పూర్తి చేస్తామని, రాబోయే వేసవి కాలం ముగిసేలోపు ఈ 29 రహదారుల పనులను పూర్తి చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నామని స్పీకర్ స్పష్టం చేశారు. రహదారి పనుల నిర్వహణలో ఎక్కడా అవకతవకలు జరగకూడదని, పనుల నాణ్యత విషయంలో రాజీ పడకుండా స్థానిక నాయకులు, కార్యకర్తలు దగ్గరుండి పర్యవేక్షించాలని ఆయన పిలుపునిచ్చారు. నాణ్యమైన రహదారుల ద్వారా గ్రామీణ రవాణా వ్యవస్థను మెరుగుపరచడమే తమ ప్రభుత్వ ధ్యేయమని ఆయన తెలిపారు.

## గౌరీ పరమేశ్వరుని దర్శించుకున్న మల్ల సురేంద్ర, మల్ల భాస్కర్



**మునగపాక ఫిబ్రవరి 7, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన మునగపాకలో శనివారం నిర్వహించిన శ్రీ గౌరీ పరమేశ్వర మహోత్సవము లో స్వామివార్లను రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మల్ల సురేంద్ర, అనకాపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మల్ల భాస్కరరావు, పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం కమిటీ ప్రతినిధులు చిరు సత్కారం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పెంటకోట విజయ్, ఉప సర్పంచ్ బొడ్డేడ అప్పలనాయుడు,ఆడారి అప్పలనాయుడు, ఆడారి కాశిబాబు, పెంటకోట ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు

## గౌరీ పరమేశ్వరులను దర్శించుకున్న కర్రి సాయి కృష్ణ



**మునగపాక, ఫిబ్రవరి 7, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన మునగపాక గ్రామంలో వేంచేసియున్న శ్రీ గౌరీ పరమేశ్వరుల ఉత్సవం సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కర్రి సాయికృష్ణ ఆదిదంపతులైన గౌరీ పరమేశ్వరులను దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా సాయికృష్ణ మాట్లాడుతూ, గౌరీ పరమేశ్వరుల ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం, సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించారు. అలాగే దేవస్థానం శాశ్వత నిధి కోసం విరాళాన్ని ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు సాయికృష్ణను శాలువాతో సత్కరించి సన్మానించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు పెంటకోట విజయ్, పెంటకోట ఆదినారాయణ, ఆడారి అప్పల నాయుడు, ఆడారి శ్రీకాంత్, ఆడారి సూర్యచంద్రరావు, ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## ఈ నెల 22న మంగళగిరిలో చేనేత గర్జన

**– అచ్చుతాపురం చోలో మంగళ గిరి చేనాత గర్జన్ పోస్టల్ ఆవిష్కరించిన చేనేతలు**



**అచ్చుతాపురం, ఫిబ్రవరి 8, మేజర్‌న్యూస్:** 22న జరిగే చేనేత గర్జనకు అధిక సంఖ్యలో చేనేత – కార్మికులు తరలివచ్చి విజయవంతం చేయాలని ఇ చేనేత కార్మికుల సంఘం ఉమ్మడి విశాఖ జిల్లా – జేఏసీ కన్వీనర్ మాదెం సూరి అప్పారావు పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా ఆయన శుక్రవారం అచ్యుతాపురంలోని చేనేత కార్యాలయ ఆవరణలో – చలో మంగళగిరి చేనేత గర్జన కరపత్రాలు ఆవిష్కరించా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 కులాల చేనేత కార్మికులు పడుతున్న అనేక – సమస్యలపై ఆలిండియా వీవర్స్ ఫెడరేషన్ . ఆధ్వర్యంలో పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. – కేంద్ర బడ్జెట్ లో చేనేతలకు అన్యాయం జరిగింద న్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేనేత కార్మికుల సమస్యల ను తక్షణం పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు శేశెట్టి శ్రీనివాసరావు, మావూరి రాజు, అక్కల రాజు, వానపల్లి వెంకటరమణ, శేశెట్టి రాం బాబు, నేమాల అప్పారావు, మాదెం ఈశ్వరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అభయాంజనేయ స్వామి తీర్థ మహోత్సవం



**అచ్చుతాపురం, ఫిబ్రవరి 8, మేజర్‌న్యూస్:** ఎలమంచిలి నియోజకవర్గం రాంబిల్లి మండలం అప్పారాయుడుపాలెం గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి వారి తీర్థ మహోత్సవంలో రాంబిల్లి మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు వసంతవాడ వెంకటేశ్వర్లు (దిన్ బాబు), గొంతిన వెంకట హరీష్, రాంబిల్లి మండల పార్టీ అధ్యక్షులు లాలం భరత్, మండల జనసేన అధ్యక్షులు పప్పల నూకన్న దొర ,యువ నాయకులు ప్రగడ తులసి, ప్రగడ రాజు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## తిమ్మరాజుపేటలో వైసీపీ గ్రామ కమిటీ ఎంపిక



**అచ్చుతాపురం, ఫిబ్రవరి 7, మేజర్‌న్యూస్:** తిమ్మరాజుపేట గ్రామంలో వైసీపీ గ్రామ కమిటీని పెదపాడు క్లస్టర్ ఇంచార్జ్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు, సీనియర్ నాయకుడు మారిశెట్టి సూర్యనారాయణ ముఖ్యఅతిథిగా ఆధ్వర్యంలో ఎంపిక చేశారు. పెదపాడు, తిమ్మరాజుపేట పరిశీలకులు, వైసీపీ జిల్లా యువజన విభాగం ప్రధాన కార్యదర్శి పిన్నంరాజు రవీందర్ రాజు అధ్యక్ష ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ, పార్టీ బలోపేతమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సమిష్టిగా పనిచేయాలని సూచించారు. గ్రామ స్థాయిలో పార్టీని మరింత బలంగా నిలబెట్టేందుకు కొత్త కమిటీ కీలక పాత్ర పోషించాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు శరగడం పరుశురాం, తనకాల జగ్గారావు, శరగడం రాము, భీమిశెట్టి అప్పలనాయుడు, కోరిబిల్లి నాగేశ్వరరావు, రేవిడి నూకనాగేశ్వరరావు, సిలపరిశెట్టి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థులు కొండకర్ల ఉన్నత పాఠశాలకు కుర్చీల వితరణ



**అచ్యుతాపురం, ఫిబ్రవరి 8, మేజర్‌న్యూస్:** చదువుకున్న పాఠశాలపై పూర్వ విద్యార్థులు తమ అభిమానాన్ని చాటుకున్నారు. కొండకర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థులు ప్రశంసనీయ సేవా కార్యక్రమం చేపట్టారు. 1988–89 బ్యాచ్కు చెందిన పూర్వ విద్యార్థులు పాఠశాలకు 20 కుర్చీలను విరాళంగా అందించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. శ్రీనివాసరావు మాట్లాడారు. పూర్వ విద్యార్థులు తమ విద్యాభ్యాసానికి పునాది వేసిన పాఠశాల అభివృద్ధికి తోడ్పడటం ఎంతో అభినందనీయమని పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు ప్రస్తుత విద్యార్థులకు స్ఫూర్తినిస్తాయని తెలిపారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మారిశెట్టి వెంకట అప్పారావు, గంగిరెడ్డి ప్రసాద్, జనపరెడ్డి కృష్ణారావు, నెలిముక్కి అప్పారావు, నేమాల పద్మ, పడాల మంగ, ఉప్పాడ రాము, రాజుకుమారి, గాంధీ పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన

**– తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ ప్రగడ జూనియర్ నాగేశ్వరరావు**




**అచ్చుతాపురం, ఫిబ్రవరి 7, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బత్తుల తాతయ్య బాబుకి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన అచ్యుతాపురం మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ప్రగడ జూనియర్ నాగేశ్వరరావు మాజీ సర్పంచ్ టిడిపి సీనియర్ నాయకులు బత్తుల తాతయ్య బాబుని కలిసి పుష్ప గుచ్ఛం ఇచ్చే జన్మదిన శుభాకాంక్షలు తెలియపరిచారు.

## వలస కార్మిక చట్టం పటిష్టంగా అమలు చేయాలని ఫిబ్రవరి 12 సమ్మెను జయప్రదం చేయండి

**: సిఐటియు**



**అచ్చుతాపురం, ఫిబ్రవరి 8, మేజర్‌న్యూస్:** ఎస్ఈజెడ్, ఫార్మా పరిశ్రమల్లో పనిచేస్తున్న ఇతర రాష్ట్రాల వలస కార్మికులకు కనీస వేతనాలు ,మౌలిక సదుపాయాలు కల్పించాలని ఈరోజు వలస కార్మికుల నివసిస్తున్న షెడ్ లను పరిశీలించి ఫిబ్రవరి 12 జరిగే దేశవ్యాప్త కార్మిక సమ్మె లో వలస కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని సమావేశాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఆర్ రాము, మండల కన్వీనర్ కే సోము నాయుడు మాట్లాడుతూ ఎస్ ఈ జడ్, ఫార్మా ఇతర నిర్మాణ పరిశ్రమలలో పనిచేస్తున్న వలస కార్మికులకు మౌలిక సదుపాయాలు కల్పించడంలో కాంట్రాక్టర్లు, పరిశ్రమ యాజమాన్యాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని అతి తక్కువ వేతనాలు ఇచ్చి తీవ్ర శ్రమదోపిడికి గురి చేస్తున్నారని కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను నేడు కేంద్ర బీజేపీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్స్ కింద మార్చి కార్మికులను మరింత దోపిడీ చేసే విధంగా యాజమాన్యాలు అనుకూలంగా మార్చిందని దీనివలన అడిగే హక్కు, కార్మికులకు కనీస వేతనాల చట్టం, బోనస్ చట్టం, సమ్మె చేసే హక్కు ,ఎనిమిది గంటల పని దినం ,ఈ ఎస్ ఐ, పి ఎఫ్ వంటి అనేక మౌలిక సదుపాయాలు కోల్పోతారని అందువల్ల ఈనెల 12వ తేదీన లేబర్ కోడ్ లు కు వ్యతిరేకంగా జరిగే దేశ వ్యాప్త సమ్మెలో వలస కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వలస కార్మికులు దీపు, అనీమిత్రా, కలు ప్రధాన్ ,అరుణ్ నాయక్, ఎస్.కె ఆసిన్, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో సిసి రోడ్ల నిర్మాణానికి ఆరు కోట్ల నిధులు విడుదల



**రావికమతం, ఫిబ్రవరి 7, మేజర్‌న్యూస్:** మండలంలో వివిధ గ్రామాలలో 112 సిసి రోడ్ల నిర్మాణానికి తినేటప్పుడు ఆరు కోట్లు నిధులు మంజూరు అయ్యాయని కాపు కార్పొరేషన్ డైరెక్టర్ రాజానకొండ నాయుడు శనివారం తెలిపారు. సిసి రోడ్ల నిర్మాణానికి అవసరమైన ఉపాధి హామీ పథకం నిధులు విడుదలకు కృషి చేసిన ఎమ్మెల్యేకు కేఎస్ఎన్ రాజు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, జిల్లా ఇన్చార్జ్ మంత్రి రవీంద్ర తదితరులకు మండల తెలుగుదేశం పార్టీ కృతజ్ఞతలు తెలిపింది ఈ పనులు తక్షణం ప్రారంభించి తొందరగా పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులును కోరారు.

## మాడుగుల లో బాల్య వివాహాల నిర్మూలనపై రహిత ఆంధ్రప్రదేశ్ ప్రతిజ్ఞ

**విమాడుగుల, ఫిబ్రవరి 7, మేజర్‌న్యూస్:** మాడుగుల మండలంలో మాడుగుల బస్టాండ్ దగ్గర ఐ సి డి ఎస్ పి ఓ జి ఎర్రయ్యమ్మ ఆధ్వర్యంలో చీడికాడ మాడుగుల అంగన్వాడీ టీచర్స్ సూపర్వైజర్స్ మాడుగుల బస్టాండ్ వరకు ర్యాలీగా వెళ్లి వంద రోజుల ప్రణాళికలో భాగంగా ఈరోజు బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్ ప్రతిజ్ఞ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పిఓ జి. ఎర్రయ్యమ్మ మాట్లాడుతూ బాల్య వివాహాలు వలన ఎన్నో అనర్థాలకు దారి తీస్తాయని 18 సంవత్సరాలు నిండకుండా అమ్మాయికి పెళ్లి చేయకూడదని అదే విధంగా 21 సంవత్సరం నిండకుండా అబ్బాయిలకు పెళ్లి చేయకూడదని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో సూపర్వైజర్స్ టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.



# క్రిస్టియన్స్, ముస్లిం స్మశాన వాటికను చిరు వ్యాపారులు ఆక్రమించడం నేరమే..

◆ మత విశ్వాసాలను,మనోభావాలను దెబ్బతీస్తే..చూస్తూ ఊరుకోం ◆ కాశీబుగ్గ క్రిస్టియన్ స్మశాన వాటికను ఆక్రమించేందుకు రాజకీయ నాయకులు అత్యుత్సాహం చూపుతారా ? ◆ మైనార్టీలకు రాజ్యాంగంలో ఉన్న హక్కులు కాపాడుకోవడానికి ఎందా కైన వెళ్తాం ◆ క్రిస్టియన్, ముస్లిం మత పెద్దలు హెచ్చరిక



పలాస, ఫిబ్రవరి 7, మేజర్ న్యూస్: క్రిస్టియన్, ముస్లిం స్మశాన వాటికను చిరు వ్యాపారులు ఆక్రమించుకోవడం నేరమే అని, తమ మత విశ్వాసాలను, మనోభావాలను దెబ్బతీస్తే చూస్తూ ఊరుకోమని, కాశీబుగ్గ క్రిస్టియన్ స్మశాన వాటికను ఆక్రమించేందుకు రాజకీయ నాయకులు అత్యుత్సాహం చూపుతారా...అని, మైనార్టీలకు రాజ్యాంగంలో ఉన్న హక్కులు కాపాడుకోవడానికి ఎందాకైనా తాము వెళతామని క్రిస్టియన్,ముస్లిం మత పెద్దలు హెచ్చరించారు.కాశీబుగ్గ పల్లి వీధిలోగల జేఎస్ఎంబి చర్చ్ లో శనివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వారు మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పలాస కాశీబుగ్గ జంట పట్టణాల అభివృద్ధికి గతంలో అధికారులు అభ్యర్థన మేరకు కేటి రోడ్డుకు ఆనించి ఐదు అడుగుల స్థలాన్ని విడిచి పెట్టామని, అనంతరం 2023 సంవత్సరంలో మళ్లీ అధికారులు ప్రజాప్రతినిధులు ఒత్తిడి మేరకు మరో ఐదు అడుగుల స్థలాన్ని విడిచి పెట్టాల్సి వచ్చిందని అన్నారు. అయితే చిరు వ్యాపారులు, వారు ఏ కులము,ఏ మతము అని కూడా తాము చూడలేదని బ్రతుకు తెరువు కోసం ఆలోచించి తాము వెనుక అడుగు వేశామని అన్నారు. ఊరు సంస్కృతిని కాపాడుకోవాలనే దృక్పథంతో మేము ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని స్పష్టం చేశారు.తాము అనుకునే విధంగా కాకుండా నేడు ఆ ప్రాంతంలో తమ స్మశాన వాటికలో చీకటి పడితే జూదం, మద్యం సేవించడం వంటి కార్యక్రమాలే కాకుండా చిరు వ్యాపారులు తమ వ్యర్థాలను సైతం బరియల్ గ్రౌండ్ లో వేస్తుండడం తమకు ఎంతో మానసిక క్షోభ కు గురి చేస్తుందని అన్నారు.అయినప్పటికీ ఇన్నాళ్లు మానవతా దృక్పథంతో సహించామని అన్నారు.చిరు వ్యాపారులలో తమ మతాలకు చెందిన కుటుంబాలు కూడా ఉన్నాయని వాస్తవానికి చిరు వ్యాపారులపై ఎటువంటి వ్యక్తిగత అభిప్రాయాలు లేవని అన్నారు.నేడు తమ బంధువులు,కుటుంబీకులు మృతి చెందితే వారి మృతదేహాలను కూడా స్మశాన వాటికకు తీసుకువెళ్లే అవకాశం లేకుండా ఉండే పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే తమ ఇరు మతాలకు చెందిన పెద్దలు ఫుట్ పాత్ వ్యాపారుల వద్ద డబ్బులు వసూళ్లు చేశామని పలు రూపాలుగా అసత్య ప్రచారాలు చేస్తున్నారని ఇది సబబు కాదని అన్నారు.కార్యక్రమంలో యునైటెడ్ క్రిస్టియన్ బరియల్ గ్రౌండ్ కమిటీ సభ్యులు డి వి . డి.వి కుమార్ (బోసు బాబు) జి ఎం ఎస్ అనిల్ రాజు (లీగల్ అడ్వైజర్), ముస్లిం మైనారిటీ మత పెద్ద ఫయ్యాజ్ అహమ్మద్ (గని) తోపాటు జాన్ బాబు, జాన్సన్, బి ఐ కుమార్, కె మురళి, అప్పలస్వామి, ధర్మారావు, విజయ్, ఆశ,స్టీఫెన్ పాల్ తదితరులు ఉన్నారు.

# గతపాలకుల నిర్లక్ష్యం – అస్తవ్యస్తంగా గ్రామీణ రహదారులు

➤ గత పాలకులు పిచ్చి పరాకాష్టకు చేరి రైతుల భూమిపై జగన్ ఫొటో ముద్రించి పంపిణీ చేశారు ➤ రాష్ట్ర వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ➤ రూ 2 కోట్ల రూపాయలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవం చేసిన మంత్రి ➤ అన్నదాతకు ఆలంబన... భూమికి రక్షణ ➤ రైతులకు రాజముద్రతో పట్టాదర పాస్ పుస్తకాలు పంపిణీ చేసిన మంత్రి



**నందిగాం, ఫిబ్రవరి 7, మేజర్‌న్యూస్:** అన్నదాతకు ఆలంబన... భూమికి రక్షణ రాజముద్రతో పాస్‌పుస్తకాలని గౌరవ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు.శనివారం నందిగాం మండలంలో మంత్రి పర్యటించారు. తొలుత పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాన, ప్రారంభోత్సవం చేశారు. బెజ్జపల్లి, పోతులూరు, అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. నందిగాం మండలం చిన్న తామరాపల్లిలో రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత వైకాపా హయాంలో 'జగనన్న శాశ్వత భూ హక్కు -- భూరక్ష పథకం' పేరుతో గ్రామాల్లో రీ--సర్వే నిర్వహించి, భూ హక్కు పత్రాలను తప్పులతడకగా ముద్రించారని విమర్శించారు. దీంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని పేర్కొన్నారు. సర్వే రాళ్లు, పాస్‌పుస్తకాలపై జగన్ ఫొటోలను ముద్రించి భూములను లాక్కునే ప్రయత్నం చేశారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాజముద్రతో పాస్‌పుస్తకాలను అందించడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.గత ప్రభుత్వ హయాంలో పబ్లిసిటీ పిచ్చితో పట్టాదారు పాస్‌పుస్తకాలపై జగన్ ఫొటోను ముద్రించారని విమర్శించారు భూముల రీ--సర్వే పూర్తయిన గ్రామాల్లో ప్రభుత్వం కొత్త పట్టాదారు పాస్‌పుస్తకాల పంపిణీని చేపట్టిందని తెలిపారు. తప్పులను సరిదిద్ది ప్రజలకు భూ వివాదాలు లేకుండా చేయడమే ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమని అన్నారు. ఎన్నికల హామీల్లో భాగంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రాజముద్రతో పట్టాదారు పాస్‌పుస్తకాలు పంపిణీ చేస్తామని, రైతులకు పూర్తి భరోసా కల్పిస్తామని హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. నూతన పాస్‌పుస్తకాల పంపిణీ సమయంలో కూడా పట్టాదారుల వివరాలు తప్పుగా నమోదైతే వాటిని తక్షణమే సరిచేసేందుకు అవకాశం కల్పించినట్లు తెలిపారు. ఫోన్ తో స్కాన్ చేసి చూసినా సమగ్ర సమాచారం రైతులకు తెలిసిపోతుందని అన్నారు.

### – రూ.2 కోట్ల రూపాయల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

గ్రామీణ ప్రాంతాల సర్వాంగాభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. రూ.2 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గ్రామీణ రహదారుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని, గ్రామాల అభివృద్ధిలో రహదారులు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. మెరుగైన రహదారులు ఉంటే వ్యవసాయం, వ్యాపారం, రవాణా మరింత బలోపేతం అవుతాయని, తద్వారా గ్రామీణ ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని అన్నారు.

### – గత ప్రభుత్వ హయాంలో అభివృద్ధికి నోచుకోని పల్లెలు

మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు గత ఐదేళ్లుగా పల్లెలు అభివృద్ధికి నోచుకోలేదని గౌరవ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. తెలుగు దేశం పార్టీ హయాంలో నిధులు మంజూరు చేసి శంకుస్థాపన చేసిన అభివృద్ధి పనులను, ప్రభుత్వం మారిన తరువాత కొనసాగించకుండా ఐదేళ్లపాటు నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. దీంతో అనేక గ్రామాల్లో మౌలిక వసతులు అర్ధాంతరంగా నిలిచిపోయాయని, రహదారులు, డ్రైనేజీ వంటి కీలక పనులు పూర్తికాక గ్రామాల అభివృద్ధి తీవ్రంగా దెబ్బతిన్నదని మంత్రి అన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణి కారణంగానే గ్రామాలు వెనుకబడ్డాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టెక్కలి రెవెన్యూ డివిజనల్ అధికారి ఎం కృష్ణమూర్తి మరియు వివిధ శాఖల అధికారులు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా నంది పండుగ



**దుంబ్రిగుడ, ఫిబ్రవరి 07, మేజర్‌న్యూస్:** మండలంలోని కొర్రా పంచాయతీ పెదపాడులో నంది పండుగ ఘనంగా జరిగింది మూడేళ్లపాటు జరిగే పండుగలో పంచాయతీ వాసులు శనివారం ఉదయం ప్రత్యేక పూజలను నిర్వహించారు ఆ పంచాయతీ సర్పంచి అర్జున్, ఉప సర్పంచి మాలిక్ పర్యవేక్షణలో చుట్టూ పక్కల గిరిజనులు పండుగలో పాల్గొని గిరిజన సంప్రదాయ నృత్యం ధింసాతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలతో ఘనంగా జరుపుకున్నారు.

# మధ్య వారధుల భాగస్వామ్యంతో అభివృద్ధి




**దుంబ్రిగుడ, ఫిబ్రవరి 07, మేజర్‌న్యూస్:** గిరిజన విద్యాభివృద్ధిలో ప్రజలు, రిటైర్డ్ ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యంతో అభివృద్ధికి పాటుపడేలా కృషి చేద్దామని మండల విద్యాశాఖ అధికారి–2 గెన్ను పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో విద్యాంజలి కార్యక్రమ ఉపాధ్యాయ అవగాహన సదస్సును నిర్వహించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతోపాటు మధ్య వారదుల భాగస్వామ్యం బదులకు మంచి చేకూర్చుడానికి దోహదపడతాయన్నారు విద్యాంజలి యాప్లో పేద గిరిజన చిన్నారుల స్థితిగతుల పరిస్థితితోపాటు పాఠశాలల అభివృద్ధికి దోహదపడేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని ఆయన కోరారు.

# పనసపుట్టు లో సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన



**దుంబ్రిగుడ, ఫిబ్రవరి 07, మేజర్‌న్యూస్:** మండలం లోని కండ్రుశీ పంచాయతీ, పనసపుట్టులో మండల పరిషత్ నిధులతో సుమారు 3 లక్షల వ్యయశీతో సిసి రోడ్డు నిర్మాణానికి ఆ పంచాయతీ సర్పంచ్, మండలం సర్పంచుల పోరం అధ్యక్షుడు కిమ్ముడు హరి, వైస్ ఎంపీపీ ఆనందరావు హిందూ సాంప్రదాయపరంగా పూజలు నిర్వహించి శనివారం శంకుస్థాపన కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామంలోని వర్షాలు కురిసినప్పుడు వీధులన్నీ దురద మయంగా ఉండటాన్ని పరిశీలించిన సర్పంచ్, వైస్ ఎంపీపీ సీసీ రోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో మండల పరిషత్ నిధులతో రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకున్నామని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో వార్డ్ నెంబర్ కిల్లో రాజబాబు, పాంగి లచ్చన్న, సీనియర్ నాయకులు వెంకటరావు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## చలో గుంటూరు కార్యక్రమానికి తరలి వెళ్లిన వైసీపీ కాపు నాయకులు



**పాయకరావుపేట, ఫిబ్రవరి 7, మేజర్‌న్యూస్:** మాజీ మంత్రి అంబటి రాంబాబు కుటుంబ సభ్యులను పరామర్శించేందుకు వైసీపీ ఆధ్వర్యంలో చలో గుంటూరు కార్యక్రమం చేపట్టారు.ఇందులో భాగంగా ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి వైసిపి కాపు నాయకులంతా పాయకరావుపేట మండలంలోని నామవరం సమీపంలో ఉన్న లేఔట్ లో అందరూ చేరుకొని, అక్కడి నుంచి మాజీ మంత్రి, వైసిపి అనకాపల్లి జిల్లా అధ్యక్షులు గుడివాడ అమర్నాథ్ ఆధ్వర్యంలో ఇక్కడ నుంచి గుంటూరుకు తరలి వెళ్లారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు కరణం ధర్మశ్రీ,చింతలపూడి వెంకట్రామయ్య, కంబాల జోగులు,వైసీపీ రాష్ట్ర కార్యదర్శులు చిక్కాల రామారావు,వీసం రామకృష్ణ,జిల్లా అధికార ప్రతినిధి దగ్గుపల్లి సాయి బాబా,పార్టీ మండల అధ్యక్షులు గెడ్డమూరి శ్రీనివాసరావు, ధనిశెట్టి బాబూరావు,జగతా శ్రీను,పట్టణ అధ్యక్షులు ధనిశెట్టి సత్య మహేష్,ఎంపీటీసీ కొంత నరేష్,తమర్సి సత్యనారాయణ, సర్పంచులు పన్నీరు పాపారావు,పడాల సోమన్న దొర,మేడిశెట్టి రామ గోవిందు,పాలపర్తి సతీష్,పల్లెల వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## డ్వాక్రా మహిళలను అక్షరాసులుగా తీర్చిదిద్దాలి



**మునగపాక, ఫిబ్రవరి 7, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన మునగపాక మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో ఏపిఎం బాలరాజు ఆధ్వర్యంలో గ్రామ సంఘాల సహాయకులకు డిఆర్ డి ఎ అనకాపల్లి నుండీ వచ్చిన. డీపీఎం ఐబీ వెంకటరమణ, వివో ఏ లకు మొబైల్ బుక్ కీపింగ్, సంఘాల పని తీరు, మన డబ్బులు మన లెక్కలు యాఫ్ పై శిక్షణ కార్యక్రమం , ఈ నారీ మరియు సి ఆర్ పి లను గ్రామ సంఘాలలో బలోపేతం చేసుకోవాలని తెలియజేయడంజరిగింది, అలాగే మండల ఎంపీడీఓ ఎం ఉషారణి హజరయి మండలంలో అక్షరాంధ్రా కార్యక్రమం వచ్చింది, సంఘాలలో చదువు లేని మహిళలకు చదవడం రాయడం సంతకాలు నేర్పించాలని వాలంటరీ టీచర్ లకు వివో ఏ లు సహయ సహకారం అందించి ఈ అక్షరాంధ్ర కార్యక్రమం విజయవంతం చెయ్యాలని గ్రామ సంఘాల సహయకులకు తెలియజేయడం జరిగింది, ఈ సమావేశానికి, సిసిలు మట్లదినాయుడు, వేణు, నాగమణి, అకౌంటెంట్ త్రివేణ , వివో ఏ లు పాల్గొన్నారు.

## నాలుగు లేబర్ కోడ్స్ను రద్దు చేయాలి



**నందిగాం, ఫిబ్రవరి 07, మేజర్‌న్యూస్:** ఫిబ్రవరి 12వ తేదీన జరిగే అఖిల భారత దేశవ్యాప్త సమ్మె లో నందిగామ మండలం అంగన్వాడీ కార్మికులు భాగస్వామ్యులు కావాలని ఈరోజు నందిగామ మండలంలో పిలుపు ఇచ్చారు. ఈ సందర్భం గా అంగన్వాడి ,ఆశా వర్కర్స్ లను పర్మనెంట్ కోసం మరియు మధ్యాహ్నం భోజనం ,వెలుగు మరియు ఇతర స్కీం వర్కర్స్ ను పర్మినెంట్ చేయుటకు గాను కనీస వేతనం 26000 ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వానికి 12వ తేదీ జరిగే సమ్మెలో డిమాండ్ చేస్తామని ఈ విధంగా చెప్పారు.ఈ కార్యక్రమశీ లో మండల కన్వీనర్ బి ఆదిలక్ష్మి, పద్మావతి, సెక్టార్ లీడర్స్ తదితరులు పాల్గొన్నారు.

## అందలా పల్లి గ్రామంలో రైతులతో కలిసి భూములను పరిశీలిస్తున్న

### – రైతు సంఘం అధ్యక్షులు కర్రి అప్పారావు



**అచ్చుతాపురం, ఫిబ్రవరి 8, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా అచ్యుతాపురం మండలం అంద లా పల్లి గ్రామంలో రైతులతో భూములు పరిశీలిస్తున్న ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కర్రె అప్పారావు కమిటీ సభ్యులు కౌలు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కాండ్రేగుల రామ సదాశివరావు ఆంధ్రా పెల్లి రైతు నాయకులు బుద్ధ రంగారావు బిల్లా ప్రకాష్ గుడివాడ రమణ బిర్లా జగ్గారావు లక్ష్మణరావు నెట్టే నర్సింగరావు బంధం వెంకటలక్ష్మి పల్లా దేవులమ్మ ఈ సందర్భంగా సదాశివరావు మాట్లాడుతూ ఫిబ్రవరి 12వ తేదీన దేశవ్యాప్తంగా కార్మికులు ప్రజల సమస్యలపై నిరసనలు జరుగుతున్నాయని ఈ గ్రామంలో 200 ఎకరాలు పైగానే ఈ నామ్ సర్వీస్ అన్నామని పేరుమీద వందల సంవత్సరాల నుండి సాగు చేస్తున్న భూమికి సాగు రికార్డులో నమోదు చేశారని దీనివల్ల బ్యాంకులో అప్పులు ఇవ్వడం లేదని అమ్మకాలకీ అభ్యంతరాలు తెలియజేస్తున్నారని గత ప్రభుత్వ సర్వేలో జరిగిన తప్పులను సరిదిద్దుతామన్న కు టం ప్రభుత్వం పాసుబుక్ పై అట్ల మాత్రమే మార్చిందని దీనిపై వచ్చే బుధవారం తాసిల్దార్ ఆఫీస్ కి పెద్ద ఎత్తున వెళ్లి నిరసన తెలియజేయాలని మాట్లాడారు.

## రామ్ కోలాటం బృందం టీం లీడర్ సిహెచ్ మంగతాయారిని సన్మానించిన

### – ఐద్వా ఐద్వా అనకాపల్లి జిల్లా అధ్యక్షురాలు పి మాణిక్యాలమ్మ



**అచ్చుతాపురం, ఫిబ్రవరి 8, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా. రాంబిల్లి మండలంలో. అప్పారాయుడు పాడు గ్రామంలో.. శ్రీరామ కోలాట బృందం. టీం లీడర్. సిహెచ్ మంగతాయారి కి. సాలువ కప్పి సత్కరించడం జరిగింది. ఐద్వా అనకాపల్లి జిల్లా అధ్యక్షులు పి మాణిక్యం. చేతుల మీద సన్మానం చేయడం జరిగింది. జిల్లా జాయింట్ సెక్రెటరీ ఆర్ లక్ష్మీ. గంగిరెడ్ల నారాయణమ్మ. కలిసి సన్మానించడం జరిగింది. మహిళలు. అన్ని రంగాల్లో ముందు ఉన్నారని. ఈ కోలాట బృందం. టీము కోలాటాల రూపంలో కళాకారులకి మంచి ప్రోత్సహంగా నిలిచిన టీం. మహిళలు అంతరిక్షంలో ప్రయాణం చేస్తున్నారు అనడానికి నిదర్శన అప్పారాయుడు పాలెం. శ్రీరామ కోలాట బృందం ప్రదర్శన అయింది. ఈ టీం లీడర్లు. మహిళా రంగంలో ఏ సమస్య ఉన్నా మేము నిలబడతాము. మహిళ ఎక్కడ అనిసివేతకు గురైతే. అక్కడే మేముంటామని. ఈ టీం వారు ప్రతిజ్ఞ చేయడం జరిగింది. కావున మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని అనకాపల్లి జిల్లా అధ్యక్షులు ఈ మాణిక్యం జాయింట్ సెక్రటరీ ఆర్ లక్ష్మి జాయింట్ సెక్రటరీ గంగారెడ్డి నారాయణమ్మ.. ఈ బృందాన్ని. ప్రత్యేకంగా అభినందించి. మన రాష్ట్రంలో జిల్లాలో ఏ మహిళకు అన్యాయం జరిగినా మేమున్నాము అని ముందుండాలని అవగాహన ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో. టీం లీడర్ సిహెచ్ మంగతాయారి గారు. జిల్లా జాయింట్ సెక్రెటరీ. ఎల్ శ్యామల. ఏ నూక రత్నం. ఏ పార్వతి. యన్నమని ఎన్ పుష్ప.. సిహెచ్ పార్వతి. కే పి త్రివేణి అంజలి వెంకటలక్ష్మి పద్మ వరలక్ష్మి కుమారి కళావతి. పట్టం నాగేశ్వరరావు. తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మాదకద్రవ్యాలు రోడ్డు ప్రమాదాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు

### – విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిసలు కావద్దు

### – విద్యార్థులు తల్లిదండ్రులు కు. సమాజానికి మంచి పేరు తీసుకురావాలి : డీఎస్పీ శ్రీనివాసరావు




**నర్సీపట్నం, ఫిబ్రవరి 7, మేజర్‌న్యూస్:** శనివారం నర్సీపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమం నర్సీపట్నం డీఎస్పీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో, నర్సీపట్నం టౌన్ ఇన్స్పెక్టర్ ఎస్.కె గపూర్ కలిసి విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ శ్రీనివాసరావు. మాట్లాడుతూ మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలు, అలాగే ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను ఎలా నివారించవచ్చో విద్యార్థులకు వివరించారు. డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, నాలుగు చక్రాల వాహనదారులు సీట్ బెల్ట్ తప్పనిసరిగా వినియోగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు మరియు సుమారు 300 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## కార్మికుల సమ్మెకు కాఫీ రైతుల సంఘం మద్దతు



**అరకులోయ, ఫిబ్రవరి 7, మేజర్‌న్యూస్:** ఈ నెల12వ తేదిన దేశ వ్యాప్తంగా కార్మిక లోకం చేపడుతున్న సమ్మెకు కాఫీ రైతుల సంఘం సంపూర్ణ మద్దతు ప్రకటించింది. స్థానిక గిరిజన సంఘం కార్యాలయ భవనంలో కాఫీ రైతులు శనివారం సమావేశమై సమ్మెకు మద్దతు ఇస్తున్నట్టు ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా సమావేశంలో కాఫీ రైతు సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గెమ్మెలి. చినబాబు మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక చట్టాలు రద్దు చేస్తూ నాలుగు లేబర్ కోడ్ పేరుతో కార్మికుల హక్కులను కాలరాస్తూ తీసుకున్న నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. కాఫీ కార్మికులు సంఘటితంగా ఉండాలని ఉద్దేశంతో సంఘం పెట్టుకునే హక్కు లేకుండా నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన లేబర్ కోడ్ తెలియజేస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ లేబర్ కోడ్ వల్ల కార్మికులు తీవ్రంగా నష్టపోతారని ఆయన చెప్పారు.జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం నిర్వీర్యం చేయడానికి,చట్టం అడ్డు తొలగించుకోవడానికి కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నిందని ఆయన విమర్శించారు.కేంద్రం 90 శాతం నిధులు ఉపాధి హామీ పనులకు కేటాయించగా, ప్రస్తుత నరేంద్ర మోడీ ప్రభుత్వం కేవలం 60 శాతం నిధులు మాత్రమే విడుదల చేస్తుందని,40 శాతం నిధులు రాష్ట్ర ప్రభుత్వం భరించాలని తీసుకువచ్చిన నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ కాపి రైతులు నిరసన వ్యక్తం చేసినట్టు కాఫీ రైతుల సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గెమ్మెలి.చిన్నబాబు తెలిపారు. కార్మికుల హక్కులను రక్షించుకోవాలని,12 గంటలు పని దినం రద్దు చేయాలని, 12వ తేదీన జరుగుతున్న సమ్మెలో కాఫీ రైతులు, ఉపాధి కూలీలు,కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో కాఫీ రైతుల సంఘం కార్యనిర్వాహకులు పాంగి.రాజు, కె.సన్యాసిరావు, మూర్తి, ఆనందరావు, నాగేశ్వరరావు, లింగమ్మ, చిలకమ్మా ,సుశీల అంత్రి , మధు , రాజు తదితరులు పాల్గొన్నారు.

## పాస్ పుస్తకాలకు ఈ కేవైసీ తప్పనిసరి



**మెలియాపుట్టి, ఫిబ్రవరి 7, మేజర్‌న్యూస్:** మీ భూమి మీ హక్కు కార్యక్రమంలో భాగంగా కొత్తగా రాజముద్రతో జారీ చేస్తున్న కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలు రైతులు పొందడానికి ఈ కేవైసీ తప్పనిసరి అని తాసిల్దార్ బి .పాపారావు అన్నారు. శనివారం మెలియాపుట్టి మండలంలోని సిరియాకండి గ్రామంలో రైతులకు అందజేసిన పాస పుస్తకాలకు రైతులకు ఈ కేవైసీ నమోదును పరిశీలించారు. రైతుల ఫోటో ,ఆధార్ డేటా, భూమి వివరాలు ,తప్పులు సరి చూశారు. ఆయనతోపాటు ఆర్ఐ ఆశ, వీఆర్వో, రైతులు ఉన్నారు.

## యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేని వేగవంతం చేయాలి



**మెలియాపుట్టి , ఫిబ్రవరి 7, మేజర్‌న్యూస్:** యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేను వేగవంతం చేయాలని మెలియాపుట్టి ఎంపీడీఓ పి. నరసింహ ప్రసాద్ అన్నారు. శనివారం మెలియాపుట్టి మండలంలోని . మెలియాపుట్టి, చాపర, వసుంధర, నడసంద్ర గ్రామాలలో సిబ్బంది చేపడుతున్న యు ఎఫ్ ఎస్ సర్వేను ఆయన పరిశీలించారు. అలాగే ఇంటి పన్నులు వేగవంతంగా వసూలు చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఆయనతోపాటు డిప్యూటీ ఎంపీడీవో అప్పయ్య, మజ్జి పోలినాయుడు , సచివాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## మునగపాక గౌరీ పరమేశ్వరులను దర్శించుకున్న సీఐ స్వామి నాయుడు



**కశింకోట(అనకాపల్లి), ఫిబ్రవరి 7, మేజర్‌న్యూస్:** జిల్లాలోని మునగపాక మండల కేంద్రంలోని గౌరీ పరమేశ్వరులను కశింకోట సీఐ అల్లు స్వామి నాయుడు శనివారం దర్శించుకున్నారు. ఈ ప్రాంత ప్రజలు, నాయకులతో తనకు మంచి పరిచయాలు ఉన్నాయని, ప్రతి ఏటా గౌరీ పరమేశ్వరులను ఉత్సవ కమిటీ ఆహ్వానం మేరకు వచ్చి దర్శించుకుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# దేవరాపల్లి డిసిసిబి బ్యాంకులో చోరీకి యత్నం

**– పోలీసులకు బ్యాంక్ మేనేజర్ పిర్యాదు – సిసి ఫుటేజీ ఆధారంగా వివరాలు సేకరించిన క్లూస్ టీం – కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు**



**దేవరాపల్లి, ఫిబ్రవరి 7, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని డీసీసీబీ బ్యాంకులో శుక్రవారం అర్ధరాత్రి గుర్తు తెలియని ఇద్దరు యువకులు దొంగతనానికి యత్నించారు. శనివారం ఉదయం సిబ్బంది విధులకు హాజరయ్యే సరికి బ్యాంకు వెనుక భాగంలోని కిటికీ తెరిచి ఉండటాన్ని గమనించారు. దీనిపై బ్యాంక్ మేనేజర్ పూర్ణచందర్రావు వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న ఎస్ఐ వి.సత్యనారాయణ తన సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలన చేపట్టారు. మేనేజర్ రూమ్ వెనక భాగంలో కిటికీని తొలగించి లోనికి చొరబడ్డ దుండగులు బ్యాంకులో సంచరించినప్పటికీ ఎలాంటి నగదు గానీ, వస్తువుల గానీ చోరీ జరగలేదని పోలీసులు నిర్ధారించారు. సీసీ కెమెరా ఫుటేజీ ఆధారంగా దర్యాప్తు ప్రారంభించారు. అనకాపల్లి నుంచి క్లూస్ టీమ్ శనివారం సాయంత్రం బ్యాంకు పరిసరాల్లో ఆధారాలు సేకరించింది. సిసిఎస్ సీఐ కె. అప్పలనాయుడు ఆధ్వర్యంలో సీసీ ఫుటేజీతో పాటు వేలు ముద్రలను పరిశీలించారు. దుండగుల ఆచూకీ కోసం సీసీ టీవీ ఫోటోలను సామాజిక మాధ్యమాల్లో షేర్ చేశారు. చోడవరం సీఐ పి. అప్పలరాజు నేతృత్వంలో దర్యాప్తు కొనసాగుతోంది. ఈ ఘటన నేపథ్యంలో మండలంలోని అన్ని బ్యాంకులు భద్రతా చర్యలను కఠినంగా పాటించాలని పోలీస్ శాఖ నోటీసులు జారీ చేసింది. ఈ దర్యాప్తులో ఏ. కోడూరు ఎస్ఐ డి. లక్ష్మీనారాయణ, స్థానిక పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మాతా రమాబాయి అంబేద్కర్ త్యాగం వెలకట్టలేనిది

**: బహుజన ఐక్యవేదిక**



**నర్సీపట్నం, ఫిబ్రవరి 7, మేజర్‌న్యూస్:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సతీమణి మాతా రమాబాయి అంబేద్కర్ జయంతి వేడుకలను బహుజన ఐక్యవేదిక ఆధ్వర్యంలో శనివారం నర్సీపట్నంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రమాబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం జరిగిన సభలో ఐక్యవేదిక కన్వీనర్ బహుజన బొట్టా నాగరాజు మాట్లాడుతూ, బాబాసాహెబ్ అంబేద్కర్ అత్యున్నత చదువులు చదివి, దేశానికి రాజ్యాంగాన్ని అందించడంలో రమాబాయి చేసిన త్యాగం సామాన్యమైనది కాదని కొనియాడారు. ఎన్నో కష్టనష్టాలను ఓర్చి, తన పిల్లలను సైతం కోల్పోయినప్పటికీ, అంబేద్కర్ లక్ష్య సాధనలో ఆమె వెన్నుముకగా నిలిచారని గుర్తుచేశారు. నేడు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు లభిస్తున్న సమాన హక్కులు, స్వేచ్ఛ ఆమె త్యాగఫలమేనని పేర్కొన్నారు. మహిళలందరూ రమాబాయిని ఆదర్శంగా తీసుకుని తమ పిల్లల చదువుల పట్ల శ్రద్ధ వహించాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ ఆశయాలను, రాజ్యాంగ విలువలను కాపాడుకోవడమే మనం ఆమెకు ఇచ్చే నిజమైన నివాళి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బహుజన ఐక్యవేదిక సభ్యులు ఎమ్. చిట్టియ్య మాస్టర్, కొల్లు గంగాధర్, బైపురెడ్డి బుల్లిబాబు, రాజు,సత్యవతి,మహిళలు మరియు స్థానికులు పాల్గొన్నారు.

# కశింకోట మీదుగా వందేమాతరం కోస్టల్ సైక్లోథాన్ - 2026

**– సగర్వంగా స్వాగతించిన పోలీసులు – మత్తు రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలి : సీఐ స్వామినాయుడు**



**అనకాపల్లి, ఫిబ్రవరి 7, మేజర్‌న్యూస్:** వందేమాతరం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సీఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న " సీఐఎస్ఎఫ్ వందేమాతరం కోస్టల్ సైక్లోథాన్ - 2026" కార్యక్రమంలో భాగంగా విశాఖపట్నం నుండి కాకినాడ వరకు సాగుతున్న సైకిల్ ర్యాలీ శనివారం కశింకోట పోలీస్ స్టేషన్ పరిధి గుండా విజయవంతంగా నిర్వహించబడిందని సీఐ అల్లు స్వామినాయుడు తెలిపారు. మత్తు పదార్థాల వినియోగానికి వ్యతిరేకంగా ప్రజల్లో అవగాహన కల్పించే ఉద్దేశంతో సైకిల్ ర్యాలీ నిర్వహించబడిందని, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. మత్తు పదార్థాలు వ్యక్తిగత జీవితాన్ని మాత్రమే కాకుండా సమాజ భవిష్యత్తును కూడా దెబ్బతీస్తాయని, మత్తు రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని ఈ సందర్భంగా సీఐ స్వామినాయుడు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కశింకోట ఎస్ఐలు కె.లక్ష్మణరావు, పి.మనోజ్ కుమార్, సీఐఎస్ఎఫ్ సిబ్బందితో కలిసి ర్యాలీకి మద్దతు అందించారు.

## ఘనంగా శివపార్వతుల కళ్యాణ మహోత్సవం



**టెక్కలి, ఫిబ్రవరి 7, మేజర్‌న్యూస్:** మండలంలో స్థానిక ఎన్టీఆర్ కాలనీ తొలుసూరుపల్లి రహదారిలో ఉన్న ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయంలో 15వ వార్షికోత్సవ కళ్యాణ మహోత్సవాలు శనివారం కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేకువజాము నుండి ఉమారామలింగేశ్వర స్వామి విగ్రహానికి విశేష పూజలు, పంచామృత సాహిత అభిషేకములు, 12 మంది దంపతులచే మహా రుద్రాభిషేకం, హోమం వేదమంత్రాలతో పండితులుతో ఘనంగా జరిగాయి. మధ్యాహ్నం మహా అన్న ప్రసన్న కార్యక్రమానికి చుట్టుపక్కల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామి వారు తీర్థప్రసాదాలు స్వీకరించుకున్నారు. సాయంత్రం 6 గంటల నుండి శివుడు పార్వతి విగ్రహాలకు వార్షికోత్సవ కళ్యాణం పండగ వాతావరణంలో జరిపారు. అనంతరం స్వామి వారిని తిరివిధిలో కూర్చోబెట్టి అర్చకులు పూతి.కాశిబాబు ఆధ్వర్యంలో ఊరేగింపు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో టిడిపి సంతకాల సేకరణ



**దేవరాపల్లి, ఫిబ్రవరి 7, మేజర్‌న్యూస్:** సీఎం చంద్రబాబు నాయుడుపై మాజీమంత్రి, వైసిపి నాయకులు అంబటి రాంబాబు చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా మండలంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం విస్తృతంగా నిర్వహిస్తున్నారు. మండలంలోని కలిగొట్ల గ్రామంలో శనివారం టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి, పిఎసిఎస్ అధ్యక్షులు దొగ్గ దేముడు నాయుడు ఆధ్వర్యంలో తారువ టీడీపీ గ్రామ శాఖ ఆధ్యక్షులు అల్లు సరోజ శ్రీనివాసరావు సంతకాలు సేకరణ చేశారు. ఈ కార్యక్రమానికి గ్రామాల్లో మంచి స్పందన లభిస్తుందని శ్రీనివాసరావు ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో జి. శిమ్మనాయుడు, జి. నాని, జి. దేముడునాయుడు, బి. పాలవెల్లి, జి. వెంకటరావు, కూటమి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పేకాట శిబిరంపై దాడి

**- ఐదుగురు వ్యక్తుల అరెస్ట్**



**ఎస్.రాయవరం, ఫిబ్రవరి 07, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా ఎస్పీ శ్రీ తుహిన్ సిన్హా ఐపీఎస్., నర్సీపట్నం సబ్ డివిజన్ డీఎస్పీ శ్రీ పి.శ్రీనివాసరావు ఆదేశాల మేరకు, జిల్లాలో అసాంఘిక కార్యకలాపాల నిర్మూలనే లక్ష్యంగా పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో, ఈరోజు ఎస్.రాయవరం ఎస్.ఐ విభీషణ రావు మరియు వారి సిబ్బందికి అందిన నమ్మదగిన సమాచారం మేరకు గోకులపాడు గ్రామ శివారులో ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో బహిరంగ ప్రదేశంలో పేకాట ఆడుతున్న ఐదుగురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి: నగదు: 3,700/-, 52 పేక ముక్కలను స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై కేసు నమోదు చేసినట్లు ఎస్.ఐ తెలిపారు. గ్రామంలో ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని, చట్టవిరుద్ధమైన పనుల గురించి సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలపాలని ఆయన కోరారు.

## గ్రూప్ 1 విజేతను అభినందించిన గ్రామస్తులు..



**నరసన్నపేట, ఫిబ్రవరి 7, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండలం రావులవలస గ్రామానికి చెందిన పైల సుందరరావు ఇటీవల విడుదలైన గ్రూప్ 1 ఫలితాలలో ప్రతిభ చూపి డీఎస్పీగా ఉద్యోగం సాధించిన సందర్భంగా గ్రామస్తులు శనివారం అభినందన సభ ఏర్పాటు చేశారు. గ్రూప్ వన్ సాధించి మొదటిసారిగా గ్రామానికి వచ్చిన ఊరేగింపుగా ఆహ్వానించారు. అనంతరము నిర్వహించిన సమావేశంలో సన్మానం చేశారు. 2025 డీఎస్సీలో ఉపాధ్యాయ ఉద్యోగాలు సాధించిన సాయి, రమ్య,లను కూడా రావులవలస గ్రామ పెద్దలు, పూర్వ విద్యార్థులు మండల నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులతో పాటు మండల విద్యాశాఖ అధికారి ఉప్పాడ శాంతారావు పాల్గొని ఉద్యోగాలు సాధించిన ముగ్గురిని అభినందించారు. రావులవలస ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు కూడా పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం 'డయల్ యువర్ ఏపీఈపీడీసీఎల్ సీఎండి'

**అనకాపల్లి ప్రతినిధి, ఫిబ్రవరి 07, మేజర్‌న్యూస్:** ఏపీఈపీడీసీఎల్ పరిధిలోని విద్యుత్ సంబంధిత సమస్యలను మరింత వేగవంతంగా పరిష్కరించే లక్ష్యంతో 'డయల్ యువర్ ఏపీఈపీడీసీఎల్ సీఎండి' విధానాన్ని సంస్థ ప్రవేశపెడుతుంది అని అనకాపల్లి ఏపీఈపిడిసిఎల్ పర్యవేక్షక ఇంజినీరు గొప్పు ప్రసాద్ శనివారం ఒక ప్రకటన లో పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ఈనెల 9 వ తేదీ నుంచి ప్రారంభిస్తున్నామని తెలిపారు. ప్రతి సోమవారం నిర్వహించనున్న డయల్ యువర్ సీఎండి కార్యక్రమాన్ని సంస్థ పరిధిలోని శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, విశాఖపట్నం, అనకాపల్లి, ఏ ఎస్ ఆర్ పాడేరు, రాజమహేంద్రవరం, కాకినాడ, డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ, ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లాలకు చెందిన విద్యుత్ వినియోగదారులు ఫోన్ నంబరు 8688400499 ద్వారా విద్యుత్ సంబంధిత సమస్యలను తెలియజేయవచ్చని వెల్లడించారు. విశాఖపట్నం ఏపీఈపీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో ఉదయం 10.30 నుంచి 11.30 గంటల వరకు డయల్ యువర్ సీఎండి కార్యక్రమాన్ని నిర్వహించనున్నామని తెలిపారు. విద్యుత్ సరఫరాలో తరచూ అంతరాయాలు, హెచ్చుతగ్గులు, కొత్త సర్వీసుల జారీలో జాప్యం, విద్యుత్ సరఫరా పునరుద్ధరణలో జాప్యం, ట్రాన్స్‌ఫార్మర్ల మార్పిడి, తదితర విద్యుత్ సంబంధిత సమస్యలపై ఫిర్యాదులను నేరుగా సీఎండి దృష్టికి తీసుకురావచ్చన్నారు. ఈ అవకాశాన్ని జిల్లా వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని పర్యవేక్షక ఇంజినీరు గొప్పు ప్రసాద్ విజ్ఞప్తి చేసారు.

# ఘనంగా విజ్ఞాన భారతి పాఠశాల వార్షికోత్సవ వేడుకలు



**అరకులోయ, ఫిబ్రవరి 7, మేజర్‌న్యూస్:** అరకులోయ విజ్ఞాన భారతి ఉన్నత పాఠశాల వార్షికోత్సవ వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ పాఠశాల 31వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాల నిర్వాహకులు అరకులోయ ఎమ్మెల్యే రేగం.మత్స్య లింగంకు పూలబొక్కేలు అందజేసి శాలువా కప్పి సత్కరించారు.వార్షికోత్సవ వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే జెండాను ఆవిష్కరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేగం. మత్స్యలింగం మాట్లాడుతూ విద్యార్థులు చిత్తశుద్ధితో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు.క్రమశిక్షణ,నైతిక విలువలు కలిగిన విద్యార్థులే రేపటి దేశ పౌరులని అన్నారు. నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు చదువుతోపాటు అన్నిరంగాల్లోనూ నైపుణ్యం సాధించాలని ఆయన ఆకాంక్షించారు.విద్యార్థులు డ్రగ్స్ వంటి చెడు వ్యసనాలకు బానిసలు కాకూడదని,లక్ష్యం వైపు పయనిస్తూ ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలన్నారు. వార్షికోత్సవం సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, జానపద నృత్యాలు సభికులను విశేషంగా ఆకట్టుకున్నాయి.ప్రతిభ చూపిన విద్యార్థులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. అనంతరం పాఠశాల యాజమాన్యం ఎమ్మెల్యేకు జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో విజ్ఞాన భారతి హై స్కూల్ ప్రధానాచార్యులు కె. వెంకట్రావు,విజ్ఞాన భారతి ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ కాపుగంటి. కృష్ణారావు,పాఠశాల బోధన, బోధనేతర సిబ్బంది,స్థానిక నాయకులు,విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# క్వాంటం వేలీ రాకతో ఆంధ్రప్రదేశ్ దిశదశ మారిపోతుంది

**⇨ బ్యాంకింగ్, ఫైనాన్షియల్, డేటా సెక్యూరిటీల్లో మరింత ఖచ్చితత్వం వస్తుంది ⇨ దక్షిణాసియాలోనే అతిపెద్ద క్వాంటం హబ్ కు అమరావతికి దక్కడం ఆనందంగా వుంది ⇨ తిరుమల లడ్డూలో కల్తీ నెయ్యి నిర్ధారణ జరిగినా , వైసిపి దొరణిలో మార్పు శూన్యం ⇨ విశాఖపట్నం పార్లమెంటు సభ్యులు మతుకుమిల్లి భరత్**



**విశాఖపట్నం, ఫిబ్రవరి 7, మేజర్‌న్యూస్:** అమరావతిలో రాబోతోన్న క్వాంటం వ్యాలీ ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తుకు ఒక దిశానిర్దేశం ఇవ్వబోతోందని విశాఖపట్నం పార్లమెంటు సభ్యులు మతుకుమిల్లి శ్రీభరత్ అన్నారు. విశాఖలో పలు అధికారిక కార్యక్రమాల్లో పాల్గొన్న ఆయన న్యూకాలనీలో మీడియాతో మాట్లాడుతూ బ్యాంకింగ్, ఫైనాన్షియల్, డేటా భద్రత విషయంలో క్వాంటం కంప్యూటింగ్ ఎంతో ఉపకరిస్తుందన్నారు..ఫార్మాసిటికల్స్ ట్రైల్స్ లో అనేక కాంపోనెంట్లను ఏకకాలంలో ధృవీకరించేందుకు క్వాంటం కంప్యూటింగ్ సహాయకారిగా మారుతుందన్నారు. ఐదు నుంచి పది సంవత్సరాలు పట్టే ఒక నూతన ఔషధ ఆవిష్కరణకు క్వాంటం కంప్యూటింగ్ ద్వారా ఆరు నెలల్లోనే తయారు చేయవచ్చన్నారు..దక్షిణ ఆసియా లోనే అతిపెద్ద క్వాంటం వ్యాలీ అమరావతిలో 1000 కోట్లకు పైగా పెట్టుబడులతో నెలకొల్పనుండటం ఒక వరమని అభివర్ణించారు...అమరావతి మేజర్ క్వాంటం కంప్యూటింగ్ హబ్ గా ఖ్యాతిగాంచబోతోందన్నారు. ఇదిలా వుండగా తిరుపతి లడ్డు కల్తీ నెయ్యి విషయమై వైసిపి దొరణిని ఎం.పి.మతుకుమిల్లి శ్రీభరత్ తప్పుపట్టారు...వైసిపి తన ఎజెండాను నెరవేర్చుకోవడానికి ఎటువంటి అబద్దానికైనా సిద్ధపడుతోందన్నారు. ఎన్ డి డి బి రిపోర్టు లో జంతు కొవ్వు ఉందని తేలింది కాబట్టే దేవుడి ప్రసాదంలో కల్తీ జరిగిందని సీఎం చంద్రబాబు మాట్లాడారన్నారు.సిట్ విచారణలో లడ్డు తయారీకి ఉపయోగించిన నెయ్యిలో కల్తీ జరిగినట్లు తేలిందని గుర్తుచేశారు. లడ్డూ తయారీకి సప్లై చేసిన 60 లక్షల కేజీలు సింథటిక్ నెయ్యి లో అసలు నెయ్యే లేదని , అనేక రసాయనాలు ఉన్నాయని నిర్ధారణ అయిందన్నారు..అసలు కల్తీ అనేదే జరగనట్టు పేటీఎం బ్యాచ్ ట్రోల్స్ చేస్తూ ట్రెండింగ్ టాపిక్ చేయాలని వైసీపీ ప్రయత్నిస్తోందన్నారు....జాతీయ మీడియాకు వైసిపి అధికార ప్రతినిధులు సమాధానం చెప్పలేని పరిస్థితుల్లో ఉన్నారన్నారు. లడ్డు కల్తీ జరిగిందని స్వయంగా వై.వి. సుబ్బారెడ్డి ఒప్పుకున్నారన్నారు...చార్జి షీట్ లో ఉన్న వాస్తవాలను కూడా వైసిపి నేతలు దాచి పెట్టి ప్రజలకు వక్రభాష్యాలు చెప్తున్నారన్నారు.

# విశాఖఉత్తర నియోజకవర్గంలో రెండు గణపతి దేవాలయాలకు కొలువుదీరిన ధర్మకర్తల మండళ్లు

**- ముఖ్య అతిథిగా పాల్గొన్న విశాఖపట్నం పార్లమెంటు సభ్యులు మతుకుమిల్లి భరత్ - భక్తి విశ్వాసాలకు మన దేవాలయాలే మూల స్థంభాలు - దేవాలయాల నిర్వహణ ఒక పవిత్రమైన బాధ్యత - ఆచారవ్యవహారాల్లో అలసత్వానికి తావుండరాదు**





**విశాఖపట్నం, ఫిబ్రవరి 7, మేజర్‌న్యూస్:** సమాజం ఎన్నో మార్పులు చవిచూస్తున్నప్పటికీ మన పూర్వీకుల నుంచి వస్తోన్న ఆధ్యాత్మిక విలువలను, భక్తిభావాన్ని ఎప్పటికీ నిలిపి వుంచేవి మన దేవాలయాలేనని వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపైనా వుందని విశాఖపట్నం పార్లమెంటు సభ్యులు ఎతుకుమిల్లి శ్రీభరత్ పిలుపునిచ్చారు...విశాఖ ఉత్తర నియోజకవర్గంపరిధిలోని న్యూకాలనీ శ్రీలక్ష్మీ గణేష్ దేవస్థానం, అలాగే సీతమ్మపేట శ్రీదుర్గా గణపతి దేవస్థానా లలో నూతన ధర్మకర్తల మండలి ప్రమాణస్వీకారోత్సవాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు...ఆలయ సంప్రదాయం ప్రకారం మేళతాళాలతో దేవాదాయ ధర్మాదాయశాఖ సిబ్బంది, పార్లమెంటు సభ్యులు శ్రీభరత్ కు ఘనంగా స్వాగతం పలికారు... స్వామిదర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం నూతన ధర్మకర్తల ప్రమాణస్వీకారాన్ని ఇరు చోట్లా వేడుకగా నిర్వహించారు...న్యూకాలనీ శ్రీలక్ష్మీ గణేష్ దేవస్థానం ధర్మకర్తల మండలి ఛైర్మన్ గా దువ్వి కాశీప్రసాద్ తో సహా తొమ్మిది మంది నూతన ధర్మకర్తలు ప్రమాణ స్వీకారం చేశారు...అలాగే సీతమ్మపేట శ్రీదుర్గా గణపతి దేవస్థానం ధర్మకర్తల మండలి ఛైర్మన్ గా నమ్మి రవికుమార్ తో సాహా తొమ్మిది మంది ధర్మకర్తలు ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు మతుకుమిల్లి శ్రీ భరత్ మాట్లాడుతూ అనాదిగా వస్తోన్న మన ఆచార వ్యవహారాలకు, దేవాలయ వ్యవస్థకు వున్న గౌరవ మర్యాదలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉందన్నారు....ఆలయాల్లో ధూప, దీప నైవేద్యాలకు ఏమాత్రం లోటు రాకుండా చూసుకోవాలని, భక్తుల మనోభావాలకు పెద్దపీట వేస్తూ దైవచింతనను పెంచే విధంగా ధర్మకర్తల మండలి బాధ్యతతో వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో విశాఖ ఉత్తర ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు, ఆంధ్రప్రదేశ్ కోఆపరేటివ్ ఆయిల్స్ సీడ్స్ అండ్ గ్రోవర్స్ ఫెడరేషన్ ఛైర్మన్ గండి బాబ్జీ, టిడిపి విశాఖపట్నం పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షులు చోడే పట్టాభిరామ్, ప్రధాన కార్యదర్శి లోడగల కృష్ణ, ఉత్తర నియోజకవర్గ కూటమి పార్టీల నేతలు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘరానా దొంగ అరెస్టు..

- 26 చోరీ కేసులను ఛేదించిన పోలీసులు
- బాధితుల ఫిర్యాదుతో కేసు నమోదు
- వరుస చోరీలకు పాల్పడుతున్న నిందితుడు
- సాంకేతిక పరిజ్ఞానంతో నిందితుడికి అరదండలు



(క్రైం బ్యూరో : మేజర్ న్యూస్)



విశాఖలో వరుస చోరీలకు పాల్పడుతున్న నిందితుడిని అరెస్టు చేసినట్లు విశాఖ నగర పోలీస్ కమిషనర్డాక్టర్ శంఖబ్రతబాగ్చి తెలిపారు.శనివారం పోలీస్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూవిశాఖ పరిధిలో రాత్రి వేళలల్లో ఇంటి తాళాలు పగులగొట్టి దొంగతనం చేసిన, 26 చోరీలును విజయవంతంగా ఛేదించిన గాజువాక క్రైమ్ పోలీసులను ఈ సందర్భంగా ఆయన అభినందించారు. కాకినాడ కి చెందిన ఘరానా దొంగ అచ్చి మహేష్ రెడ్డి అలియాస్ సన్నీను అరెస్ట్ చేసి, అతని వద్ద నుండి భారీ మొత్తంలోబంగారం, వెండి ఆభరణాలు స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. 2025 అక్టోబర్ 14న బాధితులుకన్నా శివ రామకృష్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు గాజువాక పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయడం జరిగిందిన్నారు.గాజువాక, జోగావనిపాలెం,ఎన్టీఆర్ నగర్ లో అద్దె ఇంటిలోతన కుటుంబంతో నివాసం ఉంటున్న ఫిర్యాదుదారుడు 2025 అక్టోబర్ 10న రాత్రి 8:30 గంటలకు లకి ఇంటికి తాళం వేసి, అతని కుమార్తె డాన్స్ ప్రోగ్రాం కోసం కుటుంబంతో కలసి అరుణాచలం వెళ్లడం జరిగిందన్నారు.అదే నెల 13వ తేదీన మధ్యాహ్నం అతని ఇంటి యజమానిపిర్యాది ఇంటి తాళాలు పగలగోట్టబడి ఉన్నట్లు గమనించి ఈ విషయం అతనికి ఫోన్ చేసి చెప్పడం జరిగిందన్నారు.వెంటనే పిర్యాది అరుణాచలం నుండి బయలుదేరి 14 న ఉదయం ఇంటికి వచ్చేసరికి ఇంటి తాళం పగలగోట్టబడి, ఇంటిలో సామాన్లు అన్ని చిందర వందరగా ఉన్నట్లు గుర్తించి, లోపలకి వెళ్లి చూడగా ఐరన్ భిరువా కూడా పగలగోట్టబడి అందులో ఉంచిన సుమారు 17 తులాలు బంగారం, 30 తులాల వెండి వస్తువులు మొత్తం విలువ రూ. 4,31,000 లు) చోరీ అయినట్లు గుర్తించి, గాజువాక పోలీస్ స్టేషన్ కి వచ్చి బంగారు ఆభరణాలు, నగదు రికవరీ చేసి అప్పగించాలని ఫిర్యాదు చేయడం జరిగిందని వెల్లడించారు. గాజువాక క్రైమ్ ఇన్స్పెక్టర్ కల్లూరి శ్రీనివాసరావు సదరు పిర్యాదు పై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించడం జరిగిందన్నారు.అదేవిదంగా సిటీలో గాజువాక పోలీస్ స్టేషన్,అరిలోవ పోలీస్ స్టేషన్, మల్కాపురం పోలీస్ స్టేషన్, పెందుర్తి పోలీస్ స్టేషన్, దువ్వాడ పోలీస్ స్టేషన్ పరిదిలలో కూడా ఇదే తరహాలో కొద్ది నెలలుగా నేరాలు జరగడం, అదిక మొత్తంలోబంగారం, వెండి, నగదులను దుండగుడు దొంగలించుకుపోయినందుకు గాను విశాఖ సిటీ పరిదిలో సుమారు పలు



కేసుల నమోదు చేసినట్లు గుర్తించడం జరిగిందన్నారు. విశాఖ నగరంలో జరిగిన 26 దొంగతనం కేసులలో మొత్తం 1084.94 గ్రాముల బంగారం, 6333.5 గ్రాముల వెండి, నగదు రూ.40,500 ల మొత్తం చోరి సొత్తు విలువ రూ. 24,66,770 లు ఉంటుందని నిర్ధారించడం జరిగిందన్నారు.పై విధంగా వరుస దొంగతనాలు కేసులు నమోదు కావడం, పైగా నేరస్తుడు నేరస్థలంలో ఎలాంటి ఆధారాలు దొరకకుండాచాల చాకచక్యంగా దొంగతనాలు చేస్తున్న క్రమంలో, ఈ కేసులను సవాలుగా స్వీకరించి, స్పెషల్ టీమ్స్ ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. సదరు క్రైమ్ టీంలు, తమ దర్యాప్తులో భాగంగా సాంకేతిక పరిజ్ఞానం, నగరంలో సిసి కెమెరాలను ఉపయోగించి ముద్దాయిని గురించి పూర్తి వివరాలు సేకరించి ఈనెల 7న ఉదయం మింది ఆర్చ్ రోడ్,గాజువాక వద్ద ముద్దాయిను సౌత్ క్రైమ్ ఇన్స్పెక్టర్ కే. శ్రీనివాస రావు అరెస్టు చేశారని వెల్లడించారు.మాధవధారలో గల మాధవ స్వామి కళ్యాణ మండపం సమీపంలో పార్క్ స్ట్రీట్ లో నిందితుడుఅచ్చి మహేష్ రెడ్డి అలియాస్ సన్నీ నివాసం ఉంటున్నట్లు చెప్పారు. విశాఖప పరిధిలో గల పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో దొంగలించిన బంగారం, వెండి తో పాటు మొత్తం 26 కేసులకి సంబదించిన కేసులలో పోయిన 699 గ్రాములు బంగారు ఆభరణాలు, 3 కేజిల 805 గ్రాములు వెండి ఆభరణాలు, మొత్తం విలువ - 15,63,980లు, అంతే కాకుండా దొంగతనం చేయగా వచ్చిన డబ్బులతో ఖరీదైన బీఎండబ్ల్యూ కారుని, నేరానికి ఉపయోగించిన నెంబర్ ప్లేట్ లేని ఒక స్కూటీ, హెల్మెట్, ఐరన్ రాడ్, టోపీ, పేస్ మాస్క్, సుత్తి, స్క్రూ డ్రైవర్, కట్టింగ్ ప్లేయర్, డ్రిల్లింగ్ మిషన్ బిట్ లని కూడా ముద్దాయి నుంచి స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు.

### బాల్యం నుంచే నేర ప్రవృత్తి..

బాల్యం నుంచే లగ్జరీ లైఫ్ కు అలవాటు పడిన నిందితుడు పలు దొంగతనాలు చేస్తూ ఉండేవాడని సిపి చెప్పారు.అతను 15 సంవత్సరాల వయస్సు లోనే విశాఖ పి.యం పాలెం పరిధిలో 4 దొంగాతనలు చేస్తూ పట్టుబడి, జువెనైల్ హోం కి వెల్లడమైనదన్నారు. అక్కడ నుంచి విడుదలై బయటికి వచ్చిన తర్వాత, కాకినాడ టౌన్, సర్పవరం, రామచంద్రాపురం, ఇంద్రారపాలెం, రాజమశేడ్రి పోలీస్ స్టేషన్ లలో సుమారు 32 పై దొంగతనాలు చేసి అరెస్ట్ అయ్యాడని వెల్లడించారు.గతంలో రాజమశేడ్రి సెంట్రల్ జైలులో 14 నెలలు శిక్ష కూడా అనుభవించాడని తెలిపారు.మొత్తం అన్ని కేసులు కలిపి సుమారు 60 కి పైగా ఇంటి దొంగతనం కేసులు ఉన్నాయన్నారు.

# చంద్రయాన్ ప్రయోగంపై విద్యార్థులకు అవగాహన



**విశాఖ ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 7, మేజర్‌న్యూస్:** ఆంధ్ర విశ్వవిద్యాలయం వాతావరణ శాస్త్రం మరియు సముద్ర విజ్ఞాన విభాగంలో గ్రహాలపై రోవర్లను సురక్షితంగా దించడానికి నడపడానికి వాతావరణ శాస్త్ర నిపుణుల అవసరం ఎంతో ఉందని చెప్పారు. అంగారక వాతావరణాన్ని అధ్యయనం చేయడం ద్వారా మన భూమితో సహా ఇతర గ్రహాల శీతోష్ణస్థితి పరిణామాన్ని అర్థం చేసుకోవచ్చునని చెప్పారు.విజయం సాధించాలంటే నిరంతర కృషి, అంకితభావం మరియు పట్టుదల ముఖ్యమని ఆయన పేర్కొన్నారు.అంగారకుడు మరియు చంద్రుని రహస్యాలను ఛేదించడానికి సరికొత్త ఆలోచనలు కావాలని, సరైన అంకితభావం ఉంటే, ఈ విభాగం విద్యార్థులు భవిష్యత్తులో అంగారకుడిపై వాతావరణ చిక్కుముడులను విప్పగలరు," అని డాక్టర్ ప్రసాద్ ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో వాతావరణ శాస్త్ర విభాగం అధ్యాపకులు, పరిశోధకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు. ముగింపులో జరిగిన ముఖాముఖి సెషన్లో విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు డాక్టర్ ప్రసాద్ సమాధానాలిస్తూ పరికరం పనితీరు మరియు భారతదేశ భవిష్యత్తు గ్రహాంతర మిషన్ల గురించి వివరించారు అఫ్ మెటీయోరాలజీ అండ్ ఓసెనోగ్రఫీ రీసెర్చ్ లాబొరేటరీ పి ఆర్ ఎల్ సీనియర్ శాస్త్రవేత్త మరియు చంద్రయాన్-3 లోని చ ఎస్ టీ ఈ ప్రయోగ ముఖ్య పరిశోధకులు పి ఐ అయిన డాక్టర్ కరణం దుర్గా ప్రసాద్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన "క్వెస్ట్ టు మూన్ అండ్ మార్స్" (చంద్రుడు మరియు అంగారకుడి దిశగా అన్వేషణ) అనే అంశంపై విద్యార్థులను ఉద్దేశించి ప్రత్యేక ప్రసంగం అందించారు.భారతదేశ గ్రహాంతర పరిశోధనల్లో కీలక పరిశోధనలు నిర్వహిస్తున్న డాక్టర్ ప్రసాద్ దేశం సాధించిన ఇటీవలి అంతరిక్ష విజయాలను తెలియజేస్తూ ఈ రంగంలో వాతావరణ శాస్త్ర విద్యార్థులకు లభించే విస్తృత అవకాశాలను వివరించారు.ఈ ఉపన్యాసంలో ప్రధానంగా చంద్రయాన్-3 మిషన్ పై సమగ్రంగా వివరందారు. ముఖ్యంగా చంద్రుని ఉపరితల ఉష్ణ భౌతిక ధర్మాలను అధ్యయనం చేయడానికి రూపొందించిన చంద్ర ష్. సూరపేస్ తెరమోఫీజికల్ ఎక్స్పెరిమెంట్ అంశాలను డాక్టర్ ప్రసాద్ వివరించారు. చంద్రుని దక్షిణ ధ్రువంపై మొట్టమొదటిసారిగా ఉష్ణోగ్రత ప్రొఫైల్ను ఈ పరికరం అందించిందన్నారు.

# విద్యాంజలి ఒక అమృత కలశం

## : మండల విద్యాశాఖాధికారుణులు



**భీమిలి, ఫిబ్రవరి 07,మేజర్‌న్యూస్:** విద్యాంజలి ప్రధాన ఆలోచన ఒక ప్రత్యక్ష అనుసంధానం ద్వారా విద్యాశాఖ ఆధ్వర్యంలో విద్యాంజలి వెబ్ పోర్టల్ ద్వారా సమాజంలో ఉన్న వాలంటీర్లు తమకు నచ్చిన ప్రభుత్వ లేదా ప్రభుత్వ సహాయ పాఠశాలలతో నేరుగా కనెక్ట్ అయి ఆయా పాఠశాల కావలసిన సౌకర్యాలు కల్పించడమే. ఈరోజు ఉదయం 9 నుండి సాయంత్రం ఐదు వరకు స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల చిట్టివలస నందు మండల విద్యాశాఖ భీమునిపట్నం వారి ఆధ్వర్యంలో మండలంలో పనిచేస్తున్న ప్రాథమిక ప్రాథమికోన్నత మరియు ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో విద్యాంజలి వెబ్ పోర్టల్ పై అవగాహన కలిగించడానికి సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక శిక్షణ పొందిన రాష్ట్ర మరియు జిల్లాస్థాయి రిసోర్స్ పర్సన్లు కే.సన్యాసినాయుడు, నందగోపాల్ ప్రధానోపాధ్యాయులకు శిక్షణను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులకు సందేహాల నివృతి చేయడానికి ప్రత్యేక ఏర్పాట్లు అందించారు. ప్రధానోపాధ్యాయులు అందరికీ మధ్యాహ్న భోజనం కూడా మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఏ పాఠశాలకైనా తమకు కావలసిన సదుపాయాలు గాని వసతులు గాని సౌకర్యాలు గాని విద్యాంజలి వెబ్ పోర్టల్ లో రిజిస్టర్ అయినట్లయితే విద్యాశాఖ ద్వారా అనుమతి పొందిన కొంతమంది వాలంటీర్లు ఆయా సదుపాయాలను సౌకర్యాలను ఉచితంగా అందిస్తారని మండల విద్యాశాఖాధికారుణులు1డ2 ఎం. శివరాణి, ఏ.జయప్రదలు తెలియ జేశారు. జాతీయ విద్యా విధానం 2020 యొక్క దృష్టి విద్యాంజలి కార్యక్ర మమని భారతదేశంలో విద్యను సమూలంగా మార్చడానికి సమాజ భాగస్వా మ్యం చాలా కీలకమని జాతీయ విద్యా విధానం నొక్కి చెప్తుందని తెలియ జేశారు. ముఖ్యంగా విద్యార్థుల భద్రతకు వారి అభివృద్ధికి పునాది వేస్తూ వారి జీవితాల్లో సానుకూల మార్పు తీసుకురావడమే అంతిమ లక్ష్యమని పాఠశాల సముదాయ కమిటీ చైర్మన్ డి.ఆదినారాయణ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వై. జగన్నాథ స్వామి, తిరుమల శ్రీదేవి, శివ జ్యోతి, అదేవిధంగా సిఆర్పిలు త్రినాథ్, శివ దయాలు, కొండ పాల్గొన్నారు.

# మంత్రి అచ్చెన్నాయుడు చొరవతో పల్లెల్లో రహదారులు

## - 25 రహదారులు..రూ.22 కోట్లు మంజూరు చేసిన ప్రభుత్వం - స్పెషల్ అసిస్టెన్స్ టు స్టేట్స్..ఫర్ క్యాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్ (ఎస్ఏఎస్సీఐ) కింద నిధులు మంజూరు



**కోటబొమ్మాళి, ఫిబ్రవరి 7, మేజర్‌న్యూస్:** వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు గారు ప్రాతినిధ్యం వహిస్తున్న టెక్కలి నియోజక వర్గంలో అభివృద్ధి పరుగులు తీస్తుంది. 20 నెలల కాలంలో గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తూ సత్ఫలితాల సాధనలో ముందంజలో ఉంది. మంత్రి అచ్చెన్నాయుడు నేతృత్వంలో.. టెక్కలి నియోజక వర్గంలో నాలుగు మండలాల పరిధిలో గ్రామీణ రహదారులకు మహర్దశ రానుంది. ఆ రోజు వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో అస్తవ్యస్తంగా ఉన్న రహదారుల విషయమై జరిగిన ఆందోళనలు అన్నీ ఇన్నీ కావు. ప్రజలు నిత్యం రాకపోకలు సాగించే రహదారులు ఛిద్రమై ప్రమాదాలకు నిలయంగా మారాయి. కూటమి ప్రభుత్వం పాలనా పగ్గాలు అందుకున్నాక రహదారులపై దృష్టి పెట్టింది. నియోజక వర్గంలో నాలుగు మండలాల గ్రామాల పరిధిలో అనుసంధాన రహదారులకు ప్రభుత్వం22 కోట్ల రూపాయలు మంజూరు చేయడం శు భపరిణామం. మొత్తం 25 బీటీ రహదారులు నిర్మాణానికి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. తత్ ఫలితంగా పల్లెల రహదారుల పునర్నిర్మాణంతో ప్రయాణికుల కష్టాలు తీరనున్నాయి. పల్లెల ముఖచిత్రం మార్పు, ప్రగతి అన్నవి సాధ్యమై సానుకూల ఫలితాలు కనపడనున్నాయి. ఇందుకు తగ్గ రీతిలో యంత్రాంగాన్ని సమన్వయ పరుస్తూ మంత్రి అచ్చెన్నాయుడు తీసుకుంటున్న చొరవ కారణంగా టెక్కలి నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు ఇకపై మరింత జోరందుకుని, ఇక్కడి గ్రామీణ రహదారులకు మహర్దశ రానుంది.

## డీఎస్పీగా ఎంపికైనవారిని అభినందించిన

# ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి



నరసన్నపేట, ఫిబ్రవరి 7, మేజర్‌న్యూస్: నరసన్నపేట మండలం, రావులవలస గ్రామానికి చెందిన పైల సుందరరావు, ఎచ్చెర్ల మండలం , ఎమ్మెస్. పురం గ్రామానికి చెందిన సంపతిరావు శివనాగ గౌరీ డీఎస్పీగా ఎంపిక కావడం గర్వకారణమని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు. ఈ సందర్భంగా కత్తిరివానిపేట క్యాంపు కార్యాలయంలో మర్యాదాపూర్వకంగా ఎమ్మెల్యే ని కలిశారు. డీఎస్పీగా ఎంపికైన నేపథ్యంలో వారిద్దరిని చిరు సన్మానం చేసి, అభినందించారు. కఠినమైన పోటీ పరీక్షల్లో విజయం సాధించి పోలీసు సేవల్లో ఉన్నత స్థానం దక్కించుకోవడం యువతకు ఆదర్శమని, భవిష్యత్తులో ప్రజలకు న్యాయం చేయడంలో నిబద్ధతతో సేవలందించాలని ఎమ్మెల్యే గారు ఆకాంక్షించారు. ఎమ్మెల్యే కలిసిన వారిలో మాజీ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చౌదరి నారాయణమూర్తి గారు, డీసీఎంఎస్ ఛైర్మన్ చౌదరి అవినాష్ , నరసన్నపేట వంశధార డిస్ట్రిబ్యూటరి కమిటీ ఛైర్మన్ శిమ్మ చంద్రశేఖర్ , మాజీ సర్పంచ్ శిమ్మ జగన్నాథం, పల్లి శంకర్ నాయుడు , పంచి రెడ్డి శ్రీధర్ , పాపారావు ,బలగ ప్రహర్ష , నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు రావాడ గణపతిరావు, పల్లి ధర్మేంద్ర మరియు యువత తదితరులు పాల్గొన్నారు.

## 11న ఏయూలో రక్తదాన శిబిరం

### -స్వచ్ఛంద రక్తదాతలకు ఆహ్వానం

విశాఖ ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 7, మేజర్‌న్యూస్: ఆంధ్రవిశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ఈ నెల 11వ తేదీన రక్తదాన శిబిరానిన నిర్వహిస్తున్నట్లు ఏయూ వైద్యాధికారి డాక్టర్ రామేశ్వర్ తెలిపారు. బుధవారం ఉదయం 9.30 గంటల నుంచి సౌత్ క్యాంపస్లోని వైద్య కేంద్రంలో ఈ రక్తదాన శిబిరం నిర్వహిస్తారు. హెల్పింగ్ హార్ట్స్- విశాఖపట్నం బ్లడ్ డోనర్స్ క్లబ్ సౌజన్యంతో ఈ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నారు. ఏయూ ఉద్యోగులు, విద్యార్థులతో పాటు నగరపౌరులు సైతం స్వచ్ఛందంగా రక్తదానం చేయవచ్చునని సూచించారు. రక్తకొరతను నివారించే విధంగా, ఆపద సమయంలో విలువైన ప్రాణాలకు రక్షించే ప్రాణదాతలుగా రక్తదాతలు నిలుస్తారన్నారు. ఇటువంటి సమాజహిత కార్యక్రమంలో నగరవాసులు భాగస్వాములు కావాలని, స్వచ్ఛంద రక్తదాతలుగా నిలవాలని సూచించారు.

# రైతులకు సంపూర్ణ భద్రత



కోటబొమ్మాళి, ఫిబ్రవరి 7, మేజర్‌న్యూస్: డ్రాఫ్ట్ పట్టాదారు పాస్ పుస్తకాలు ద్వారా రైతులకు సంపూర్ణ భద్రత కల్పించడమే ప్రభుత్వ ధ్యేయమని సీనియర్ టీడీపీ కార్యకర్త నక్క కృష్ణ అన్నారు. శనివారం దంత గ్రామ సచివాలయం ఆవరణలో పలువురు రైతులకు డ్రాఫ్ట్ పట్టాదారు పాస్ పుస్తకాలు అందజేశారు. గత ప్రభుత్వంలో తప్పుగా వచ్చిన పాస్ పుస్తకాలు ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో ఎలాంటి తప్పిదాలు లేకుండా పుస్తకాలు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ పంపిణీ కార్యక్రమంలో వీఆర్వో షణ్ముఖ రావు, కార్యకర్తలు శిమ్మ వెంకట రావు తదితరులు ఉన్నారు.

# నీటిని వృథా చేయవద్దు...

# చెరువులు, కుంటలు నింపుకోండి

### వేసవి నీటి ఎద్దడి నివారణకు ముందస్తు చర్యలు

### జిల్లా అధికారులకు మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశాలు



కోటబొమ్మాళి, ఫిబ్రవరి 7, మేజర్‌న్యూస్: రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకుని వంశధార ప్రాజెక్టు నీటిని వినియోగించు కోవాలని, ప్రాజెక్టులో ఉన్న నీటిని విడుదల చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఈ మేరకు కలెక్టర్, వంశధార ప్రాజెక్టు అధికారులతో ఫోన్లో మాట్లాడి పలు కీలక ఆదేశాలు ఇచ్చారు. ప్రాజెక్టు నీటిని విడిచిపెట్టాక చెరువులు, కుంటలు నింపుకుని కేవలం తాగునీటికే వాడుకోవాలని రైతాంగానికి స్పష్టం చేశారు. ఈ విషయమై క్షేత్ర స్థాయిలో రైతాంగానికి అవగాహన కల్పించాలని సూచించారు. నీటి లభ్యత విషయమై సానుకూలంగా ఆలోచించాలని ప్రజలను కోరారు. ప్రాజెక్టు నుంచి విడిచిపెట్టిన నీటితో చెరువులు, కుంటలు నింపుకోవాలని తద్వారా రానున్న వేసవి ఎద్దడి నివారించుకోవచ్చని అన్నారు. ముఖ్యంగా చెరువులు, కుంటలు నిండడంతో తాగునీటి అవసరాలు తీర్చుకునే నిమిత్తం మూగ జీవాలకు సైతం ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రస్తుతం ప్రాజెక్టులో ఉన్న నీటిని వెంటనే విడిచిపెట్టాలని చెప్పారు . అధికారులకు మౌఖిక ఆదేశించారు. తద్వారా రానున్న కాలంలో నీటి ఎద్దడి నివారణ సాధ్యం కానుందని, అలానే నీటి వనరుల లభ్యత తక్కువగా ఉండడంతో ప్రాజెక్టు పరివాహక ప్రాంతాలు ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని కేవలం తాగునీటి అవసరాలకే ప్రాజెక్టు నీటిని వాడుకోవాలని, వ్యవసాయ అవసరాలకు వాడుకోవద్దని స్పష్టం చేశారు.

## ఎండల మల్లిఖార్జున స్వామి శివరాత్రి ఉత్సవాలు

### బ్రోచర్‌ను ఆవిష్కరించిన మంత్రి అచ్చెన్నాయుడు



కోటబొమ్మాళి, ఫిబ్రవరి 7, మేజర్‌న్యూస్: శ్రీ ఎండల మల్లిఖార్జున స్వామి దేవాలయంలో నిర్వహించనున్న మహా శివరాత్రి ఉత్సవాల బ్రోచర్‌ను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు నిమ్మాడ క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, శివరాత్రి ఉత్సవాలకు తరలివచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని అధికారులను ఆదేశించారు. భక్తుల సౌకర్యార్థం తాగునీరు, విద్యుత్ సరఫరా, పారిశుద్ధ్యం, రవాణా, భద్రత వంటి అన్ని మౌలిక వసతులు సమర్థవంతంగా ఏర్పాటు చేయాలని సూచించారు. ఉత్సవాల సమయంలో క్రమబద్ధమైన దర్శన ఏర్పాట్లు చేయడంతో పాటు శాంతి భద్రతలకు ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు. మహా శివరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో, శాంతియుతంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ, పోలీస్, రెవెన్యూ సహా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

## గురుకులంలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

### ప్రిన్సిపాల్ శ్రీనివాస్ దేవి



శ్రీకాకుళం, ఫిబ్రవరి 7, మేజర్‌న్యూస్ : పెద్దపాడు డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ బాలికల గురుకులంలో 2026-27 విద్యా సంవత్సరం 5వ తరగతి నుంచి ఇంటర్ ప్రథమ సంవత్సరం వరకు ప్రవేశాలను కోరుచున్నామని గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ దేవి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. బాలికలు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలన్నారు. అర్హత కలిగిన బాలికలు ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ కొరకు రూ.100 రుసుము చెల్లించి https://apbragcet.apcfss.in వెబ్ సైట్ ద్వారా జనవరి 20వ తేది నుండి ఫిబ్రవరి 19 వ తేది వరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని ఆమె తెలిపారు. సందేహాలు, పూర్తి వివరాలకు 94408 27106 నెంబర్ ను ప్రదించాలన్నారు.

## ఆమదాలవలస మున్సిపాలిటీ పరిధిలో బార్ కు డ్రా



శ్రీకాకుళం, ఫిబ్రవరి 7, మేజర్‌న్యూస్: ఆమదాలవలస మున్సిపాలిటీ పరిధిలో బారు ఏర్పాటు కు జిల్లా రెవెన్యూ అధికారిలక్ష్మణమూర్తి సమక్షంలో శనివారం కలెక్టరేట్ లో డ్రా తీశారు. డ్రాలో నాలుగు అప్లికేషన్లు వచ్చినవి. నాలుగు అప్లికేషన్ల డ్రా తీయగా గొండు రవికు డ్రాలో బారు వచ్చినది. ఈ డ్రాలో డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డి శ్రీకాంత్ రెడ్డి, ప్రొహిబిషన్ ఒ ఎక్సైజ్ సూపరింటెండెంట్ సిహెచ్ తిరు పతి నాయుడు, ఆఫీసు సూపరింటెండెంట్ రవి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## జీడి మామిడి సాగు పై అవగాహన సదస్సు




ఆమదాలవలస, ఫిబ్రవరి 7, మేజర్‌న్యూస్: ఆమదాలవలస కృషి విజ్ఞాన కేంద్రంలో జిల్లా స్థాయి జీడిమామిడి సదస్సును శనివారం నిర్వహించారు. జీడిమామిడిలో సాగు యాజమాన్య పద్ధతులు పాటించి అధిక దిగుబడి సాధించవచ్చునని ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం డైరెక్టర్ ఆఫ్ ఎక్స్టెన్షన్ డాక్టర్ శివన్నారాయణ తెలిపారు. అంతర పంటలు వేసుకోవడం వల్ల అదనపు ఆదాయాన్ని తీసుకోవచ్చుని, జీడి పళ్ళు, జీడిపిక్కలు నుంచి విలువ ఆధారిత ఉత్పత్తులు తయారు చేయడం ద్వారా రైతులు అధిక ఆదాయాన్ని పొందవచ్చునని తెలియజేశారు. కెవికె ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ కె.భాగ్యలక్ష్మి మాట్లాడుతూ విలువ ఆధారిత ఉత్పత్తుల ద్వారా అధిక ఆదాయాన్ని సంవత్సరం మొత్తం మీద పొందవచ్చునని తెలియజేశారు. జీడీ పండ్లతో చేసే సిరప్, జామ్, జెల్లీ, క్యాండీ, పచ్చడి తయారీ గురించి తెలియజేశారు. ఉద్యాన శాస్త్రవేత్త డాక్టర్ వి. హరికుమార్ మాట్లాడుతూ జీడి మామిడి తోటల యొక్క సాగు పద్ధతులు, పూత యాజమాన్యం, చీడ పీడల యాజమాన్యం, వేరు తొలుచు పురుగు నివారణ, యాజమాన్యం, నూతన రకాలు, అంటు మొక్కల ప్రాముఖ్యత , అంటుకట్టె పద్ధతి పైన అవగాహన కల్పించారు. అంతర పంటల పైన అవగాహన కల్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం జిల్లా నలువైపుల నుంచి 150 మందికి పైగా రైతులు ఉత్పత్తిదారుల సంఘాలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జి.ఎస్ రాయ్, డాక్టర్ సిహెచ్. బాలకృష్ణ, డాక్టర్ ఎస్. కిరణ్ కుమార్, డాక్టర్ బి.సునీత పాల్గొన్నారు.

# వెల్ఫేర్ బోర్డులో పెండింగులో ఉన్న క్లెయిములను వెంటనే చెల్లించాలి!

**• ఎఐటియుసి భవననిర్మాణ కార్మిక సంఘం నేతల డిమాండ్!**

**విశాఖపట్నం, ఫిబ్రవరి 7, మేజర్‌న్యూస్:** భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమక్షంలో ఐదో తేదీన జరిగిన సమీక్షా సమావేశంలో గత ఐదేళ్లుగా పెండింగులో ఉన్న క్లెయిముల చెల్లింపు గురించిన ప్రస్తావన లేకపోవడంతో కార్మికులు నిరాశకు గురయ్యారని ఆంధ్రప్రదేశ్ భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంఘం (ఎఐటియుసి అనుబంధం ) రాష్ట్ర , ప్రధాన కార్యదర్శి పడాల రమణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆమేరకు శుక్రవారం వారొక మీడియా ప్రకటన విడుదల చేశారు. వై. ఎస్. జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో మూలనపెట్టిన భవన నిర్మాణ కార్మిక వెల్ఫేర్ బోర్డును పునరుద్ధరించడం , కొన్ని పాత పథకాలను కొనసాగించాలని నిర్ణయించడం సంతోషకరమని వారా ప్రకటనలో పేర్కొన్నారు. అయితే కార్మికులు ఎంతగానో ఎదురు చూస్తున్న రెండు కీలక పథకాల గురించి నిన్నటి సమీక్షా సమావేశంలో ప్రస్తావన లేకపోవడంతో కార్మికులు ఆందోళన చెందుతున్నారని వారు పేర్కొన్నారు. వెల్ఫేర్ బోర్డును పునరుద్ధరించాలని , పాత క్లెయిములు చెల్లించాలని, గత రెండు సంవత్సరాలుగా భవననిర్మాణ కార్మికులు ఎన్నో పోరాటాలు సాగించారనీ, కార్మిక సమస్యలు పరిష్కారం చేస్తామని కూటమి నేతలు హామీలు కూడా ఇచ్చారనీ వారా ప్రకటనలో గుర్తు చేశారు. ఆలస్యంగానే అయినా ముఖ్యమంత్రి స్పందించి సమీక్షా సమావేశం నిర్వహించడాన్ని స్వాగతిస్తున్నామని పడాల వెంకట రమణ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.వెల్ఫేర్ బోర్డును పునరుద్ధరించడం, కొత్త సభ్యుల నమోదు , పెళ్లి కానుక, ప్రసూతి సౌకర్యం, సహజ మరణం సందర్భంగా ఇచ్చే సహాయం , మట్టి ఖర్చులు,



వంటి పాత పథకాలను కొనసాగించాలని నిర్ణయం తీసుకోవడం హర్షణీయమని వారు పేర్కొన్నారు. కార్మికులకు ఆరోగ్య పరీక్షలు చేయడం, వైద్య సహాయం అందించడం , నైపుణ్య శిక్షణలు ఇవ్వాలన్న ప్రతిపాదనలు మంచివేనని వారా ప్రకటనలో అభిప్రాయ పడ్డారు. అయితే కార్మికులు గత ఐదేళ్లుగా ఎంతో ఆశగా ఎదురు చూస్తున్న 46 వేల పెండింగు క్లెయిముల చెల్లింపు సమస్యపై ఈ సమావేశం ఎలాంటి నిర్ణయాన్ని ప్రకటించకపోవడం కార్మికులను నిరాశకు గురి చేసిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

# క్షణాల్లో స్పందించిన ద్వారకా పోలీసులు..

**• ఆటోలో మరిచిపోయిన బ్యాగ్‌ను గుర్తించి బాధితురాలికి అందజేసిన పోలీసులు • పోలీసుల సేవపై బాధితురాలి హృదయపూర్వక కృతజ్ఞతలు**

(విశాఖ క్రైం : మేజర్ న్యూస్)

విశాఖ పోలీసుల చురుకైన పని తీరు మరోసారి ప్రజల విశ్వాసాన్ని చాటింది. ఆటోలో మరిచిపోయిన బ్యాగ్‌ను కేవలం గంటల వ్యవధిలోనే గుర్తించి, అందులోని విలువైన వస్తువులతో సహా బాధితురాలికి సురక్షితంగా అప్పగించి మానవత్వానికి మేటి ఉదాహరణగా నిలిచారు.శనివారం ఉదయం ఎన్.ఎ.డి జంక్షన్ నుంచి ఆటోలో ప్రయాణించిన ఒక మహిళ, ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద దిగే సమయంలో తన బ్యాగ్‌ను ఆటోలోనే మరిచిపోయారు. కొంతసేపటికి విషయం గుర్తించిన ఆమె వెంటనే ద్వారకా పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు.ఫిర్యాదు అందగానే ద్వారకా పోలీస్ స్టేషన్ క్రైమ్ ఎస్.ఐ తక్షణమే స్పందించి, సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో పాటు సీసీటీవీ ఫుటేజ్‌ను పరిశీలించి ఆటో నంబర్‌ను గుర్తించారు. తద్వారా ఆటో డ్రైవర్ చిరునామాను తెలుసుకుని సంప్రదించగా, ఆయన స్వయంగా బ్యాగ్‌ను పోలీస్ స్టేషన్‌కు తీసుకొచ్చాడు.ఆటో డ్రైవర్ సమక్షంలో బ్యాగ్‌ను



పరిశీలించగా, అందులో ఉన్న రెండు చెవిపోగులతో పాటు ఇతర వస్తువులు సురక్షితంగా ఉన్నట్లు నిర్ధారించారు. అనంతరం బ్యాగ్‌ను బాధితురాలు సువర్ణ పోలీస్ అధికారులు అప్పగించారు.ఈ సందర్భంగా బాధితురాలు తక్షణ స్పందనతో సహకరించిన విశాఖ నగర పోలీసులకు, ముఖ్యంగా ద్వారకా పోలీస్ స్టేషన్ అధికారులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. నగరంలో పోలీసుల నిబద్ధత, చురుకుదనం ప్రజల భద్రతకు ఎంత కీలకమో మరోసారి స్పష్టమైందని నగరవాసులు ప్రశంసలు కురిపిస్తున్నారు.

# విద్యార్థులతో ముఖాముఖి చర్చించిన సీపీ శంఖబ్రత బాగ్చీ..

**• విద్యార్థుల్లో చైతన్యం రేపిన నగర పోలీస్ కమిషనర్ • సమాజ భద్రతకు సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ కృషి • ప్రభుత్వ కళాశాలలో విజయవంతమైన అవగాహన సదస్సు**



(విశాఖ క్రైం : మేజర్ న్యూస్)

మత్తు పదార్థాల దుష్ప్రభావాల నుంచి యువతను రక్షించడమే లక్ష్యంగా విశాఖ సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ ఆధ్వర్యంలో నిర్వహించిన యాంటీ నార్కోటిక్స్ అవగాహన సదస్సు విజయవంతంగా నిర్వహించారు. కంచరపాలెంలోని ప్రభుత్వ కెమికల్ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థుల్లో గణనీయమైన చైతన్యం కనిపించింది.ఈ సదస్సుకు విశాఖ నగర పోలీస్ కమిషనర్ మరియు సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ ఛైర్మన్ డాక్టర్ శంఖబ్రత బాగ్చీ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. మత్తు పదార్థాల వల్ల కలిగే శారీరక, మానసిక మరియు సామాజిక నష్టాలను ఆయన స్పష్టంగా వివరించారు. యువత ఎదుర్కొనే తోటివారి ఒత్తిడిని ధైర్యంగా ఎదుర్కొని సరైన నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. ముందస్తు ఫిర్యాదే రక్షణ ఏ చిన్న సమస్య ఉన్నా దానిని దాచుకోకుండా ముందుగానే తెలియజేయడం ద్వారా అనేక ప్రమాదాలను నివారించవచ్చని సీపీ పేర్కొన్నారు. డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారం అందించేందుకు నగర పోలీస్




విభాగం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన 1972 హెల్ప్‌లైన్‌ను వినియోగించుకోవాలని విద్యార్థులకు సూచించారు. మత్తు పదార్థాల నిర్మూలనలో ఈగిల్స్ బృందం పోషిస్తున్న కీలక పాత్రను ఆయన ప్రశంసించారు. సమిష్టి కృషికి ప్రశంసలు విశాఖ సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ యాంటీ నార్కోటిక్స్ ఫోరమ్ జాయింట్ సెక్రటరీ పవన్ కార్తీక్ మార్గదర్శకత్వంలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది. సెక్రటేరియట్ సభ్యులు సీమా సిక్రి, నవీన్ జె సమన్వయంతో సదస్సు సజావుగా సాగింది. ఈ అవగాహన కార్యక్రమానికి పూర్తి సహకారం అందించిన ప్రభుత్వ కెమికల్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.వి. రమణ సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసింది. యువత భవిష్యత్తు సురక్షితంగా ఉండాలన్న లక్ష్యంతో నగర పోలీసులు చేపడుతున్న ఇలాంటి కార్యక్రమాలు సమాజానికి దిశానిర్దేశకంగా నిలుస్తున్నాయి.

# శ్రీ దుర్గమ్మ తల్లి ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా 3000 మందికి అన్నసంతార్పణ



**ఆనందపురం, ఫిబ్రవరి 7, మేజర్‌న్యూస్:** ఆనందపురం మండలం చందక పంచాయతీ జగన్నాధపురం గ్రామంలో శ్రీ దుర్గమ్మ తల్లి ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా భక్తిశ్రద్ధలతో వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం నుంచే అమ్మవారికి ప్రత్యేక పూజలు, అర్చనలు, హారతులు నిర్వహించగా, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని దర్శించుకున్నారు. గ్రామమంతా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. అదేవిధంగా గ్రామంలో ఉన్న కోలాట బృందం వారిచే గుడి వద్ద కోలాటం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా 3000 మంది భక్తులకు అన్నసంతర్పణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అన్నదానం కార్యక్రమాన్ని శ్రీరామ యూత్ కమిటీ సభ్యులు సమన్వయంతో విజయవంతం చేశారు.

# సాహిత్యం, సైన్స్ రంగాల్లో సవ్యసాచి ఆచార్యుడు చందు సుబ్బారావు

**సంస్మరణ సభలో కొనియాడిన ప్రముఖ సాహితీవేత్తలు**




**విశాఖపట్నం, ఫిబ్రవరి 7, మేజర్‌న్యూస్:** ఆంధ్ర ప్రదేశ్ అభ్యుదయ రచయితల సంఘం విశాఖ జిల్లా శాఖ ఆధ్వర్యంలో, విశాఖ పౌర గ్రంథాలయంలో ఇటీవల మరణించిన అరసం నేత, సుప్రసిద్ధ సాహితీ వేత్త , ఆంధ్ర విశ్వ కళా పరిషత్ విశ్రాంత ఆచార్యులు చందు సుబ్బారావు సంస్మరణ సభ ప్రముఖ సాహితీవేత్తల మధ్య జరిగింది. అరసం విశాఖ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పట్టణములోని ప్రముఖ సాహితీ వేత్తలు చందు సుబ్బారావుకు ఘనంగా నివాళులు అర్పిస్తూ, సాహితీ సేవలను కొనియాడారు. అరసం రాష్ట్ర నాయకుడు ఉప్పల అప్పలరాజు పర్యవేక్షణలో పూర్వ యుపియస్సీ సభ్యులు ఆచార్య కె.యస్.చలం సభాధ్యక్షత వహిస్తూ చందు సుబ్బారావు తో తనకు 50 ఏళ్ల పరిచయం ఉందని, అతను సైన్స్ కు సాహిత్యానికి సేవలు చేసాడని, అతను ఆస్తిక హేతువాదని వివరించారు. పద్యాలను పఠించగల శక్తి సుబ్బారావుకి ఉందన్నారు అరసం జాతీయ అధ్యక్షులు పెనుగొండ లక్ష్మీనారాయణ ప్రసంగిస్తూ చందు సుబ్బారావు జ్ఞాన నిధి అన్నారు. అరసం తో గల సంబంధాన్ని తెలియజేస్తూ, “అరసంతో అర్థ శతాబ్దం” అనే పుస్తకాన్ని ఉదహరించారు. అరసం గురించి రాసిన వ్యాసాలును గుర్తు చేసుకున్నారు. సాహిత్య సేవలను కొనియాడారు. అతనితో మాట్లాడితే ఉత్సాహంగా ఉంటుందన్నారు. మార్క్సిస్టు భావజాలం అతనికి ఇష్టమన్నారు. విశ్వ హిందీ పరిషత్ అధ్యక్షులు పద్మభూషణ్ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ మాట్లాడుతూ నా పుస్తకాలు అన్నింటినీ చందు సుబ్బారావు చదివి, విశ్లేషించారని, గుర్తు చేసుకున్నారు. విద్యార్థి దశ నుండి నాకు సుబ్బారావు తో పరిచయం ఉందన్నారు. సుబ్బారావు కుటుంబం, నాకుటుంబం మధ్య మంచి సంబంధాలు ఉన్నాయని వివరించారు. నాగార్జున విశ్వవిద్యాలయం పూర్వ ఉపకులపతి ఆచార్య బాలమోహన్ దాస్ ప్రసంగిస్తూ , చందు సుబ్బారావు మనలో ఉంటాడని అభిప్రాయపడ్డారు. సుబ్బారావు గారితో గల ప్రత్యక్ష అనుభవాలను సభ ముందుంచారు. అతను సాహిత్య విమర్శ ప్రత్యేకంగా ఉంటుందన్నారు. చందు సుబ్బారావు మిత్రులు సీనియర్ జర్నలిస్టు తాడి ప్రకాష్ మాట్లాడుతూ, అతని పద్య జ్ఞానాన్ని వివరించారు. సుబ్బారావు ధారణ కలిగిన సాహితీ వేత్తని చెప్పుకొచ్చారు. చందు సుబ్బారావు కుమార్తె కవిత ప్రసంగిస్తూ తండ్రి గారితో ఉన్న సంబంధాన్ని వివరిస్తూ నగలు కన్న సంస్కారం గొప్పదని తండ్రి చెప్పిన మాటలను గుర్తు చేసుకున్నారు. నాన్న ఎంత లెజెండో నాకు ఇప్పుడు తెలిసిందన్నారు. ప్రతి సబ్జెక్టుపై మా నాన్నగారికి పట్టు ఉందన్నారు. మాజీ శాసనసభ్యుడు మానం ఆంజనేయులు, జి.యస్.చలం, ఆచార్య వెలమల సిమ్మన్న, డాక్టర్ డి వి సూర్యారావు, ఆచార్య రాజేంద్రప్రసాద్ , డాక్టర్ మాటూరు శ్రీనివాస్ , డాక్టర్ శైలజ (హైదరాబాద్), ముత్యం శెట్టి మహేష్, జె.వి. సత్యనారాయణ మూర్తి , ఆచార్య ఇక్బాల్, క్షేత్రపాల్ రెడ్డి, వృద్ధుల కళ్యాణ రామారావు, బి.వి.అప్పారావు, మేడా మస్తాన్ రెడ్డి, ఎం పైడిరాజు తదితరులు పాల్గొని చందు సుబ్బారావు కి నివాళులు అర్పించారు.